మనం పెంచినప్పటికీ వారితోపాటు క్రింది స్థాయిలోగల అధికారుల సంఖ్యనుగాని, పోలీసు స్టేషన్లనుగాని మనం పెంచుకోలేక పోయాం. కాబట్టి అన్ని ఆలోచించి హైదరాబాదు సిటీలోగాని, జిల్లాలలో గాని పోలీసు సెటప్‌ను ఏ విధంగా రీఆర్గనైజ్ చేయగలుగుతాం, ఏ విధంగా స్ట్రెంతెన్ చేయగలుగుతాం అన్నది చూడడం జరుగుతున్నది. కాబట్టి ఇక ఎక్కువ సమయం తీసుకోకుండా ఇప్పుడు, జరిగిందేదో జరిగిపోయింది, ప్రభుత్వం కూడా చాలా ఆందోళనతో ఉందని చెపుతున్నాను. ముఖ్యమంత్రిగారు కూడా నిన్న అధికారులను పిలిపించి వారితో చర్చలు జరిపారు, మాకు కూడా వారు తగిన ఆదేశాలు ఇచ్చారు, ఏ విధంగా జరిగింది, ఎందుకు ఇంతవరకు అరెస్టు చేయలేకపోయారు మొదలైన అన్ని విషయాలను డి.జి.పి. తో ఎంక్వయిరీ చేయించడం జరుగుతుంది ఇంతకుముందు కూడా ఎవరైనా కూడా అన్‌సోషల్ ఎలిమెంట్సును అరికట్టడానికి అవసరమైతే ఎన్.ఎస్.ఓ. ను కూడా ఉపయోగించి అరెస్టు చేయమని కమీషనర్స్‌కుగాని, కలెక్టర్సుకుగాని మేము ఆదేశాలు ఇచ్చాం. కాబట్టి ఈ విషయంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి:—మూడు గంటల సేపు జరుగుతూ ఉంటే వైర్‌లెస్ సెట్స్ ఉన్నప్పుడు, ప్రతి పోలీసు స్టేషనులోను టెలిఫోన్స్ ఉన్నప్పుడు, మొత్తం సిటీకి టెలిఫోన్ ఎక్సేంజి ఉన్నప్పుడు ఎందుకు మీరు వారిని ఆపుచేయలేకపోయారు అనే నిర్దిష్టమైన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా సభ్యులవలె హోం మినిష్టరుగారు కూడా ఆందోళన వ్యక్తపరచడం వల్ల ప్రయోజనం ఏమిటి ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—చెప్పాను కదా, వారు ఎక్కడ కూడా 2, 3 నిమిషాలకంటే ఎక్కువగా లేరు. వారు చెప్పింది ఒకచోట, బేగంబజారు అని చెప్పి ఆబిడ్స్‌కు వెళ్ళారు, ఆబిడ్స్ నుంచి చెప్పల్ బజారుకు వెళ్ళారు, అక్కడ నుంచి ముషిరాబాదుకు వెళ్ళారు. Within 2 or 3 mineutes they laft. If there is any lapse they will be dealt with seriously. I shall get it enquired seriously through the D.G.P. If there is any lapse at S, I. level or any other level we will take stern action.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఇన్సిడెంట్ మొదలు పెట్టి అయిపోయిన దానికి మధ్య 3 గంటల గేప్ ఉండింది. మూడు గంటల సేపు అంటే అసలు హైదరాబాదు సిటీలో ఎక్కడ నుంచి ఎటువెళ్ళినా 20 మైళ్ళ కంటే ఎక్కువలేదు, వారు చెప్పిన డిస్టెన్స్ అంతా. అంతా కూడా 20 మైళ్ళలోపే ఉన్నప్పుడు వారు 2 నిముషాలు ఉండనివ్వండి, 2 సెకండ్లు ఉండనివ్వండి పట్టుకోవచ్చు. ఎందుకంటే రాత్రిపూట పెట్రోలింగ్ వేన్స్ తిరుగుతుంటాయి, రాత్రిపూట యాంటీ గూండా స్క్వాడ్ తిరుగుతుంటుంది, అంతేకాక ఎటుచూసినా వైర్‌లెస్ సెట్స్ ఉన్నాయి. ఆఫీసర్లకు బోలెడన్ని కార్లు ఇచ్చి ఉన్నారు. ఆ కార్లన్నీ వాళ్ళు తిరగడం కోసం కాదు కదా మనం పెట్టింది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు వాళ్ళని పట్టుకోవడం కోసం ఇచ్చాం. ఎందుకు ఈ మిషనరీ ఫెయిల్

అయింది అంటే ఏమో నాకు అర్థంకాలేదు అంటున్నారు. అయ్యా, ఎన్.జి.ఓ.లను ఎన్.ఎస్.ఎ. క్రింద అరెస్టు చేశారు కదా. ఇలాంటి గూండాలను ఎందుకు చేయలేదు. అదిగాక ఇది కొత్తగా జరిగిన సంఘటనకాదు, దీనికి ముందు రెండు రోజుల క్రితం ఒక గుండాకు మరొక గుండాకు మధ్య తగవు ఏర్పడితే దానికి రిటారేషన్‌గా ఇది జరిగింది అని పేపర్లో వచ్చింది. ఇలా జరిగిన తరువాత కూడా ఎందుకు మీరు చర్య తీసుకోలేదు? అసలు హైదరాబాదు సిటీలో మీరు ఎన్ ఎస్.ఎ. క్రింద అరెస్టు చేసిన గూండాల పేర్లు చెపుతారా? గూండాలతో ఫోటోలు తీయించుకొంటారా మీరు? గూండాలతో డిన్నర్లతో పాల్గొంటారా? ఇలాంటి అధికారులను, ఇలాంటి నాయకులను మీరు క్షమిస్తూ పోతుంటే ఏ విధంగా మీరు ప్రజానీకంలో నమ్మకాన్ని కలిగిస్తారు? హోం మంత్రిగారి సమాధానం అంతా కూడా అప్పాలజిటిక్‌గా ఉంది, ఏ మాత్రం కూడా సంతృప్తి కలిగించడంలేదు. జనంలో ఏ విధమైన నమ్మకం కలిగించబోతున్నారు? జరిగిందేదో జరిగింది, దాని మీద ఎంక్వయిరీ వేస్తున్నారు, కాని ఇక మీదట హైదరాబాదులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రజలకు నమ్మకం కలగడం కోసం మీరు తీసుకొన్న చర్యలేమిటో చెప్తారా? కమిషనర్‌గారు ఎందుకు చర్య తీసుకోలేదో నాకు తెలియదు అంటున్నారు హోం మంత్రిగారు. వారికి తెలియకపోతే మీకూ నాకూ ఎట్లా తెలుస్తుంది. Commissioner is a subordinate officer to the Home Minister. The Government has not given direction to arrest them under N. S. A. They should have been arrested by this time. వారు వీరి ఆర్డర్స్‌ను డిస్‌ఒబే చేస్తున్నారా లేక వీరు ఇచ్చిన మాట వాస్తవం కాదా? దయచేసి ఈ విషయం సభకు తెలియజేయవలసిందని మీ ద్వారా హోం మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఇందాక వెంకయనాయుడు, మీరు కూడా ముక్కు మీద వ్రేలు వేసుకొని కూర్చున్నారని అన్నారు. నేను ఆలోచించాను, నిజమే అని. 18, 14 ఏళ్ళ నుంచి అసెంబ్లిలో ఉన్నా ఇది ఒక రిట్యువల్ అయింది. శాసన సభ్యులేవో ప్రశ్నలు వేస్తారు, అతి ముఖ్యమైన విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తారు. వాళ్ళ విధి అయిపోతుంది. మంత్రులు స్టేట్‌మెంట్లు చేస్తారు, వాళ్ళ విధి అయిపోతుంది. కాని మనం చెబుతున్నామే ఆ అమాయకులు అంటే టాక్స్ పేయర్స్ రోజుకు 50 వేల రూపాయలు మన సిటింగ్ ఖర్చు పెడుతున్నారు. ఏమిటి అని నేను ఆశ్చర్యపోతుంటాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఇది ప్రజా స్వామ్యం, ప్రశ్నలు వేయకుండా, సమాధానాలు వినకుండా సెట్‌రైట్ అయ్యే మార్గం ఏదైనా మీరు సూచిస్తే 50 వేల ఖర్చు లేకుండా పోతుంది.

మిస్టర్ స్పీకర్ :— నేను ఎవరిని బ్లేమ్ చేయడంలేదు. ఎవరికి వారు టెక్నికల్‌గా మన డ్యూటీ అయిపోయిందని అనుకొంటున్నాం తప్ప దానికి రిజల్టు రావాలి కదా. రావడంలేదే అని బాధ.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— మేము అడిగిన దానికి సమాధానం చెప్పించండి.

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్షా, నన్ను చాలా కన్‌ఫ్యూజ్ చేసింది, మంత్రి గారు వచ్చి ఏదో వారి దారిన వారు చెప్పి వెళ్లిపోతున్నారు అంటే.

మిస్టర్ స్పీకర్ :— అబ్బే I am not blaming anybody 15 సంవత్స రాలనుండి జరుగుతున్న సంఘటన చెప్పాను.

Sri K. Bapi Raju:- Sir, Prabhakar Reddy is doing his best.

(ఇంటరప్షన్)

వెంకయ్యనాయుడుగారూ, వారు ఎందుకు కూర్చోకూడదు మీరు 20 రోజులనుంచి మాట్లాడుతుంటే మేము కూర్చోలేదా ? జయపాల్‌రెడ్డి గారు కూర్చున్నట్లు మీరు కూర్చోకూడదా ఒక నిముషం.

10-30 a. m. శ్రీ యం వెంకయ్య నాయుడు:— మీరు మూడు నెలలనుంచి మీసాలు గడ్డాలు పెంచుతున్నా మేము ఏమి చేయలేక గమ్మున్నా ఉన్నాం, అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి కదా.

మిస్టర్ స్పీకర్ :— కనుమూసి తెరిచేలోపల 2, 3 నిముషాలలో ఇన్సిడెంట్ జరిగిపోయింది. ఫలానా చోట జరుగుతుందని ఇన్‌ఫర్మేషన్ వచ్చి అక్కడికి వెళ్ళేలోపల వారు ఉండడంలేదు. అందువల్ల ఎఫెక్టివ్‌గా చేయలేక పోతున్నామని చెపుతున్నారు.

శ్రీ యం. వెంకయ్య నాయుడు :— వైర్‌లెస్ సిస్టం, టెలిఫోన్ సిస్టం ఏమైంది ? పెట్రోలింగ్ వేన్స్ ఏమయ్యాయని అడుగుతున్నాను. ఇదంతా 8 గంటల పీరియడ్‌లో జరిగింది

శ్రీ వి. రామారావు:— అధ్యక్షా, ల్యాండ్ ఎక్రోచ్‌మెంటు అక్టు అని చెప్పారు మంత్రిగారు అయితే ఆనంద కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అని ఉంది. దానిని ప్రోత్సహించేది ఎవరు ? ప్రభుత్వ భూమిని ఆక్రమించలేదా ? దీనిపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంది ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :— గౌరవ సభ్యులు వెంకయ్యనాయుడు గారు మూడు గంటల పాటు ఇన్సిడెంటు జరిగిందని చెప్పారు. మూడు గంటల పాటు జరగలేదు. 8 గంటలకే ప్రారంభమై గం. 9-15 నిముషాల వరకు వారు సిటీ బయట ఉన్నారు. అంటే ఒక గంట 15 నిముషాల పాటు జరిగింది, దానిలోపల

అలర్టు చేయడం జరిగింది నేను ఇంతకు ముందు చెప్పాను అధ్యక్షా వారు అంతా క్రానిక్ గూండాలు కాబట్టి naturally they are also aware of Police. వారు చెప్పడం ఒకచోట అయితే జరిగింది మరొక చోట.

శ్రీ యం. వెంకయ్య నాయుడు :— ఏ క్రైముకు ఎక్కడ అనేది వాళ్ళు చెప్పి పోతారా ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి:— 1 గంట 20 నిముషాల పాటు వాళ్ళు చేస్తూ వెళ్ళారు. నిర్లక్ష్యం చేసారనే ప్రశ్న కాదు. మనం తీసుకోవలసిన చర్య కూడా తీసుకో లని ఉంది. మేము చేస్తున్నామని చెప్పాను. పోలీసు పర్సొనల్‌ను ఇంక్రీజ్ చేయడం, డిపార్టుమెంటును స్ట్రెంతెన్ చేయడం, అడ్వైజరీ కమిటీలను వేయడం, అవసరమైతే నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్య తీసుకోవడం—ఇవన్నీ నేను చెప్పాను అధ్యక్షా, కాబట్టి నేను ఏమీ చేయలేదు. ఏమీ చెప్పలేదనడం సరి కాదు. ప్రభుత్వం పనిచేస్తోందని మనవి చేస్తున్నాను.

## re : (2) Bus accident at Srisailam Resulting in death of 60 Passengers

శ్రీ బి. నిరంజన్‌రావు:- అధ్యక్షా, నేను బడ్జెట్ డిమాండ్సుపై మాట్లాడు తున్నప్పుడు కూడా చెప్పాను. ఈ ఆక్సిడెంట్స్ వల్ల ఎక్కడో ఒక చోట జనం చనిపోతున్నారని మనం రోజూ పత్రికలలో చూస్తూ ఉన్నాం. దురదృష్టం ఏమిటంటే తిరుపతికి వెళ్ళేటప్పుడో లేక శ్రీశైలం వెళ్ళేటప్పుడో ఈ విధంగా దేవా లయాలకు వెళ్ళేటప్పుడు ప్రమాదాలు జరగడం చూస్తూంటే అసలు దేవుడికే మన మీద ఆగ్రహం వచ్చిందా అనిపిస్తోంది. మోటార్ వెహికిల్ ఇనిస్పెక్టర్సు ఎవరు కూడా సరిగా పనిచేయడం లేదు. అసలు ఇక్కడ కండెమ్డ్ వెహికిల్‌ను వేయడం వల్లనే ఈ యాక్సిడెంట్ జరిగింది. ఈ బస్సు చాలా అధ్వాన్నమైన బస్సు అని చెప్పారు. అసలు ఇలాంటి బస్సులను వేయడం ఎందువల్ల జరుగుచున్నదనే విషయాలనన్నింటిని మంత్రిగారైన రోశయ్యగారు ఆలోచించి ఈ డిపార్టుమెంటును ఓవర్‌అల్‌గా బాగు చేయాలి. ఇకపోతే ఎక్కడైనా ఒక యాక్సిడెంట్ జరిగితే అక్కడ ఉండే స్టేషన్ హౌస్ ఆఫీసరుగాని, ఇతర పోలీసు అధికారి ఎవరైనా సరే దానిని రిజిష్టరు చేసి మోటారు యాక్సిడెంట్ ట్రిబ్యునల్‌కు పంపిస్తే దాని కాగ్ని జెన్స్ తీసుకొని పరిమాణానికి గురైన వారికి వెంటనే కాంపెన్సేషన్ వెంటనే చెల్లించే పద్ధతి తమిళనాడులో ఉంది. అదే పద్ధతిని ఈ రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఎక్కడైనా యాక్సిడెంట్ జరిగితే వెంటనే కాంపెన్సేషన్ ఇవ్వడం, దానికి జుడిషియల్ కాగ్నిజెన్స్ రావడానికి మోటారు యాక్సిడెంట్ ట్రైబ్యునల్‌ను ఏర్పాటుచేసి దానికి పంపించడానికి ఏర్పాట్లు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ :— అధ్యక్షా, ఈ దుర్ఘటనలో 65 మంది చనిపోయిన విషయం మీకు తెలుసు. చనిపోయినవాళ్లకు సానుభూతి చూపి ఏదో నామినల్‌గా కంపెన్సేషన్ ఇవ్వడం అనేది సమస్య కాదు. అసలు ఈ ఆక్సిడెంట్స్

జరగడానికి కారణం ఏమిటి ? వాటిని నివారించడానికి ఏ విధమైన చర్యలు తీసుకోవాలన్నది ఆలోచించాలి. ఇంత పెద్ద సంఘటన జరిగినప్పుడు ప్రభుత్వం ప్రధానపాత్ర వహించాలి. చనిపోయినవారి కుటుంబాలకు సహాకారాన్ని అందజేసి, మార్గమంగా నష్టపరిహారాన్ని ఇవ్వవలసిన అవసరం ఉంది. అసలు ఈ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు పనికి రాని పురాతనమైన టూరిస్టు బస్సులకు పర్మిట్లు ఇస్తూ, ఏ విధమైన ప్రాపర్ చెక్ లేకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇప్పుడు ప్రమాదానికి గురైన బస్సు కూడా చాలా పురాతన మైనది. దానికి తోడు ప్రయాణీకుల మాగ్జిమం కెపాసిటీ 40,50 కాగా ఇందులో సుమారు 85 మంది ఇందులో ప్రయాణం చేసినట్లు చెప్పబడుతోంది. ఇకపోతే ఘాట్ రోడ్ అన్నది చాలా ప్రమాదకరమైన రోడ్డు లోయవైపు గోడ ఉండ వలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు ఒకటి రెండు సార్లు ప్రమాదాలు జరిగి నప్పుడు లోయవైపున గోడ కడితే ప్రమాదాలు తగ్గడానికి అవకాశంవుందనీ, తక్కువ నష్టంతో ప్రమాదంనుంచి బయటపడవచ్చునని ఈ సభలో కూడా చెప్పడం జరిగింది కాని ఇంతవరకూ గోడ నిర్మించలేదు. ఇకపోతే ఘాట్ రోడ్ మీద వెళ్ళే ముందు వెహికిల్సును చెకప్ చేయాలి. ఓవర్ లోడింగు ఉందా, బస్సు మంచి కండిషన్‌లో ఉందా అన్నవి ఘాట్ రోడ్‌పై వెళ్ళే ముందు చెకప్ చేయడానికి ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంటువారు ఒక నౌకరును పెట్టినట్లయితే ఇలాంటి సంఘటనలకు అవకాశం ఉండదు. ఈ ప్రమాదానికి సంబంధించిన విచారణ జరుపుతామన్నారు, కాని మంత్రిగారు ఇంతవరకు అక్కడికి వెళ్లివచ్చినట్లు లేదు. జరిగిన సంఘటనకు విచారణ వెలిబుచ్చడమే కాకుండా ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా నేను సూచించిన చర్యలు అంటే బస్సులో ఓవర్ లోడింగు ఉందో లేదా అన్నది చూడడానికి, దాని కండిషన్‌ను చెకప్ చేయడానికి ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు వారు ఘాట్ రోడ్డు వద్ద ఒక చౌకీని ఏర్పాటు చేయడం, లోయవైపు గోడ నిర్మించడంవంటి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

(మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ఇన్ ది చైర్)

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—12వ తారీఖున శ్రీశైలంవద్ద బస్సు బోల్తాపడి తగలబడిపోయి అందులో ఉన్న ప్రయాణీకులలో 60, 65 మంది స్త్రీలు పిల్లలతో సహా చనిపోవడం జరిగింది, కొద్ది మంది మాత్రం గాయాలతో ఆసుపత్రిలో ఉన్నారు. ఈ ప్రయాణీకులంతా కరీంనగర్ జిల్లాలోని మంథని తాలూకాలోని ఒకే గ్రామానికి చెందిన వారు, వారంతా చేనేత పారిశ్రామికులు. మిత్రులు చెప్పినట్లుగా ఈ బస్సుకు మెకానికల్ డిఫెక్ట్సు ఎట్లా వచ్చాయి, ప్రమాదానికి బాధ్యులెవరు, దీనికి ప్రభుత్వ బాధ్యత ఎంత అనే అనేక విషయాలు చర్చనీయాంశాలుగా తయారైనాయి. ప్రైవేటు బస్సులైనప్పటికి ప్రమాదాలు జరగకుండా ప్రయాణీకులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇది ప్రైవేటు క్యారియర్ అనో, లేక వాళ్లంతట వారే బయలుదేరారనో చెప్పి

బాధ్యతను తప్పించుకొనే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయకుండా చనిపోయిన వారి, గాయపడినవారి కుటుంబాలకు తగిన నష్ట పరిహారం చెల్లించడమే కాకుండా అసలు ప్రమాదానికి కారణం ఏమిటి, బస్సులో ఏ డిఫెక్ట్స్ ఉన్నాయి, దానికి పర్మిట్ ఇచ్చిన వారు ఎవరు, దానిని ఏవిధంగా మెయింటెయిన్ చేస్తున్నారు అన్న అన్ని విషయాలగురించి సమగ్రంగా విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోకపోతే ఇక ముందుకూడా ఇలాంటి ప్రమాదాలను అరికట్టడం సాధ్యం కాదు. ఎందుకంటే ప్రయాణీకులకు ఈ విషయాలన్నీ తెలియవు, చౌకగా వస్తుంది కదా అని ఏదో బస్సును తీసుకొంటారు. అందువల్ల ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనీ నేను చెప్పిన అంశాలపై సమగ్రంగా విచారణ జరిగించి బాధ్యులైనవారిపై తగిన చర్య తీసుకోవాలనీ, ప్రమాదంలో గాయపడినవారికి, చనిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారంగా కొంత డబ్బు చెల్లించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, 5 చిన్న ప్రశ్నలు. ఉపన్యాసం చేయదలచుకోలేదు. ఆ బస్ కెపాసిటి ఎంత ? ఆ టైమ్‌లో దానిలో ఉన్న లోడ్ ఎంత ? ఆ బస్ కండిషన్ ఏమిటి ? అంతకుముందు చెక్ చేశారా ? వారి దృష్టిలో బస్ పడిపోవడానికి కారణాలు ఏమిటి ? చనిపోయిన వారికి యిప్పటివరకు యిచ్చిన నష్ట పరిహారం ఎంత ? చనిపోయిన వారి యొక్క యాక్చువల్ నంబర్ ఎంత ? 10-40 a.m.

శ్రీ కె. రోశయ్య:—అధ్యక్షా, ఎ.పి. ఎ. 8838 అనే నంబరుకలిగినటువంటి ఒక ప్రైవేటు బస్సు 12-4-81వ తేది సాయంకాలం గం. 5-10 ని.లకు ఈ ప్రమాదానికి గురి కావడం జరిగింది. దానిలో 65 మంది పెద్దవారు, 32 మంది పిల్లలు మొత్తం 97 మంది ప్రయాణం చేస్తున్నారు. ఈ ప్రమాదంలో 17 మంది పురుషులు, 22 మంది మహిళలు పెద్దవారు, 14 మంది మగపిల్లలు, 14 మంది ఆడపిల్లలు మొత్తం 67 మంది ఈ సంఘటన ద్వారా మృతి చెందడం జరిగింది. 4-2-81 వ తేదీన అసిస్టెంట్ మోటార్ వెహికల్ యిన్‌స్పెక్టర్, జగిత్యాల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ యిచ్చారు. 3-8-81 వరకు దానికి వాలిడిటి వున్నది. 1970 మోడల్ ఫార్గో బస్. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ యిచ్చేటప్పుడు సక్రమంగా దానిని తనిఖీ చేసి సర్టిఫికెట్ యిచ్చినట్లుగా రికార్డ్స్ ద్వారా తెలిసినది. స్పెషల్ పర్మిట్ నెం. 592/81 తీసుకొని వీరందరు ప్రయాణం చేస్తున్నారు. జగిత్యాలకు చెందిన మాణిక్యరెడ్డి పేరుతో పిలిగ్రిమేజ్ నిమిత్తం పర్మిట్ తీసుకొన్నారు. 11 ఏప్రిల్ బయలుదేరి 21 ఏప్రిల్ వరకు, మంతెనలో ప్రారంభించి యాదగిరి గుట్ట, హైదరాబాద్ నగరం, నాగార్జునసాగర్, శ్రీశైలం, మహానంది, తిరుపతి, మద్రాసు సిటి, శివకంచి, విష్ణుకంచి, మహాబలేశ్వరం, ఒంగోలు, విజయవాడ, భద్రాచలం. హనుమకొండ ద్వారా కరీంనగర్ మీదుగా తిరిగి మంతెన చేరాలని వారి ప్రయాణం, కాని దురదృష్టవశాత్తు బయలుదేరిన మరుసటి రోజే 12వ తారీఖున దుర్ఘటన జరిగింది. దీనిలో మృతి చెందిన వారికి

(పెద్దలకు) వారి సన్నిహితులైన వారికి—వారి తరువాత వారసులను గుర్తించి రెండు వేల రూపాయలను యివ్వాలని పిల్లలు అయితే వారి కుటుంబానికి సంబంధించిన వారికి వెయ్యి రూపాయలు యివ్వాలని, అలాగే ఈ సంఘటనలో గాయపడిన వారికి వెయ్యి రూపాయలు యివ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ దుర్ఘటన ఆందోళనకరమైన దుర్ఘటన అని చెప్పడంలో రెండు మాటలకు అవకాశం లేదు. సభ్యులకు ఏ ఆందోళన కలిగిందో రాష్ట్ర ప్రభుత్వమునకు కూడ అలాంటి ఆందోళన వున్నది ఇటీవల తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాలలో డ్రైవర్స్ చాల రాష్‌గా ప్రయాణం చేసినందువల్ల జరుగుతున్నవి కూడ ఉన్నాయి. ఓవర్ టైమ్ వర్క్ చేసినందువల్ల ప్రయాణాలలో దుర్ఘటనలు జరగడం కూడ వున్నది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఏ రకంగా వీటని నివారించాలని ఆలోచన చేసి డ్రైవర్స్‌కు డ్రైవింగ్ లైసెన్స్ యివ్వబోయే ముందు కొద్ది మాసాల పాటు శిక్షణ జరిపి తరువాత వారికి లైసెన్స్ యిస్తే జాగ్రత్తగా ఉంటుంది, శిక్షణ కలిగిన డ్రైవర్స్ దొరుకుతారని కూడ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఈ సంఘటన జరిగిన తరువాత మృతి చెందిన కుటుంబాల వారి వారసులను ఎంపిక చేయడం జిల్లా కలెక్టరుకు మిగిలిన ఉద్యోగులకు సమస్యగా వున్నది. కొన్ని కుటుంబాలు మొత్తం పోయినవారు వున్నారు. ఆ కుటుంబాల తాలూకు ఎవరికి యివ్వాలనే ఆ వివరణ ఆలస్యం జరుగుతున్న కారణంగా మొత్తం డబ్బు పంపిణి చేయలేదు. శాంక్షన్ చేయడం జరిగింది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—బస్ కెపాసిటి ఎంత ? ప్రమాదం జరగడానికి యిప్పటివరకు తెలిసిన దానిని బట్టి కారణం ఏమిటి ? నష్ట పరిహారం ఎంత డిస్‌బర్స్ చేశారు ?

శ్రీ కె. రోశయ్య :—ఈ బస్ కారి చేస్తున్న వారి సంఖ్య చెప్పాను యాక్చువల్ కెపాసిటి నా దగ్గర లేదు ఇందాక స్పీకర్ గారిని కలిసి నేను వివరించాను ; నిన్న సాయంకాలం నాలుగు గంటలకు నోటీసు రావడం జరిగింది. వచ్చిన తరువాత వెంకయ్యనాయుడుగారు మిగిలిన సభ్యులు అడిగిన ప్రశ్నలు నాకు నేను వేసుకొని సమాధానం రాబట్టడం కోసం నిరంతరం ప్రయత్నం చేస్తూ ఉంటే తెల్లవారు యిన్ని కాగితాలు వచ్చినాయి గాని దీనిలో కావలసిన అసలు సమాచారం దొరకకుండా వున్నది. 97 మంది ప్రయాణీకులు ప్రయాణిస్తున్నారు. అందులో పిల్లలతో సహా 67 మంది చనిపోయారు. 1970 ఫార్గో మోడల్ బస్ అని చెప్పాను. ఇప్పుడే సమాచారం వచ్చింది. దీని కెపాసిటి 62 డ్రైవర్ అండ్ కండక్టర్‌తో సహా 62. నేను ఈ సంఘటన జరిగినప్పటి సర్‌వైవ్ అయిన కండక్టర్‌తో మాట్లాడినప్పుడు అడల్ట్ పాసెంజర్స్ మాత్రం కెపాసిటికి తగినవారం ఉన్నాము. 3, 4 సంవత్సరాల పిల్లలు, 5 సంవత్సరాలలోపు పిల్లలు, చంకలో ఉన్నటువంటి పిల్లలు 30 మంది అని అతను చెప్పిన స్టేట్‌మెంట్ ఓవర్ లోడింగ్ లేదు అనేదానికి తగినట్లుగా చెప్పారు. నేను ప్రత్యక్షంగా వెళ్ళి చూచాను. అంతా పేదవారు గావడంతో వారి తినుబండారాలు కానివ్వండి, వారు ధరించే

బట్టలు మనలాగా సూట్ కేసులు, బ్రీఫ్ కేసులలో కాకుండా చిన్న చిన్న గుడ్డలుగా కట్టుకున్నారు. మరి కొందరు కిరోసిన్ స్టవ్స్ కారి చేస్తున్నారు. ఈ బస్ సంఘటన జరిగిన దగ్గర రోడ్ కూడ 40 అడుగుల వైశాల్యం వున్నది. రోడ్ వైశాల్యం తక్కువగా ఉండి దుర్ఘటన జరిగిందని చెప్పడానికి లేదు. ఈ దుర్ఘటన ఎలా జరిగిందని నిర్ధారణ చేస్తే దానికి ఆర్.టి.ఒ. మాత్రమే కాకుండా ఆర్.టి.సి. లో ఉన్నటువంటి క్వాలిఫైడ్ ఆటో యింజనీర్ ను కూడ పంపించడం జరిగింది. వీరిద్దరు జాయింట్ యిన్స్పెక్షన్ చేసి బ్రేక్స్ ఫెయిల్ కావడం, స్టీరింగ్ సిస్టమ్ ఫెయిల్ అవడం, ఈ కారణాలవల్ల ప్రమాదం జరిగిందనే అభిప్రాయానికి వారు వచ్చారు. డ్రైవర్ మృతి చెందాడు. యజమాని మీద ప్రాసిక్యూషన్ పెట్టేదానికి ఏ రకమైన అవకాశం ఉంటుందని విచారణ చేస్తున్నారు ఇప్పటికే జాయింట్ కలెక్టరు, కర్నూలు యిన్వెస్టిగేట్ చేస్తున్నారు. ఇన్వెస్టిగేట్ రిపోర్ట్ పూర్తిగా అందిన తరువాత మనకు ఉన్నటువంటి మోటార్ వెహికల్స్ చట్టం ప్రకారంగా కాకుండా ఏ చట్ట ప్రకారంగానైనా వెహికల్ ఓనర్ మీద ప్రాసిక్యూషన్ లాంచ్ చేసే దానికి వీలు ఉంటుందేమోనని చూస్తున్నాము శ్రీశైలం 2 స్టేషన్‌లో ఈ దుర్ఘటనపై నం. 17/81 క్రింద ఐ.పి.సి. 304 ఎ. సెక్షన్ క్రింద కేస్ రిజిష్టర్ చేయడం జరిగింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ఎంత మంచి డ్రైవర్ అయినా ఘాట్ రోడ్ మీద కన్‌ఫ్యూజ్ అవుతాడు. దానికి చాల ఎక్స్‌పర్టైజు, అనుభవం కావాలి. కొత్త డ్రైవర్స్ భయపడతారు ఘాట్ రోడ్ ఎక్కేటప్పుడు ప్రైవేటు బస్సులు కాకుండా వారిని అక్కడనే ఆపివేసి ఘాట్ రోడ్ ఎక్కే దగ్గర నుంచి దేవాలయం లోయేవరకు ఆర్.టి.సి లేక దేవాలయం బస్సులు సర్వీసెస్ ఉపయోగిస్తే బాగా ఉంటుంది. ఆ డ్రైవర్స్ ఎక్స్‌పర్ట్స్ ఉంటారు. ఆర్.టి.సి. బస్సులు బ్రేక్స్ ఫెయిల్ కాకుండా, పాతవి కాకుండా ఉంటాయి. ఈ సజెషన్‌ను దృష్టిలో పెట్టుకోవాలి.

శ్రీ కె. రోశయ్య :—వారి సూచన ప్రకారం ఆర్.టి.సి. లేక దేవస్థానం వారు నిర్వహిస్తున్న బస్సుల ద్వారా మాత్రమే ఘాట్ రోడ్‌లో ప్రయాణం చేయాలని నిబంధన పెట్టడానికి ప్రభుత్వానికి ఏ రకమైన అభ్యంతరం ఉండదు. కాని ప్రయాణీకుల దగ్గర నుంచి ఏమైనా అభ్యంతరం వస్తుందేమో ఆలోచించాలి. సుదూరమైన ప్రాంతాలనుంచి వారికి కావలసిన సామానులతో సహా వస్తూ ఉంటారు. శ్రీశైలంలో గాని, తిరుపతిలో గాని ఇలాంటి ఘాట్ రోడ్స్ ఉన్నచోట స్థానికంగా కావలసిన సామానులు మంచి చెడు వాటిలో ఉంటాయి. ట్రాన్సిట్ మెంట్ కష్టం అవుతుంది, కాలయాపన అవుతుంది అంటారేమో ? ఏమైనా ఈ సూచనను నోట్ చేసుకుంటాము. దానిని గురించి ఎగ్జామిన్ చేస్తాము.

శ్రీ బి. నిరంజనరావు :—మంత్రిగారు చాలా కష్టపడ్డారు. కేవలం డ్రైవర్ యొక్క పొరపాటు వల్ల జరుగుతున్నాయని అన్నారు. వారు డ్రైవర్స్ మీద నెట్టుతున్నారు. మా అనుభవం చూస్తే వేరుగా వున్నది. నేను బందరు దగ్గర పరిసరాలలో చూస్తే అసలు ఎందుకూ పనికి రాని బస్సులు వేస్తున్నారు. వారి మీద మోటార్ వెహికల్స్ యినస్పెక్టర్స్ చెక్ లేదు. ఒక కాలెండర్ యియర్ లో జరిగిన యాక్సిడెంట్స్ లో మెకానికల్ డిఫెక్ట్సు ఎన్ని, డ్రైవర్స్ పొరపాటు వల్ల ఎన్ని జరిగినాయో ఈ సభకు అందజేస్తారా ?

శ్రీ కె. రోశయ్య :—కావాలంటే అందజేయడానికి నాకు అభ్యంతరం లేదు. కాని, ఒక విషయం చెప్పాలి. మోటార్ వెహికిల్స్ ఇనస్పెక్టర్ ఫిట్ నెస్ సర్టిఫికేట్స్ యిచ్చే సందర్భంలో—వెహికిల్స్‌ను చూడకుండానో, లేక చూసీ చూడకుండానో, నిర్లక్ష్యంగానో యిస్తున్నారనే ఆరోపణ దృష్ట్యా – నేను మొన్న డిమాండ్సుకు రిప్లయ్ యిచ్చేటప్పుడు కూడా చెప్పాను — ఫిట్ నెస్ సర్టిఫికేట్ యిచ్చేటప్పుడు బాధ్యతగా ప్రవర్తించే, వెహికిల్‌ను సరిగా చూసి, వెహికిల్ సరిగా వున్నది అన్న సందర్భంలోనే మీరు సర్టిఫికేట్ యివ్వాలి. లేక పోతే కష్టం అనే మాట చెప్పాను. దీనిపైన అనేక ప్రాంతాలలో — ఫిట్ నెస్ సర్టిఫికేట్స్ యిదివరలోలాగా లిబరల్‌గా యివ్వడం లేదని రాయబారాలు కూడా అనేక మంది వస్తున్నారు. ఇటీవల తిరుపతి నుంచి వచ్చారు, కాకినాడ, భీమవరం నుంచి పరిసర ప్రాంతాల నుంచి కూడా మా వెహికిల్స్ ఎంతో కాలంగా తిరుగుతూ వుంటే—ఇదివరలో అధికారులు ఫిట్ నెస్ సర్టిఫికేట్స్ యిస్తున్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, కఠినంగా వుండమని ఆదేశించిన కారణంగా, మాకు ఫిట్ నెస్ యివ్వడం లేదు, మా ఉపాధి ఏమి కావాలి ? అని మొన్న హైదరాబాద్ నుంచి కూడా పది, పదిహేను మంది దాకా రాయబారం జరిగింది. అందుచేత, నిర్లక్ష్యమనేది లేదు. ఐతే ఇదంతా సవ్యంగా వున్నదని చెప్పడం కూడా సాధ్యం కాదు. వారి తప్పులను తగ్గించడానికి, మోటార్ వెహికిల్స్ డిపార్టుమెంటు సమర్థవంతంగా వారి విధి నిర్వహణ పని చెయ్యడానికి కావలసిన చర్యలు తీసుకుంటున్నాం.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఇప్పటి వరకు నేనడిగిన రెండు ప్రశ్నలకు సమాధానం రాలేదు. ఓవర్ లోడ్ చేసిన దానిపై మీరు తీసుకున్న చర్య ఏమిటి ? చిన్న పిల్లలుగాని, మరొకరుగాని, ఒకరిద్దరు కాదు, 32 మందిని ఎక్స్‌ట్రాగా ఎక్కించడమంటే అది సామాన్య విషయం కాదు. ఈ విధంగా ఓవర్ లోడ్ చేసినందుకు ఇప్పటి వరకు మీరు తీసుకున్న చర్య ఏమిటి ? డ్రైవర్ చనిపోయాడు, ఇందులో డ్రైవర్ బాధ్యత లేదు, రెండవది ఇప్పటి వరకు మీరిచ్చిన నష్టపరిహారం ఎంత ? కలెక్టరు చూస్తున్నారు — అన్నారు, నష్టపరిహారం వారికి చేరిందా ? దెబ్బలు తగిలి ఆస్పత్రిలో వున్నవారికి ప్రభుత్వమే ఖర్చు భరించి వారికి వైద్య సదుపాయం చేయిస్తుందా ?

శ్రీ కె. రోశయ్య :—అధ్యక్షా, యాక్సిడెంట్ జరిగిన వెంటనే వాటిని వాటిని వారిని హాస్పిటల్ కు తరలించడమేగాక—కొందరిని మళ్ళీ హైదరాబాద్ కు తీసుకువచ్చి—స్పెషల్ మెడికల్ కేర్ తో తీసుకువచ్చి—ట్రీట్ మెంటు యిస్తున్నాం వారికి కావలసిన ఫీడింగు మిగతా అరేంజ్ మెంట్సు స్థానికంగా వున్న ఆర్.డి.ఓ ఇతర అధికారులు ప్రభుత్వ ధనంతోనే ఏర్పాటు చెయ్యడం జరిగింది సున్నిపెంటలో వున్న మర్చెంట్స్ అసోసియేషన్ వారు కూడా చాలా ఉదారంగా సదుపాయాలు ఒనగూర్చారని మనవి జేస్తున్నాను, కాంపెన్ సేషన్ గురించి ప్రభుత్వం ఆదేశాలు యిచ్చిన తరువాత, కరీంనగర్ కలెక్టరుగారి నుంచి—ఎంత పంపిణీ చేసింది రాలేదుగాని—48 ఐడెంటిఫై అయినట్లుగా వచ్చింది; ఇందులో ఆలస్యం జరగడం లేదు, చనిపోయిన వారి వారసులు వీరు అని నిర్ధారణ చేసుకున్న తరువాత రెండు వేలు యివ్వడం జరుగుతున్నది. దీనిలో ఎలాంటి జాప్యం వుండ బోదని మనవి జేస్తున్నాను.

re : (3) Police Firing at Allipur Village, Narsapur Taluq, Medak dist.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, మెదక్ జిల్లా, నర్సాపూర్ తాలూకా అల్లిపూర్ విలేజ్ లో నర్సింహారెడ్డి భూస్వామి—60 ఎకరాల భూములు 27 కుటుంబాలు—పేద ప్రజలు, బలహీన వర్గాలు, హరిజనులు, లంబాడీలు 30,40 సంవత్సరాల నుంచి సేద్యం చేసుకుంటున్నారు. ఇది ప్రభుత్వ రికార్డ్సులో పాణిలో నమోదు అయివున్నది. రికార్డ్ ఆఫ్ రైట్స్ క్రింద వీరికి పాస్ బుక్స్ కూడా యిచ్చారు. రికార్డ్ ఆఫ్ రైట్స్ క్రింద కూడా వీరి పేర్లు నమోదు అయి వున్నాయి. 38-ఇ క్రింద ఇవే భూములపైన, అయిదారుగురు రక్షిత కౌలు దార్లకు ఓనర్ షిప్ పట్టా లభించడం కూడా జరిగింది. 40 ఎకరాలలో ఎంతో శ్రమపడి వీరు రెండవ పంట కూడా సిద్ధం చెయ్యడం జరిగింది. భూస్వామి నర్సింహారెడ్డిగారు సబార్డినేట్ సెషన్స్ కోర్టులో నా భూములపైన ఆక్రమణ చేశారు—అని పెటిషన్ పెట్టుకున్నారు. ఆ పెటిషన్ సబార్డినేట్ సెషన్స్ కోర్టు వీరికి నోటీసులు పంపించారు. ఆ నోటీసులు కూడా వీరికి అందనివ్వకుండా ఒకే వైపు చేసుకుని—ఈ సబార్డినేట్ సెషన్సు కోర్టు కూడా యీ పంటతో భూములను ఇప్పించమని ఏమీ ఆదేశాలు యివ్వలేదు—బెయిలిఫ్ ను మానిపులేట్ వేసి, లోబరచుకుని బెయిలిఫ్ ద్వారా ఆ పంటను, భూములను ఖబ్జా తీసుకున్నారు. వారికి ఈ విషయం తెలిసిన వెంటనే సబార్డినేట్ సెషన్స్ కోర్టుకు వెళ్ళి మేం ఖబ్జా వున్నాం అని అంటే—స్టే ఇవ్వడం జరిగింది. ఈ సమయంలో డి.ఎస్.పి. గారితో మంతనాలాడి, రిజర్వు పోలీసును తీసుకుని సబ్ ఇనస్పెక్టర్ పోలీసులను తీసుకుని, సంగారెడ్డి తాలూకా కొల్లూరు నుండి నూరు మంది గూండాలను దిగుమతి చేసుకుని—వారిని ఒక ఇంట్లో దాచి—నాలుగు ఎకరాలలో సిద్ధమైన పంటను కోసుకుపోవడం జరిగింది. వెంటనే వీరు ప్రక్క గ్రామంలో వున్న కృష్ణారెడ్డిగారి వద్దకు పోయి—పంట కోసుకు పోతున్నారు, పంట యివ్వమని కోర్టు ఆదేశాలు ఇవ్వలేదు—మీరు వచ్చి కనీసం పోలీసును అయినా రిక్వెస్టు చెయ్యండి—అని కోరారు, వారిని కోరిన ఫలితంగా, వారు 20, 30 మంది వచ్చి గోపాలరెడ్డి

గారు సబ్-ఇనస్పెక్టరుతో మాట్లాడుతూ వుండగా-అక్కడ వెహ్పా పెట్టి వారు దిగి కొంత దూరం నడువగానే-కోమటి రామయ్య గుడిసె ప్రక్క నుంచి ఫైర్ చేశారు. ఫైర్ చేసిన ఫలితంగా కృష్ణారెడ్డిగారు కుడి తొడకు దెబ్బ తగిలి పడిపోయాడు. వెంటనే అదే ఇనస్పెక్టర్ వచ్చి ఇతన్ని వెంటనే సివిల్ హాస్పటల్‌కు తీసుపోవలసింది, ఐతే ఈ పరిస్థితి వుందని చెప్పాడు, గోపాలరెడ్డిగారు రెండు ఫర్లాంగుల దూరంలో వున్న ట్రాక్టరును తీసుకువచ్చి ఆయన్ని అందులోకి ఎక్కించిన తరువాత-బాలయ్య కూడా ట్రాక్టరులోకి ఎక్కిన తరువాత, గోపాలరెడ్డి కూడా తన అన్నను కాపాడుకోడానికి ఎక్కిన తర్వాత,మళ్ళా పోలీసు వాళ్లు కృష్ణారెడ్డిని కొట్టారు. ఆ భూస్వామిని అరెస్టు చెయ్యమని 20, 30 మంది సబ్ ఇనస్పెక్టరును కోరితే,దానిని ఆధారం చేసుకుని మాపైకి దాడికి వస్తున్నారని, మాజిస్ట్రేటు ఆర్డర్స్ లేకుండా, విచక్షణా రహితంగా ఫైరింగుకు ఆదేశాలిచ్చారు. ట్రాక్టరులో హాస్పిటల్‌కు తీసుకుపోతున్న వారిపై 301 గోలీలు దూసుకుపోయాయి. కృష్ణారెడ్డిని వంగబెట్టారు, అయినా గోలీ పోయి తలకు తగిలింది. అక్కడనే చనిపోయారు. అకుల రాజయ్య, ట్రాక్టరులో వుండగా తలకు కొట్టి చంపెయ్యడం జరిగింది, గోపాలరెడ్డి ప్రక్కన నిలబడ్డాడు, ఆయనను సివిల్ పోలీసు కొడితే కుడి భుజానికి దెబ్బ తగిలినది. కేశయ్య, లంబాడి హాట్యాకు కూడా గాయాలు తగిలినవి. ఈ దుర్ఘటన జరుగుతున్న సమయంలో భూస్వామి
11.00 a.m. నర్సింహారెడ్డి అనుయాయులు పోలీసుల సాయంతో వెహ్పా, మోటార్ సైకిళ్ళను తగుల బెట్టడం జరిగింది. కావలి వున్న కుర్మ బాలయ్యను రెండు ఫర్లాంగుల దూరంపైన పోయి కాల్చి చంపారు. పేగులు బయటకు వచ్చాయి. ట్రాక్టరును కూడా తగలపెట్టం జరిగింది. గుడిసెలను కూడా తగల బెట్టారు. ఈ దుర్ఘటన గురించి విచారించడానికి నేను స్వయంగా వెళ్ళాను, నేను మాత్రమే కాక సి.హెచ్. రాజేశ్వరరావుగారు జనార్ధనరెడ్డి గారు లక్ష్మీనారాయణగారు విచారణకు పోయాము. వివరాలన్నీ తెలుసుకున్నాము. 29 నాడు గౌరవనీయులైన హోం మంత్రి గారు కూడా వెళ్ళారు. వారికి అన్ని చూపించాం. వారు చూచారు. మానవతా దృక్పథంతో ఆలోచించినప్పటికి మానవత్వం లేకుండా ఇంత నిర్దాక్షిణ్యంగా ఫైరింగ్ ఎట్లా చేసారో ఊహించడానికి కూడా లేదు. ఎస్.ఐ. ని డి.ఎస్. పి ని. కాల్పులు కాల్చిన రిజర్వ్ కానిస్టేబిళ్ళను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతున్నాను. భూస్వాములకు వ్యతిరేకంగా కేసులు పెట్టాలి. పోలీసు అధికారులను సస్పెండ్ చేయడమే కాకుండా వారిపై హత్యా నేరంపై కేసు పెట్టాలి. వారిని అరెస్టు చేయాలి. ఎవరైతే దెబ్బలు తిన్నారో ఎవరికి గాయాలు తగిలాయో వారిపై కేసులు పెట్టి రిమాండు చేసారు. ఇంత ఘోరమైన పనులు చేసిన వారిపై ఏమీ లేదు. ఈ కేసులను విరమించాలి. మేమందరము చూచి వచ్చిన తరువాత, హోం మినిష్టరు కూడా చూచి వెళ్ళిన తరువాత,-పోలీసులు అక్కడకు వెళ్ళి తిరిగి అశాంతి కలిగిస్తున్నారు. ఎవ్వరూ చెప్పడానికి ముందుకు రాకుండా ఉండాలని చూస్తున్నారు. ఇందుకు

వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ వివరాలన్నింటిని హోం మంత్రి గారికి తమ ద్వారా అందిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— గౌరవనీయులైన విఠల్ రెడ్డి గారు అల్లీపురంలో 19-4-81వ తేదీన జరిగిన అతి దారుణమైన సంఘటననుచాలా హృదయ విదారకంగా వివరించారు. పైగా మీకు అందచేసిన ఫొటోలను కూడా చూచినట్లయితే పోలీసులు భూస్వాములకు మద్దతుగా ఉంటూ కాల్చి చంపారనేది స్పష్టం. అల్లీపురం సంఘటనతే సంఘటనగా భావించి వేరుగా పరిశీలించవలసిన పని లేదు. ఇటీవలే మన రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలలో ఒక భాగంగానే దీనిని చూడవలసి ఉంది. పోలీసులు భూస్వాముల చేతులలో కిరాయి గూండాలుగా హంతకులుగా పని చేస్తున్నారు. భూమికి సంబంధించిన వివాదాలు ఏమి ఉన్నప్పటికి అందులో ఉండే మంచి చెడ్డలు సివిలు కోర్టులో తేల్చుకోవచ్చును. పోలీసులు బాధ్యత ఎంతవరకు అసలు కబ్జా మీద ఉన్నవారిని రక్షించడం, వారి పైరులు రక్షించడం. వాటికి భిన్నంగా ఆటంకం కలిగించే వారిని అరెస్టు చేయడం అదుపులో పెట్టడం. ఇట్లా కాకుండా భూస్వాముల కొమ్ము కాని పోలీసులు కిరాయి గూండాలుగా హంతకులుగా పని చేసిన తరువాత, కంచెయే చేను మేసిన తరువాత, ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడేది ఎవరు? ఇంద్రవిల్లిలో జరిగిన సంఘటన చూసాం. ప్రజా ఉద్యమాలను అణచడానికి ప్రతి పక్ష నాయకులను చంపడానికి నక్సలైట్ల పేరును ఉపయోగించుకున్నారు. ఇందరవల్లిలో అనేకమంది గోండులను మూక ఉమ్మడిగా చంపడానికి నక్సలైట్లను కారణంగా చెబుతున్నారు. వాస్తవానికి కావాలని పోలీసులు రెచ్చగొట్టి చేసింది అది. ప్రజలను ఈగల కంటె నల్ల దోమల కంటె హీనంగా హత్య చేసిన తరువాత మనుష్య రక్తం త్రాగే పెద్ద పులి మాదిరి రాక్షసంగా తయారైన తరువాత ఈ పోలీసు డిపార్టుమెంటు రాష్ట్రంలో శాంతి భద్రతలను రక్షించ గలుగుతుందని ఊహించడం కష్టం హోం మంత్రి గారికి తమ ద్వారా ఒక విషయం మనవిచేస్తున్నాను. ఇందరవల్లిలో జరిగినది కాని ఇంతకు ముందు వచ్చిన హైదరాబాదులో దొమ్మీలు కాని అల్లీపురంలో జరిగినది కాని ఇవన్నీ కొన్ని నెలలుగా రాష్ట్రంలో వస్తున్న శాంతి భద్రతల్లో క్షీణతగా పరిగణించవలసి ఉంది. అన్నింటి కంటె ఆశ్చర్యకరమైన దారుణమైన విషయం ఏమిటంటే ఎక్కడైనా తీవ్రమైన సంఘటన జరిగితే, నేరస్థులైన పోలీసులను శిక్షించడానికి బదులు వారిని సమర్థించుకుంటూ రావడం జరుగుతోంది. నేషనల్ పోలీసు కమిషను వారు తమ రిపోర్టులో ఒక విషయం చెప్పారు—ఎక్కడైనా ఫైరింగ్‌లో ఒకరి కంటె ఎక్కువ మంది చనిపోతే విధిగా న్యాయ విచారణ జరిపించాలి, మరే విధమైన విచారణ జరిపినప్పటికి అది పోలీసులకే అనుకూలంగా ఉంటుంది. వారు తమ మొదటి రిపోర్టులో చెప్పారు మన అనుభవంలో కూడా అదే తెలుస్తున్నది. అనేకసార్లు హోం మంత్రి గారికి చెప్పాం ఓపెన్ జుడిషియల్ ఇంక్వైర్ జరిపించండి, నేరస్థులైన పోలీసు అధికారులను శిక్షించండి అని. కాని జరుగలేదు. మొత్తం పోలీసు డిపార్టుమెంటునే, డైరక్టరు జనరలుతో సహా, ఓవర్ హాలు

చేయవలసిన పరిస్థితి వచ్చింది. ఈ విధంగా పోలీసులు దొంగలతో భూస్వాములతో మిలాఖత్ అయి భూస్వాముల మనుష్యులుగా కిరాయి గూండాలుగా హంతకులుగా పనిచేస్తున్న తరువాత ఎవరికి ఏ విధమైన రక్షణ దొరుకుతుందనే నమ్మకం లేదని నేను ఛార్జి చేస్తున్నాను. దీనిని పరిష్కరించకపోతే మీరు కూడా పోలీసులకు తోడు దొంగలుగా ఉంటూ మీరు కావాలని ప్రతిపక్షాలను అణచడానికి దుర్మార్గంగా పోలీసులను బలపరుస్తున్నారని ఆరోపించవలసి ఉంటుందని హెచ్చరిక చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :—అధ్యక్షా, ఈ నెలలో పోలీసుల దౌర్జన్యాలు చాలా జరిగాయి. నేను కూడా నా స్నేహితుడు విఠల్ రెడ్డి గారితో అల్లీపురం వెళ్ళాను. అక్కడ జరిగిన దౌర్జన్య కాండను చూసాను. మనం ఏ దేశంలో ఉన్నాం అనిపించింది. అక్కడ కౌలుదారులకు జమీందారులకు మధ్య వచ్చిన మీమాంస. కృష్ణారెడ్డి కౌలుదారుల పక్షాన ఉన్నాడు. జమీందారులు అతనిని ఫైర్ చేయడం జరిగింది. క్రింద బడ్డ వ్యక్తిని మరల పోలీలు ఫైర్ చేయడం జరిగింది. ఇటువంటి అమానుషమైన చర్య ఎక్కడా జరిగి ఉండదు. ఇందరవల్లిలో కూడా ఇంత హింసాకాండా లేదు.

ఇందరవెల్లిలో దౌర్జన్యకాండ జరిగితే డి.జి.పి. పోరు. ఆలీపూర్‌లో కాల్పులు సాగిస్తే డి.జి.పి. పోరు. ఇక్కడ ఏమి చేసున్నారో అర్థము కాదు. ముఖ్యమంత్రులను చేయడం, దించడమే వారి వ్యవహారమైతే ఈ దేశములో లా అండ్ ఆర్డరు వుంటుందా? అక్కడున్న డి.ఎస్.పి. కిరాయి గూండాలతో కుమ్మక్కు అయి ఫైరింగ్‌కి కారణభూతులైనారు. అక్కడున్న ఎస్.ఐ. వారితో కుమ్మక్కు అయినారు. నిరాయుధులైన, నిస్సహాయులైన అమాయక ప్రజలను ఈ విధంగా చంపడం ఎక్కడా చూడలేదు. ట్రాక్టర్లను కాలుస్తూ వుంటే చూస్తూ కూర్చొన్నారు. స్కూటర్లను, సైకిల్ మోటార్లను కాలుస్తూ వుంటే చూస్తూ కూర్చొన్నారు. ఇట్లా జరుగుతూ వుంటే ఎస్.పి. ఏమి చేస్తున్నారు? డి.జి.పి. ఏమి చేశారు? దేనికైనా మెజిస్టీరియల్ ఎంక్వయిరీ అంటారు. అక్కడ మెజిస్ట్రేట్‌గా వున్న ఆమె లేడీ. ఆమె భర్త అదే ఏరియాలో ఎ.ఎస్.పి.గా పని చేస్తున్నారు. మేజిస్ట్రేట్ ఎవరిపైన ఎంక్వయిరీ చేయాలి? మొగుడిమీద ఎంక్వయిరీ చేయాలి. విచిత్రముగా వుంది.

శ్రీ కె. ప్రభాకర రెడ్డి :—ఇది జరిగిన నాడు ఈ డి.ఎస్.పి. అక్కడ లేరు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—మనుష్యులను పిల్లులవలె చంపుతున్నారు. జుడీషియల్ ఎంక్వయిరీని పెట్టండి. వెంటనే అక్కడున్న అధికారులను సస్పెండ్ చేయకపోతే ప్రోబ్ జరగదు. శాసనసభ్యులమీద కూడ పోలీసులు గూండాయిజం జరిపించే సమయం ఏర్పడింది. 5, 6 మంది సభ్యులము అక్కడకు వెళ్లాము, చూశాము. అమాయక ప్రజలను పోలీసులచేత చంపించడం ఈ ప్రభుత్వానికి మంచిది కాదు. హోమ్ మంత్రిగారు పార్టీ ప్రెస్టేజీగా చూడకుండా వెంటనే సస్పెండ్ చేసి జుడీషియల్ ఎంక్వయిరీని పెట్టించాలి.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—అధ్యక్షా, ఆలీపూర్ నర్సాపూర్ తాలూకాలోని గ్రామము. విఠలరెడ్డిగారు, జనార్ధనరెడ్డిగారు చెప్పినట్లు అక్కడ తగువు భూస్వాములు టెనెంట్సు మధ్య అనేది సత్యము కాదు. తగాదా యిద్దరు భూస్వాముల మధ్య. ఇద్దరూ కలిసి ప్రత్యేక ప్రాపర్టీ కొరకు తగువు పెట్టుకొని 20 సంవత్సరాలనుంచి సెషన్స్ కోర్టు, హైకోర్టుకు తిరగడం జరుగుతున్నది. టెనెంట్స్ భూస్వాముల మధ్య కాదు. ఇద్దరు భూస్వాములు దానికొరకు ప్రయత్నం చేస్తున్నారు. ఆ సందర్భంలో ఇది జరిగింది. ఆనాడు హైకోర్టు ఆదేశానుసారం లాండ్ పొజిషన్ యిప్పించవలసినదిగాను, తరువాత హార్వెస్టింగ్ కొరకు వెళ్ళేటప్పటికి గొడవ జరిగింది. అక్కడకు హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్సుని పంపడం జరిగింది. కృష్ణారెడ్డి, గోపాలరెడ్డి అనువారలు ప్రక్క గ్రామంలో వుంటారు. రెండు ట్రాక్టర్స్ నిండా 100 మంది వరకు ఆనాడు హార్వెస్టు కాకుండా చేయడానికి తీసుకురావడం జరిగింది. అనిపిస్తున్నది. వారు వచ్చి నర్సింహారెడ్డిని యింటి దగ్గర పట్టడానికి ప్రయత్నం చేసినపుడు వారు బయటకు వచ్చి కృష్ణారెడ్డిమీద ఫైర్ చేశారనివుంది. మెజిస్టీరియల్ ఎంక్వయిరీకి ఆర్డరు చేశాము. అందువల్ల దానిలోకి పోను. అక్కడ దహనకాండ జరుగుతూ వుంటే పోలీసులు వేరే ఏమీ చేయడానికి వీలులేదు. అక్కడకు వచ్చిన ఒక పక్షము వారిమీద ఫైరింగ జరిగింది అంటారు. ముగ్గురు చనిపోవడం దురదృష్టకరము. మెజిస్టీరియల్ ఎంక్వయిరీ చేశాము. అందువల్ల వాటి మెరిట్స్ అండ్ డీమెరిట్స్ లోకి పోవడం లేదు. స్థానిక శాసనసభ్యులను తీసుకొని నేను స్వయంగా 28న అక్కడకు వెళ్ళి అందరిని పరామర్శించాము. వ్యక్తిగతముగా ప్రతివారిని కలిశాను. అవతలి పక్షములోని 14 కుటుంబాలలోని ఒకరు మరణించారు. ఆయన భార్యను కలిసి మాట్లాడాను. 1000 రూపాయలు ధన సహాయం చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు 5000 యివ్వడానికి వీలుగా అనౌన్స్ చేశారు. అక్కడ జరిగిన విషయాలన్నీ న్యాయవిచారణలో వస్తాయి. పోలీసు అధికారులపైన విచారణకు సి.ఐ.డి కి ఆర్డరు చేశాము. ఆనాడున్న డి.ఎస్.పి.ని ట్రాన్స్‌ఫర్ చేసి డైరెక్టు రిక్రూట్ ఎ.ఎస్.పి.ని పోస్టు చేయడం జరిగింది. న్యాయ విచారణ జరగాలంటే అక్కడున్న ఎస్.ఐ. అక్కడ వుండడం మంచిది కాదని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయాలని ఆదేశాలు యిచ్చాము. న్యాయ విచారణలో వుండి ఎవరైనా కాని బాధ్యులు డి.ఎస్.పి. కాని, ఎస్.ఐ. కాని రిపోర్టు వచ్చిన తరువాత వారిమీద చర్య తీసుకొంటాము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—మెజిస్టీరియల్ ఎంక్వయిరీ న్యాయవిచారణ ఎట్లా అవుతుంది?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—అది న్యాయ విచారణ అవుతుంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు :—అధ్యక్షా, హోమ్‌మినిస్టరుగారు ఆ ప్రాంతానికి వెళ్ళి పరిస్థితి చూసి వచ్చిన తరువాత వాస్తవానికి దగ్గరగా మాట్లాడుతారని ఆశించాము. అక్కడకు మేము కూడ వెళ్లాము. నాకు వున్న రాజకీయాను

భవములో గత 80, 82 సంవత్సరాలనుంచి ఇలాంటి దుర్ఘటన ఎన్నడూ జరగలేదు. పోలీసులు రైతు కూలీలను భయపెట్టించి భూస్వాముల ప్రక్కన నిలబడి ఎలాంటి ప్రొవొకేషను లేకుండా కావాలని ఫైరింగ్ చేయడం తప్ప ఇంకొకటి కాదు. కౌలుదారులను బేదఖలు చేయకుండా కృష్ణారెడ్డిగారు వెస్పాపైన వచ్చి పోలీసులతో మాట్లాడుతూవుంటే నర్సింహారెడ్డిగారు తన యింటిలోనుంచి ప్రైవేటు తుపాకీతో కృష్ణారెడ్డిగారిని కాల్చారు కృష్ణారెడ్డిగారి తొడమీద గాయంపడింది. అనేక బుల్లెట్స్ వున్నాయి. కృష్ణారెడ్డిగారు గాయపడిన వెంటనే, అక్కడున్న ప్రజలు ఆయనను ట్రాక్టరులో ఎక్కించబెట్టారు. అక్కడున్న 50 మంది నిలబడి ఏమిటీ ఈ అన్యాయం, న్యాయం చేయాలని ఆయన అంటూ వుంటే ఆయనమీద నర్సింహారెడ్డిగారు తుపాకీతో కాల్చారు అని అంటూ వుంటే ఎస్. ఐ. ఆర్డరు మీద పోలీసు అదివరకు గాయపడిన కృష్ణారెడ్డిపైన మరల కాల్చారు. ఆయన తలపైన గాయం తగిలి ఆయన చనిపోయారు ఆకుల రాజయ్య అప్పుడే చనిపోయారు. అనేకమందికి గాయాలు తగిలాయి. గాయపడిన కృష్ణారెడ్డిగారిని ట్రాక్టరులో పడుకోబెట్టారు. ఎలాంటి ప్రొవొకేషను లేదు ఏమీ అల్లరి చేయడం సందర్భములో కూడ పోలీసులు ఈ మనిషి బ్రతికి వున్నాడు. పూర్తిగా చంపాలని కాల్చారు కౌలుదారులను చంపారు. 400 గజాల దూరములో వున్న ట్రాక్టరు దగ్గరకు నర్సింహారెడ్డి గుంపు వెడుతున్నది అక్కడ ట్రాక్టరు కాపలాదారుగా కూర్మ బాలయ్య వున్నారు. ట్రాక్టర్ దగ్గర కాపలావున్న బాలయ్యను చంపి ట్రాక్టర్‌ను తగులబెట్టారు. వెస్పాను తగుల పెట్టారు ఎలాంటి గొడవా లేనప్పుడు, శాంతి భద్రతలకు భంగం కలిగించే పరిస్థితి లేనప్పుడు, ఏలాంటి ప్రొవొకేషన్ లేనప్పుడు కౌలుదారుకు సహాయంగా, భూస్వాముల పక్షం నిలిచి పోలీసులు ఇలా కృష్ణా రెడ్డిని, గోపాల రెడ్డిని కాల్చడం కిరాతకమైన చర్య, పీనల్ కోడ్‌లో పోలీసులు తమ ధర్మం నెరవేర్చటానికి కాల్పులు జరపటానికి ఎక్సెప్షన్ ఇవ్వాలని వున్న సౌకర్యాన్ని కూడా హృదయపూర్వకంగా దుర్వినియోగం చేశారు భూస్వాములను రక్షించటానికి, భూస్వాములకు సహాయంగా నిలబడటానికి డబ్బు తీసుకొని సబ్‌ఇన్‌స్పెక్టరు, సర్కిల్ ఇన్‌స్పెక్టరు మిగిలిన ఆఫీసర్లు అంతా కుమ్మక్కు అయి కుట్ర పన్ని ప్రత్యక్షంగా భూస్వాముల పక్షాన నిలిచి ఈ కాల్పులు జరిపారు. కృష్ణారెడ్డిగారు కాని, గోపాలరెడ్డిగారు కాని, ఆ తరువాత వచ్చిన వందమంది కాని ఎలాటి దుర్మార్గపు చర్యకూ పూనుకోలేదని స్పష్టంగా చూసిన వారు చెప్పారు. అందుకు సాక్ష్యాలు కూడా వున్నాయి. మేజిస్ట్రేట్ ఎంక్వయిరీ అంటే జరిగిందేదో జరిగిందని పోస్ట్ మార్టంగా వుంటుంది. ఇప్పుడున్న ఫాక్ట్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఎస్. ఐ. ని పోలీసులను వెంటనే ముద్దాయిలుగా అరెస్టు చేసి హత్యానేరం పైన వెంటనే ప్రాసిక్యూట్ చేయాలని హోమ్ శాఖామంత్రి గారికి మనవి చేస్తున్నాను ప్రభుత్వం వెంటనే వారిని అరెస్టు చేయకపోతే భూస్వాముల ఒత్తిడి లొంగి, రాజకీయ స్వార్థాలకు లొంగి కళ్ళతో చూడలేని స్థితిలో ప్రభుత్వం వుందని

మేము అనుకోవలసి వస్తుంది. కనుక వెంటనే హత్యా నేరం క్రింద వారిని అరెస్టు చేసి జైలులో పెట్టాలని హోమ్ మంత్రిగారిని కోరుతున్నాను.

Sri S. Jaipal Reddy: Normally, Police firing is opened to control a situation. The Home Minister, through his extemporanious Telugu version, tried to hide things more than to reveal to the Huose. He did not try to tell us what situation obtained at that time to warrant opening of police firing.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—దహనకాండ, గుడిసెలు, ఇండ్లు తగలపెట్టటం..

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— దహనకాండ ఎప్పుడు, ఎక్కడ, జరిగింది? ఎవరివి జరిగింది? మంత్రిగారు ఇరు పక్షాలలో జరిగిందంటున్నారు. కాని చని పోయిన వారు ఒక పక్షం వారు. Why did all the dead people belong to one party? This is a question to which the Minister must give a specific and straight answer.

(Interruptions)

Sri K. Prabhakar Reddy:–It should be revealed by the enquiry. How can I say how only one group people are victims?

Sri S. Jaipal Reddy :—A team of legislators who visited the spot were convinced that there was also a private firing followed by police firing. Did you take steps to prosecute private person for murder?

Sri K. Prabhakar Reddy :—Yes, Sir. The person has already been arrested. He has been taken to judicial custody. He has been prosecuted

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—వెన్నా తగులపెట్టారు, ట్రాక్టర్ తగుల పెట్టారు. మోటారు సైకిలు తగులపెట్టారు........

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :— ఇరు పక్షాలలో 27 మందిని అరెస్టు చేశారు....

శ్రీ యం. ఓంకార్ :—మంత్రిగారు స్టేటుమెంటు చదివిన తరువాత ఒక విషయం చెప్పకతప్పడం లేదు. అది బాధతో చెబుతున్నాను. వారు అప్పుడే తీర్పు చెప్పారు. ఒక పక్షాన్ని కొమ్ము కాశారు. పోలీసులను, భూస్వాములను సమర్థిస్తూ చెప్పారు. అది మంత్రిగారి హుందాతనానికి, వారి గౌరవానికి తగిన స్టేటుమెంటు కాదు.

Sri S. Jaipal Reddy:—We have not come across any blatant and unprovoked police firing like this. I want to the Home Minister to read the written statement. It will certainly give more facts. The extemporaneous Telugu statement did not tell us anything.

శ్రీ యం. ఓంకార్ ;—పోలీసు వారు ఏక పక్షంగా ఒకే గ్రూపువారిని కాల్చడంలో వున్న ఔచిత్యం ఏమిటి? తగాదాలు వున్నప్పుడు కాలిస్తే ఇరు

పక్షాల వారు చూవాలి కదా. ట్రాక్టర్‌లో వున్న వ్యక్తిని చంపడం ఏమిటి? దీనిపై న్యాయ విచారణ జరిపించమనండి,

శ్రీ పూల సుబ్బయ్య :—వున్న పరిస్థితులలో జుడిషియల్ ఎంక్వయిరి జరిపించడం న్యాయం.

Mr. Deputy Speaker:—They want a judicial probe.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. హోమ్ మంత్రిగారి తెలుగు తర్జుమా ప్రమాదకరంగా వుంది. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరికి తెలుగు తర్జుమా న్యాయ విచారణ చేయిస్తామని చెబితే ఎలా? మెజిరిస్ట్రీయల్ ఎంక్వయిరికి తెలుగు పర్యాయపదం ఏమిటో ఆ పదాన్ని ఉపయోగించమనండి.

Mr. Deputy Speaker:—Is there any point of order? You are a seasoned man.

(Interruptions)

Sri K. Prabhakar Reddy:—I do not know what more Mr. Jaipal Reddy can drive from that. They wanted me to make a statement in Telugu, so I have said it. Whatever information they want further, I am here to explain. Even though I am not prepared to give a statement today. As the Hon. Members insisted that I should make a statement just now, so I am giving my account. I personally visited and met those people. I also have some idea of the situation I cannot tell how it has happened at present to this House because the Magisterial enquiry is on. It is not fair on our part to come to a conclusion. As they are coming to the conclusion, I cannot come to the conclusion. However, having felt that there is something wrong with the firing, I have ordered C. B. C I. D. and Addl. I. G. to personally enquire into and inform me this morning itself so that I can make a statement day after tomorrow.

11-30 a.m. శ్రీ పిహెచ్. రాజేశ్వరరావు:—మంత్రిగారు చెప్పినట్లు యీ చర్యం ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని సోమవారం నాడు స్టేటుమెంటు చేయమని చెప్పండి.

Sri K. Prabhakar Reddy:—Not necessary that I should make a statement on this.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—డీటేల్డు స్టేటుమెంటు సోమవారం నాడు ఇవ్వమనండి.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి:—గౌరవ సభ్యులు వెళ్ళి వచ్చిన వారు They are all responsible people. I was also physically present in the village and I met all the people. We have all the sympathies to the

poor people. I have asked the Collector to see that how best these people can be rehabilitated. As far as this enquiry is concerned, that should take place impartially. I agree with that. I asked the officers to be transferred immediately so that impartial enquiry will go on.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—మెజిస్టీరియల్ ఎంక్వయిరీ చేస్తామన్నారు. ఫైరింగు ఓపెన్ చేసిన కానిస్టేబుల్సును ఆర్డరు యిచ్చిన ఎస్. ఐ. ని ముగ్గురు నలుగురిని, మరి మొదట ఫైరింగు చేసిన కృష్ణారెడ్డిని అరెస్టు చేసి జైలులో పెడుతారా?

Sri K. Prabhakara Reddy:—I think, Sir, this evening I will be able to receive a report from the Additional I. G. If necessary we will prosecute them if they are found irresponsible. Certainly we have taken action so far against so many people I have come to the conclusion that there is some prima facie case.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— మంత్రిగారి స్టేటుమెంటులో he is not satisfied he has ordered for the C. I. B. enquiry. Very good. We appreciate. వారి సాటిస్‌ఫ్యాక్షన్ కొరకు మా సాటిస్‌ఫ్యాక్షను కొరకు వారిని సస్పెండు చేస్తూ స్టేటుమెంటు చేయాలి వారికే సాటిస్ ఫ్యాక్షను లేదు. He has done a very good thing. Why should the Minister stand on prestige that he should not make a statement ?

Sri K. Prabhakara Reddy:— I have already asked the C. B., C. I. D. people to go and enquire. I feel certainly such thing must have happened there. I will certainly take action. But suspension is not a punishment.

శ్రీ యం. ఓంకార్ :—ఒక పోలీసు ఆఫీసరుకు వ్యతిరేకంగా యింకొక పోలీసుఆఫీసర్ రిపోర్టు యిస్తాడా ?

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—జ్యుడిషియల్ ఎంక్వయిరీ ఎందుకు వేయరు?

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—సి బి, సి ఐ డి ఎంక్వయిరీకి పంపిస్తున్నారు. వారే స్వయంగా చూశారు. పోలీసువారు గ్రామానికి రానివ్వకుండా విచారణ చేయనివ్వకుండా వున్న విషయాలు వారి దృష్టికి వచ్చాయి. పోలీసువారే యిదంతా చేస్తున్నారు.

శ్రీ కె.ప్రభాకర రెడ్డి:—పోలీసువారు చేస్తున్నారనేది యథార్థం కాదు. But it was a fact that there are two groups in the village. ఒక గ్రూపువారు యింకొక గ్రూపు మీదకు వస్తుంటే రాకుండా ప్రయత్నంచేశారు. ఈ సాయంత్రం, I will get the the report from the concerned officer. Certainly we will take action against them. Why should we defend those fellows who are responsible ?

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:—సి బి. సి. ఐ. డి. కి పంపిస్తామంటున్నారు. సి బి.సి ఐ డి. కి పంపించినప్పటికి కాల్పులు జరిపిన ఎస్. ఐ. అక్కడ వుంటే పోలీసు

వారు అక్కడే వుండి ప్రజలను రెచ్చగొడుతూ వుంటే విచారణ జరగనివ్వకుండా చేస్తూ వుంటే చెప్పడానికి వచ్చేవారిని రానివ్వకుండా చేస్తూ వుంటే ఏమి న్యాయం జరుగుతుంది ?

Sri K. Prabhakara Reddy:—The very fact that it is entrusted to the., C.B., C.I.D. is not to rely upon the local police. I have already send the person who is already there. Certainly we will take action if I find there is any prima facie case.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:—హోం మినిష్టరుగారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను. సి బి, సి ఐ డి ద్వారా విచారణ జరుపుతామన్నారు. మీరు ఆవిధంగా జరిపించే ముందు వారిని సస్పెండు చేసి అక్కడ నుండి తీసివేయండి. తరువాత ఎంక్వయిరి చేయించండి. రెండవది, మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరి అంటున్నారు. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ చాయరత్నంగారుచేయాలి. ఆమె భర్త ఎ ఎస్ పి. ఆమె గారిని యిరుకున పెట్టడానికి యీ మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరా? హోం మినిష్టరు గారు స్వయంగా చూశారు. కాబట్టి యిప్పటికైనా మానవతా దృక్పథముతో వెంటనే వారిని సస్పెండు చేసి విచారణ జరిపిస్తారా?

Sri K. Prabhakara Reddy:—One thing, hat an impartial enquiry will go on. We have already transferred th. officers The D.S.P. is transferred and the S.I. is transfered today itself. Certainly it is an embarassing position for her because her husband himself is A.S.P. However, I feel personally that if it is possible legally and if does not come in our way we will ask the Joint Collector in the district or a Senior Officer from Hyderabad to enquire.

శ్రీ వి. శివరామకృష్ణారావు:—అధ్యక్షా, 2 లక్షల జనాభాకు సంబంధించిన సమస్యగురించి మేము 329 క్రింద యిచ్చాము. ఇంత వరకు రాలేదు.

Mr. Deputy Speaker:— It is coming on Monday.

## Calling Attention To Matters Of Urgent Public Importance.

re: Meagre Supply of Railway Wagons for the transport of jaggery from Anakapalli.

రోడ్లు,భవనాలశాఖమంత్రి (శ్రీ డి. కొండయ్య చౌదరి):—ఈ విషయంగా దక్షిణ మధ్య రైల్వేతో సంప్రదించగా వారు ఈ క్రింది విధంగా తెలియజేశారు.

1980 నవంబరు నుండి ప్రారంభమైన ప్రస్తుత బెల్లం సీజనులో అనకాపల్లి స్టేషను నుండి 1981 మార్చి ఆఖరు వరకు 469 1/2 వాగన్లకు బెల్లం ఎక్కించబడింది. 1981 మార్చి అంతానికి అనకాపల్లి స్టేషనులో బెల్లం లోడింగుకు గాను 147 డిమాండ్లు పెండింగులో ఉండినవి.

అనకాపల్లిలో బెల్లానికి అదనంగా ప్రభుత్వ ఆహార ధాన్యాలను, ఉప్పును లోడు చేయడానికి వ్యాగను డిమాండ్లు రిజిష్టరు చేయబడుతాయి. కేంద్ర

ప్రభుత్వం రవాణా విషయంలో జారీ చేసిన ప్రాధాన్యతా క్రమపట్టిక ప్రకారం రైళ్లలో రవాణా చేయుటకు ప్రభుత్వ ఆహార ధాన్యాలకు ఉప్పుకు అధిక ప్రాధాన్యత ఇవ్వవలసి ఉన్నది. అందువల్ల ఆ వస్తువులకు వ్యాగన్ల కేటాయింపులో ప్రాధాన్యత చూపవలసి వుంది. కప్పు వ్యాగన్ల జంటలో రేక్సు ద్వారాను బాక్సు వ్యాగన్ల రేక్సు ద్వారాను బెల్లపు రవాణా అవసరాలు తీర్చేటందుకు సర్వ ప్రయత్నాలు చేయ బడుతున్నాయి. ఒకటి రెండు గమ్య స్థానాలకు బెల్లం రవాణా చేయడానికి ఆ రేక్సును వాడవచ్చు. కాని అట్టి వాటి కోసం ఎక్కువ గిరాకీ రావడం లేదు. ప్రస్తుత బెల్లం సీజనులో బెల్లం వ్యాగన్లను గల డిమాండు సాధ్యమైనన్నిటిని తీర్చ డానికి గట్టిగా కృషి చేయబడుతున్నది.

శ్రీ కె. గోవింద రావు:—అధ్యక్షా, తమకు తెలుసు, అనకాపల్లి యీ దేశములో వున్నటువంటి రెండవ పెద్ద జాగిరీ మార్కెటు. ప్రతి సంవత్సరం అవసరమైనటువంటి రైల్వే వ్యాగన్లు వుండి ఉత్తరాది రాష్ట్రాలకు బెల్లం ఎగుమతి అయ్యేది. అయితే యీ సంవత్సరం ఉప్పు కోసం యింకా సివిల్ సప్లయిస్ ద్వారా కొన్ని సరఫరా చేయడంకొరకు వ్యాగన్సు యివ్వడానికి అవకాశంలేకపోయిందని మంత్రిగారి సమాధానంలో చెబుతున్నారు. ఇంతకుముందు కూడా సివిల్ సప్లయిస్ చేస్తున్నాము. ఇంతకుముందు కూడా ఉప్పు సరఫరా చేస్తున్నాము. ఈ సంవత్సరం ఎందుకు ప్రత్యేకత వచ్చిందో తెలియదు. గత సంవత్సరం శ్రీ రోశయ్యగారు దానిని చూస్తున్నప్పుడు రైల్వే అథారిటీస్ పైన ఒత్తిడి చేసి అవసరమైన వ్యాగన్సును సప్లయి చేయించడం జరిగింది. ఈ సంవత్సరం గూడ్సు షెడ్ దగ్గర ఒక్క వ్యాగన్ కూడా లేదు, నేను నిజం చెబుతున్నాను. అక్కడ లోడింగు, అన్ లోడింగు చేసి 1500 మంది కళాసీలు బ్రతుకుతున్నారు. వారందరూ నిరుద్యోగులైనారు. స్టేట్ గవర్నమెంటు ఏమైనా పంచదార ఫ్యాక్టరీస్ కు చెరకు సప్లయి సరిగా కావడం లేదనే ఉద్దేశంతో కొంత బెల్లం ధర తగ్గించాలని వ్యాగన్సు తగ్గించమని చెప్పారా? ఈ విషయం నాకు తెలియదనుకోండి. ఆ రేటూ ఏమీ తగ్గలేదు. ఎప్పుడైతే వేగన్సు ఇవ్వలేదో అప్పుడు లారీలమీద మొత్తమంతా సరఫరా జరిగిపోయింది. దానివల్ల ఫ్రెయిట్ ఛార్జెస్ ఎక్కువ అయిపోయి బెల్లం ధర పెరిగిపోయింది. అది కంజ్యూమర్ మీద పడి అనేక రకాల నష్టం జరిగింది. రైల్వే వేగన్సు లేకపోవడంవల్ల అపరిమితమైన నష్టం వచ్చింది. లారీలమీద ఫ్రెయిట్ ఛార్జెస్ పెరిగిపోవడంవల్ల కంజ్యూమరుకు దెబ్బ తగిలింది. గూడ్సు షెడ్ దగ్గర పనిచేస్తున్న వర్కర్సు నిరుద్యోగులైనారు. నేను 11/2 మాసాల క్రిందట ఇచ్చినటువంటి కాలింగు అటెన్షను మోషను. అది ఇప్పటికి వచ్చింది. ముందుకు అయినా జాగ్రత్తపడి దీనికి అవసరమైన మేరకు సరైన విధానంలో రైల్వే వేగన్సు ఛానలైజు చేయడానికి చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ముందునాటికి అయినా ఇటువంటి ప్రమాదం రాకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి. కొండయ్య చౌదరి :—ప్రస్తుత బెల్లం సీజనులో బెల్లం వ్యాగన్లకు గల డిమాండు సాధ్యమైనన్నిటిని తీర్చడానికి గట్టిగా కృషి చేస్తున్నామని మనవిచేసాను. మరల వారికి తెలుపుతాము. ఇబ్బందులు వారికి తెలియజేసి సాధ్యమైనన్ని ఎక్కువ వేగన్సు రావడానికి ప్రయత్నం చేస్తాము

re: (2) Disappearance, of the contractor who was given the construction of Ministers quarters at Kundanbagh.

The Minister for Roads and Buildings (Sri D. Kondaiah choudary):- The work of construction of 10 Ministers quarters at Greenlands and Kundanbagh was administratively sanctioned for Rs.40 lakhs vide G.O.Ms.No 260. T. R & B dated: 11-5-1973. The Civil, Electrical, Water Supplying and Sanitary works alone was entrusted to M/s. Civil Enterprises, Engineers and contractors, the amount of contract being Rs. 33, 96, 05,500. Agreement was concluded with the contractors on 18. 8. 1978. No advance payment has been made to the contractors.

2. The site was handed over the agency on 15.9.1978 and the work was to be completed within 9 months i.e by 14.6.1979. The contractor executed the work amounting to Rs. 13,54,205.00 during the agreement period. Extension of time was granted to the contractor for the completion of the work upto 31.3.1981. The contractor executed the work amounting to Rs. 14,02,489.00 during the extended period. Thus the total value of the work done by the contractor comes to Rs. 27,56,694/—. During the course of execution, the contractor was levied penalties totalling to Rs.16,000/—. As the progress of the work was very slow, the contract was determined under clause 60(a) of P.S to APDSS by the executive Engineer North Buildings Division on 17.2.1981 after forfeiting the amount of Rs. 1,31,484.00 towards E.M-D/F.S.D. and value of work was not measured and not paid to the contractor. It may be mentioned that the contractor has not absconded as alleged by the Hon'ble Members.

3. After determination of the contract, the balance work has been entrusted to other agencies as a result of which four of the ten quarters have since been completed and occupied by four Ministers and action is being taken to entrust the balance work on the remaining buildings. It is also not correct to say that the work has come to stand still. No loss has occurred to the Government on account of this contract.

శ్రీ ఎమ్. ఓంకార్:—నష్టం జరగకుండా ఉంటే మాకేమీ అభ్యంతరం లేదు. గవర్నమెంటుకు టోపీ వేయకుండా ఉంటే మాకేమీ అభ్యంతరం లేదు. మంత్రిగారు సమర్థించుకోవడానికి సమాధానం చెబితే బాగుండదు. తరువాత మీరు ఆ కంట్రాక్టరును పట్టుకొని వచ్చి ఉండవచ్చు. ఆయనమీద జరుమానా వేసి ఉండవచ్చు లేక పోతే మీరు రావలసిన డబ్బు రాబట్టుకోవచ్చు. కాని మధ్యలో కొంతకాలం వర్కు వదలి పెట్టి పత్తా లేకుండా పోయిన మాట వాస్తవంకాదా?

శ్రీ డి. కొండయ్య చౌదరి:— అబ్‌స్కాండు అయ్యాడని చెప్పడం అబద్ధం కాంట్రాక్టర్ ఈజ్ స్టిల్ దేర్. వారి దగ్గర లక్ష 32 వేల రూపాయలు రాబట్టుకోవడం జరిగింది. అది మళ్లీ వేరే కంట్రాక్టర్లకు ఇవ్వడం జరిగింది. అందులో 6 క్వార్టర్లు పూర్తి కావచ్చాయి. 4 క్వార్టర్లు దాదాపు సగం, 3 4 భాగం అవుతున్నాయి. దీనివల్ల ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదు. కొంత జాప్యం జరిగిన మాట వాస్తవం. మళ్లీ టెండరు పిలవడం కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవం. త్వరలో ఇవన్నీ పూర్తి చేయబడతాయి ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేకుండా తగు చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్:— ఆ ఘనత వహించిన కాంట్రాక్టరు పేరు, కొత్తగా పనిని నిర్వహిస్తున్న కాంట్రాక్టరుగారి పేరు చెబుతారా?

శ్రీ డి. కొండయ్య చౌదరి:—ఆ కంట్రాక్టరు పేరు ఇందాకా చెప్పాను. మెసర్సు సివిల్ ఎంటర్‌ప్రయిజెస్, ఇంజనీర్సు అండ్ కాంట్రాక్టర్సు అనేవారు ఆ కాంట్రాక్టరు ఉన్నాడు. వర్కుకు పూర్తిగా డబ్బు ఇవ్వలేదు. వారు చేసిన వర్కును మెజర్ చేయలేదు, ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదు దీనికి సంబంధం లేకపోయినా ఒక విషయం చెబుతాను. ఇదివరకు కాంట్రాక్టరుకు న్యాయంగా రావలిసిన డబ్బు ఇచ్చినప్పుడు ఆ కంట్రాక్టరు ఇంటిలో ఉన్న బందువు డబ్బు ఎత్తుకొని పోయాడట. అది మనకేమీ సంబంధం లేదు.

### (3) Damaged Condition of the P.W.D Road in Secunderabad.

శ్రీ డి. కొండయ్య చౌదరి:—21-4-1980న రోడ్లు భవనాల శాఖ మంత్రిగారి గదిలో ఒక సమావేశం ఏర్పాటు చేయబడింది. దానికి గృహావసతి, మునిసిపలు పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ అదనపు కార్యదర్శి రోడ్లు, భవనాల శాఖ ప్రభుత్వ చీఫ్ ఇంజనీరు, రవాణ రోడ్డు భవనాల శాఖ ప్రభుత్వ ఉపకార్యదర్శి సికిందరాబాదు కంటోన్మెంటు బోర్డు కార్య నిర్వాహక అధికారి హాజరయ్యారు.

ప్యారడైజు కూడలి నుండి పెరేడు మైదానంరోడ్డు టర్నన్ రోడ్డు మీదుగా బోయనపల్లి వరకు గల రోడ్డు సుమారు 5 కిలోమీటర్లు పొడవు వుంది. దీనిలో 0.06 కిలోమీటర్ల రోడ్డు మిలటరీ ఇంజనీరింగు సర్వీసు క్రింద వున్నది. మిగిలింది కంటోన్మెంటు అధికారవర్గం క్రింద వుంది. ఈ రోడ్డు భాగీ వాహనాల రద్దీ మూలంగా బాగా పాడయింది ఈ రోడ్డు భాగం హైదరాబాదు మునిసిపాలిటీ

క్రిందికి ఉందని అందువలన మునిసిపలు పరిపాలన గ్రాంటుతో ఈ రోడ్డును అభివృద్ధి పరచడానికి వీలుపడదని గృహనిర్మాణం మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ విశదీకరించింది. ఈ రోడ్డు భాగం కంటోన్మెంటు అధికార వర్గపు యాజమాన్యానికి చెందినందున వారే తమ వనరులతో ఈ రోడ్డు బాగు చేసుకోవాలని రోడ్లు, భవనాల శాఖ చీఫ్ ఇంజనీరు గారు అభిప్రాయం వ్యక్తపరిగారు, కొన్ని రోడ్డుభాగాలను రాష్ట్రప్రభుత్వానికి బదిలీ చేసే విషయం నిర్ణయమయ్యేలోగా ఈరోడ్డును బాగు చేసేందుకు ప్రత్యేక సందర్భముగా కంటోన్మెంటు బోర్డుకు రూ 10.00 లక్షలు మంజూరు చేయడానికి రాష్ట్రప్రభుత్వం రావలసి వుంటుందని భావించడం జరిగింది.

రూ 10.00 లక్షల గ్రాంటును మంజూరు చేసే విషయం పరిశీలనలో వుంది.

శ్రీ బి. మచ్చేంద్రరావు:— అధ్యక్షా, 10 లక్షలు స్పెషల్ గ్రాంటుగా ఇస్తామని మంత్రిగారు చెప్పారు. ఆ రోడ్డు సికింద్రాబాదు పారడైజు నుంచి బోయినపల్లి మీదుగా బొంబే, నాగపూరు రోడ్డుకు పోతుంది. అది నేషనల్ హైవే అవిచ్ఛిన్నంగా ఆ రోడ్డు నిజామాబాద్ రోడ్డుకు పోతుంది. అది కూడా నేషనల్ హైవే దానిమీద భారం మన స్టేట్ గవర్నమెంటుకు వస్తుంది. అందులో కంటోన్మెంటు ప్రాంతం ఉంది. ఎమ్.ఇ.ఎస్ రోడ్డు ఉంది, వారు సహకారం ఇస్తామని అన్నారు, మన ప్రభుత్వం కూడా 10 లక్షలు గ్రాంటు తొందరగా ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ డి కొండయ్య చౌదరి: ప్రభుత్వం 10 లక్షలు గ్రాంటు ఇస్తుందని నేను అన్నానని అనడం నిజం కాదు, కంటోన్మెంటు అభ్యర్థన చేసింది. ఆ అభ్యర్థన ప్రభుత్వ పరిశీలనలో ఉందని మనవిచేస్తున్నాను.

## PAPERS LAID ON THE TABLE

### Notifications under Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

Sri K. Rosaiah:— Sir I beg to lay on the Table copies of the following notifications as required under sub-section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act , 1963.

| G.O. Ms. No. and date. | Date of publication in the Gazette. |
|---|---|
| 1. G. O. Ms. No. 354, TR & B (TR. II) Department, dated : 31-10-1980. | 18-12-1980 |
| 2. G. O. Ms. No. 355, TR&B (TR.II) Department, dated; 31.10.1980. | 18.12.1980 |

Amendments to rules under Section 69 of the A.P. Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

Sri P. Seshavataram:—Sir, I beg to lay on the Table copies of the following notifications in which certain amendments to rules have been made as required under sub-section (2) of Section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959:

| G.O. Ms. No. and Date. | Date of publication in the Gazette. |
|---|---|
| 1. G.O. Ms. No. 137, PR.(SAM.I) Department, Dated: 21-3-1980. | Published at pages 137-147 of Rules Supplement to Part VII of A.P. Gazette issue No. 23, datede 25-9-1980. |
| 2. G.O. Ms. No. 138, P.R. (Sam.I), dated: 21-3-1980. | Published at pages 154-155 ot Rules Supplement to Part-VII of A.P. Gazette issue No. 25, dated: 9-10-80. |

Mr. Deputy Speaker: Papers laid on the Table.

GOVERNMENT BILL

Sri S. Alwardas:— Sir, I am not introducing the Hyderabad Municipal Corpoaations and Visakhapatnam Municipal Corporations Act (Amendment) Bill, 1981.

THE ANDHRA PRADESH EDUCATION BILL, 1979.

Mr. Dy. Speaker:— Mr. Venkaiah Naidu to wind up the discussion.

Sri. N.S.N REDDY:—Sir, I want to speaker few minutes.

Mr Dy.—Speaker:—No. ( INTERRUPTION )

Sri N.S.N. REDDY: I am staging a walkout in protest for not giving an opportunity to speak. (Walked out)

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:—అధ్యక్షా, ఈ పరిస్థితిలో రాష్ట్రములో ఉన్న మన మామూలు జనం అంతా కూడా అక్షరాస్యులు కావాలి అంటె మన మంత్రిగారు వేస్తున్న లెక్కలను బట్టి ఒక 600 సంవత్సరాలు అయినా పడుతుంది. ఈ 600 సంవత్సరాల లోపల మన రాష్ట్ర జనాభా ఎంత పెరుగుతుందో మనం ఆలోచించుకోవచ్చు. ఏది ఏమైన అధ్యక్షా, నేను ఒక విషయం చెప్పడం మర్చిపోయాను ఈ బిల్లు మీద చర్చ ముగించే ముందు. ఇది చాలారోజుల నుంచి మూలబడి ఉంది. చాల ప్రయత్నాలు జరిగాయి. చాల సార్లు హామీ ఇవ్వడం కూడా జరిగింది. నేను డిమాండ్సు పైన ఇంతకు పూర్వం 76, 77, 78 సంవత్సరాలలో జరిగిన డిస్కషన్స ప్రొసీడింగ్స తీసి చూశాను. ప్రతి సంవత్సరం కూడా, గత శాసన సభలో కూడా మంత్రులు మేము చాల తొందరగా తీసుకు

రాబోతున్నాము. గట్టి ప్రయత్నం చేస్తున్నాము అదిగో, ఇదిగో అని చెప్పినటువంటి ఎడ్యుకేషను బిల్లు అనేక రకాలైన బాలారిష్టాలు అన్ని దాటి ఈనాటికైనా శాసనసభలో ప్రవేశ పెట్టబడి ఇక్కడ కోరము ఉన్నా లేకపోయిన ప్రభుత్వ పక్షములో ఉన్నటువంటి మంత్రులు అందరికీ దీనిమీద శ్రద్ధ ఉన్నా ఇది సమగ్రంగా ఈనాడు బిల్లు మన ముందుకు వచ్చి త్వరలో చట్టరూపము సంతరించుకోబోతుంది కాని మనం కోరినవి అన్ని ఆశయాలు అన్ని కూడా ఇందులో ప్రతిబింబించబడ్డాయని చెప్పి నేను చెప్పలేను గాని శ్రీ భవనం వెంకట్రామ రెడ్డి గారు హయాములో అయినా కనీసం ఈ బిల్లుని ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల మాత్రం నేను తప్పని సరిగా హర్షము ప్రకటిస్తున్నాను. It is a right step on the right direction. దీని వలన ఈ విద్యా రంగంలో ఉన్న చిక్కులు పడిపోగలవని కొంతవరకు విద్యార్థులకు కొంతవరకైనా వెసులుబాటు దొరకగలదని చెప్పి మనం ఆశించవచ్చు. అయితే ఈ విద్యావ్యవస్థ మారనిదే ఈ సిస్టమ్‌లో రాడికల్ చేంజస్ తీసుకురానిదే మనం ఏదో పెద్ద రూల్సు రెగ్యులేషన్సు చేసుకోవడం వరకే, ఈ బిల్లు చూడండి అన్ని రూల్సు అండ్ రెగ్యులేషన్సు లాగానే ఉన్నాయి. ఏక్టు అనడం కంటే బహుశా రూల్సు అని చెప్పి అని అంటే బహుశా బాగుంటుందేమో, ఏదైనప్పటికి కూడా ఇందులో ఒక ప్రయత్నం అంటూ చేశారు కాబట్టి ఇంతకు ముందు ఇదికూడా తీసుకోలేదు కాబట్టి నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా అభినందించాను. ఈ లిటరిసీ రేటు పెంచడం కోసం ఎలాంటి స్టెప్స్ తీసుకుంటున్నారు ? మంత్రిగారు ఆ విధంగా ఈ స్టెప్సు తీసుకోడానికి కావలసిన చర్యలు ఏవైతే ఉన్నాయో అవి ఏవీ కూడా మన బిల్లులో ఎక్కడ వెతికినా కనబడలేదు. నిర్బంధంగా బడికి పెళ్ళే విధానాన్ని ప్రవేశ పెడతున్నామని చెప్పి నిర్బంధంగా బడికి వెళ్ళే విధానాన్ని మీరు ప్రవేశ పెట్టినపుడు వారు బడికి వెళ్ళకపోతే ఏమీ చేస్తారు అనేది బిల్లులో లేదు. మరి మంత్రిగారికి ఏదైన కనబడుతుందేమోగాని నాకు కనబడలేదు. దయచేసి వారు చెపితే సంతోషిస్తాను. ఈ బాధ్యత తల్లిదండ్రులదే అని చెప్పి మంత్రిగారు ఆ బిల్లులో రెస్పాన్సిబిలిటి పిక్సు చేశారు. బాగానే ఉందనుకోండి. ఈ బాధ్యత నిర్వర్తించనపుడు మనం చేసేవని ఏమిటి? దీంట్లో స్పష్టంగా పేర్కొనబడలేదు. అధ్యక్షా, వీటన్నిటికన్నా సబబమైన పద్ధతి ఏమిటంటే ఈ 600లు సంవత్సరాలు పట్టేబదులు ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా చేయడం కోసం అసలు 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కడికి బి ఏ. డిగ్రీ ఇచ్చేసి తరువాత 2 సంవత్సరాలు దాటిన ప్రతి ఒకరికి యం. ఏ. డిగ్రి యిచ్చేసి తరువాత ఒక సంవత్సరం దాటిన తరువాత పి. హెచ్. డి. డిగ్రి ఇచ్చి చేస్తే సమస్య చాలవరకు పరిష్కారం అయిపోతుంది. మనం ఇప్పుడు వస్తున్న దోరనులు చుస్తూ ఉంటే ఈ పరీక్షలు పెట్టటానికన్నా, ఈ సంస్కరణలు, విధానాల గురించి మార్చేదానికన్నా ఇది ఉత్తమమైన మార్గం అని నాకు అనిపిస్తు ఉంది. అయితే పి. హెచ్. డి. ఇచ్చిన తరువాత అసలు నిజమైన పరీక్ష మొదలు పెట్టాలి వాడు కాస్త పనికి వస్తాడు అని అనుకుంటే వాడికి పి. హెచ్ డి. డిగ్రి తీసి వేయాలి. ఆ తరువాత ఇంకో సంవత్సరం ఆగి వాడు సమాజానికి ఉపయోగ పడేటట్లుగా ఉంది అని తెలుసుకుంటే వాడికి ఎం. ఏ. డిగ్రి తీసివేయాలి, ఆ తరువాత ఇంకా సలుపుగా వాటిని తీసివేయడానికి వీలులేదు.

వాడు చాల పెద్ద మేధావి అని చెప్పి సంఘంగాని గుర్తిస్తే అప్పుడు వాడికి బి. ఏ. డిగ్రీ తీసివేయాలి. ఆ విధంగా అయినా మనం కొంతవరకు వీరందరికి విద్య గరిపేదానికోసం ప్రయత్నం చేయవచ్చు. ఇప్పుడు కళాశాలలలో చెప్పే విద్య నదువుకున్న డిగ్రీలకు ఏమాత్రం బయట విలువ ఉందో మీకందరికి తెలుసు. మార్క్‌ట్వేన్ ఒక సందర్భంలో చెప్పాడు. నేను చిన్నప్పుడు బడికి వెళ్ళినా నా పనికి అది ఎప్పుడూ అడ్డము రాలేదు పాపము అని చెప్పి చూడండి ఎంత తెలివిగ మన దేశంలో ఉండబోయే విద్యా విధానం గురించి ముందుగానే ఊహించి చెప్పారో. పరిస్థితులు ఏవిధంగా ఉండబోతాయో ఆయన చెప్పాడు. ఈ అభ్యుదయ పాటశాలలు ఏవైతే ఉన్నాయో మాజీ ముఖ్యమంత్రిగారు చెన్నారెడ్డి గారు హయాములో ప్రవేశపెట్టిన ఈ స్కూలును గురించి బహుశః ముందే ఆయన ఊహించినట్లుగా ఉంది. వీటికి అభ్యుదయ అని ఎందుకు పేరు పెట్టారో నాకు అయితే అర్ధంకావడంలేదు. పుటపర్తి శాయిబాబా గారి దగ్గర వారము రోజులు శిష్యరికం చేసి వచ్చిన తరువాత ఉపాధ్యాయులందరిని కూడా నియమించారు ఈ విద్యా బడ్జెట్‌లో కొంత డబ్బు తీసి ఒక స్పెషల్ కేటగిరీని తయారుచేయడం కోసం మళ్ళా సోషలిజం అనిచెప్పి సామ్యవాదము, సమానత్వము అనిచెప్పి ఈ ప్రభుత్వమే ఒక స్పెషల్ కేటగిరి ఆఫ్ స్కూల్స్‌ని పెట్టి అభుదయ పాటశాల అని యూనిఫారమ్‌లు పెట్టి ఈ యూనిఫారమ్‌ల కొరకు డబ్బు ఖర్చు పెట్టడం మిగత విద్యార్థులకు కనీసం కట్టుకోడానికి కూడా బట్టలేకుండ ఉంటే మీరు ప్రభుత్వం డబ్బు అంతా అభ్యుదయ పాటశాలలో ఉండే పిల్లలకు మాత్రం యూనిఫారం ఇస్తారట. ఏదో ఒకటి కాస్త మోడల్‌గా ఉండాలికదా అని చెప్పి మోడల్‌గా ఉండడం కోసం అని మంత్రిగారు అన్నారు. ఇట్లా అభ్యుదయ పాఠశాలలు పెట్టి మిగతావారికి వీరికి విచక్షణ చూపెతునారు. మీరు చెప్పిన ప్రిన్సిపులికికి ఇది విరుద్ధము అనే విషయాన్ని మంత్రిగారు ఆలోచించారో లేదో నాకుఅర్ధము కావడం లేదు. ఈ బిల్లులో నాలుగవ అధ్యాయం దయచేసి చూడమనిచెప్పి మంత్రిగారిని నేను కోరుతున్నాను. దీంట్లో ఏమి చెప్పినారంటే 4వ అధ్యాయం 12 (ఇ) లో బిడ్డ హాజరగుటకు వీలులేని శారీరక లేక మానసిక లోపముచే బాధపడుతుంటే పాఠశాలకు హాజరు కాకుండా ఉండవచ్చును అని చెప్పారు. ఆ అధ్యాయంలోనే 17వ నిబంధనలో ఈ అధ్యాయములోని దేదియు అభ్యుదయ పాఠశాలలకు నివాస పాఠశాలలకు వర్తించరాదు — అని అన్నారు. ఈ బిల్లు తయారు చేసినవారికి అసలు బుర్ర ఉందా లేదా తెలియదు.

శ్రీ బి. వెంకటరామరెడ్డి:—దానిని ఎమెండ్ చేస్తున్నాము.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—దాంట్లో హాజరు గురించి కూడా ఉంది. రెసిడెన్షియల్ స్కూల్సు, అభ్యుదయ పాఠశాలలకు హాజరు గురించి అక్కరలేదా? 11-30 a. m. మంత్రి దానిని డిలీట్ చేశామంటున్నారు కాబట్టి దాని గురించి ఎక్కువ చెప్పదలచుకోలేదు. సామ్యవాద లేక, ప్రజాస్వామిక సమాజమును సాధించ డానికి ఈ విద్యావిధానం ప్రవేశపెట్టాము అన్నారు.

శ్రీ బి. వెంకటరామరెడ్డి:—దీంట్లో సామ్యవాద, లౌకిక అనడానికి బదులు లేక అని అచ్చు పొరపాటు పడ్డది. ఏదైనా పొరపాటు వస్తే ఇంగ్లీషు

తెలుగు రెండూ ఉంటేదాని అర్థం దీని అర్థం వేరుగా ఏది ఉంటే అది పాటించాలి, అచ్చుతప్పులు సభ్యులు పాటించకూడదని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—మంత్రి లౌక్యంగా సమాధానం చెప్పినందువల్ల ఏమౌతుంది? సోషలిజమ్ వస్తుందని ప్రభుత్వం ఘోషిస్తున్నది కాబట్టి అలా ఏమన్నా ఉందేమో అనుకున్నాను. ప్రయివేటు, ట్యుటోరియల్ విద్యాసంస్థలను అదుపులో పెట్టదలచుకున్నాము అన్నారు. బాగానే ఉంది. కాని ప్రభుత్వ పాఠశాలలను అదుపులో పెట్టే వారు ఎవరు? పదేళుగా ఇన్స్పెక్షను జరగని స్కూల్సు ఉన్నాయి. ఇన్స్పెక్షను చేయనివారి మీద ఏమి చర్య తీసుకుంటారు చెప్పలేదు చాలామంది ఉపాధ్యాయులు పాఠశాలలకు వెళ్ళకుండా డైరక్టరు ఆఫీసు చుట్టూ డి.ఇ.ఓ. ఆఫీసుచుట్టూ తిరుగుతూ వారికి కావలసిన చోట్లకు బదిలీలుచేయించుకుంటూ ఉన్నారు. కొందరు 20 ఏళ్లనుంచి రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతూ స్కూల్సుకు వెళనివారు ఉన్నారు. మూడేళ్లు అయిన తరువాత ఒకచోట ఉన్నవారిని నిర్బంధంగా బదిలీచేయాలనే నిబంధన అమలు జరపడానికి చర్య తీసుకోవాలి. స్కూల్సుకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలి. ప్రయివేటు మేనేజమెంట్సుకు అనుమతి ఇచ్చేప్పుడు తగిన సిబ్బందిని పెట్టాలి లేకపోతే రికగ్నిషన్ విత్‌డ్రా చేస్తామంటున్నారు. మీ ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు ఖాళీగా ఉంటే దానికి బాధ్యులు ఎవరు? చాలా ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు లేని పరిస్థితి చూస్తున్నాము.
సింగిల్ టీచర్ స్కూల్సులో కూడా టీచర్సు లేక అనేక సంవత్సరాలుగా మూతపడి ఉన్న స్కూల్సు అనేకం ఉన్నాయి టీచర్స్ లేక కొన్ని క్లోజ్ చేయబడ్డాయి. ఎప్పుడు అడిగినా—ఏదో రిజర్వేషన్సు చూడాలని, డి.ఎస్.సి. మీట్ కాలేదని ఏదో ఒకటి చెపుతున్నారు. అటువంటప్పుడు ప్రయివేటు స్కూల్సులో అలా పెట్టడం ఏమి సబబు? యూనివర్శిటీలు బాగా ఉన్నాయి అంటున్నారు. అసలు ముందు ప్రయిమరీ ఎడ్యుకేషన్‌ను సర్వత్రా వ్యాప్తి చేయడం అవసరం. కావాలంటే యూనివర్శిటీ స్థాయి విద్యను రద్దుచేసి అయినా సరే ముందు అందరికి ప్రాథమిక స్థాయి విద్య ఇవ్వకుండా యూనివర్శిటీలు బాగున్నాయంటే అర్థం ఏమన్నా ఉందా? ఒకప్రక్క ప్రయిమరీ స్కూల్సుకు భవనాలు లేక పూరిగుడిసెలలో పెట్టుకొంటుంటే యూనివర్శిటీలకు గొప్ప గొప్ప భవనాలు ఉన్నాయని సంతోషపడితే సంతృప్తి పడితే ఎంత సిగ్గుచేటుగా ఉంటుంది. ఈ సమగ్ర విద్యాబిల్లులో వాటికి భవనాల విషయంలో ప్రొవిజన్ ఏమీ పెట్టలేదు. నా నియోజకవర్గంలో ఇలా భవనాలులేని స్కూల్లు 192 ఉన్నాయి. వాటిగురించి చాలాసార్లు చెప్పాను కానీ ఏమీ చర్యలేదు. స్వాతంత్ర్యం వచ్చి ౩౪ ఏళ్ళు అయిన తరువాత మన స్కూల్సుకు ఇంకా భవనాలు లేవు. మనకు సిన్సియారిటీ ఉంటే ఇలా చేస్తామా? చాలామంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళడం లేదు ఎందుకు? మీ ప్రభుత్వ పాఠశాలలమీద ప్రజలకు నమ్మకం పోతున్నది. అక్కడ పాఠాలు సరిగ్గా చెప్పరని, ఉపాధ్యాయులు బాధ్యతగా ఉండరని అందరి అభిప్రాయంగా ఉంది. అందుకే నాయకులు తమ పిల్లల్ని పెద్దపెద్ద స్కూల్సుకు క్యాపిటేషన్ ఫీజు కట్టి అయినా సరే పంపుకుంటున్నారు. ట్యుటోరియల్ కాలేజీలు ఎందుకు

పెరుగుతున్నాయి ? ప్రభుత్వ పాఠశాలలు సరిగ్గా లేకపోవడంవల్లనే. బిల్లులో వీటిని చక్కపరచడానికి ఏమీ చర్యలేదు. ఇందిరాగాంధి నియోజకవర్గంలో-మెదక్‌లో పదేళ్ళుగా ఎవరూ పాస్ కాని పాఠశాల ఒకటి ఉందని బాగారెడ్డిగారు చెప్పారు. ఇది గర్వ కారణమా? సిగ్గుచేటు కాదా ? పాఠశాలల్లో చదువులు సరిగ్గా చెప్పుతున్నారా లేదా అని చూసే నాథుడు ఏడి? తెలుగు అకాడమి నిష్ణాతుల చేత తయారు చేయబడి ప్రచురించిన పుస్తకాలలోనే కొల్లలుగా తప్పులు ఉంటే ఇంక పిల్లలు తప్పులు వ్రాయకుండా ఎలా ఉంటారు? అకాడమీలే ఇలా వ్రాస్తే మామూలు ఉపాధ్యాయులు విద్యాబోధన ఎలా జరుపుతారు ? ఇంటర్ మీడియట్ బోర్డులో అన్యాయాల గురించి అడిగితే రెబెల్లో విచారణ జరిపి రిపోర్టు ఇచ్చారు. జరిగింది ఏమిటి? ఈ సంవత్సరం సరిగ్గా జరిగాయా ? హైదరాబాదులో ప్రశ్న పత్రాలు అమ్మలేదా? ఏ పేపరు కావాలన్నా డబ్బుకు దొరుకుతున్నది ఈనాడు పత్రికలలో పోయిన సంవత్సరం అనుభవం దృష్ట్యా ఈ సంవత్సరం ప్రశ్నపత్రాలు ప్రచురించడం లేదని వ్రాశారు. విద్యాసంస్థల ఆవరణల్లో సినిమా హాల్సు కట్టడానికి అనుమతి ఇస్తున్నారు. హైదరాబాదులో ఉన్న భవనాల్లోంచి స్కూల్సును బయటికి పంపివేస్తున్నారు. మనమూ స్వంత భవనాలు కట్టలేము. ప్రయివేటు భవనాలలోంచి ఖాళీ చేయిస్తుంటాము. ప్రయివేటు పాఠశాలలకు అవకాశము ఇవ్వము అన్నారు. అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు అన్నట్లుగా మీ ప్రభుత్వ పాఠశాలల్లో సరిగ్గా చదువులు చెప్పరూ-పోనీ ప్రయివేటు పాఠశాలలకు వెళ్ళి చదువుకుందామంటే వాటికి అనుమతి ఇవ్వరూ. ఇది ఏమైనా తెలివైన పనేనా? మీరు ప్రయివేటు వాటికి అవకాశం ఇవ్వకుండా-మీకు చిత్తశుద్ధి వుంటే-మీ పాఠశాలలలో చదువులు సరిగ్గా చెప్పించండి-రాజకీయాలకు, వత్తిడులకు లొంగకుండా. మళ్ళీ ఒకవైపు ప్రయివేటు స్కూల్సుకు అనుమతి ఇస్తుంటారు. ఇదేమి విధానం? ఈ ద్వంద ధోరణులతో కూడిన విధానాన్ని ఇప్పటికైనా వదులుకని దీనికి ఒక సమగ్రమైన విధానాన్ని అవలంభించాలి. ఉపధ్యాయుల బదిలీల విషయంలో ఒక స్పష్టమైన విధానం బిల్లులో పెడితే బాగుండేది. ఉపధ్యాయులు తమ బదిలీలకోసం డైరక్టరు ఆఫీసు చుట్టూ, డి.ఇ.ఒ. ఆఫీసు చుట్టూ తిరగవలసిన పరిస్థితి రాకూడదు. అతని మీద స్పెసిఫిక్‌గా కంప్లయింట్స్ ఉంటేతప్ప అతన్ని ట్రాన్స్ఫర్ చేయకూడదు-అనే పద్ధతి లేకపోతే న్యాయం చేసినవారం కాదు. దీనికి ఎలా చేయాలో ఆలోచించాలని కోరుతున్నాను. సెకండరీ పాఠశాలలు ప్రతి సంవత్సరం విధిగా ఇన్స్పెక్షను జరిగేలా చూడాలి. అలా ఇన్స్పెక్షను జరగని వాటిమీద చర్య తీసుకునే సెక్షను చట్టంలో పెట్టాలి. డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉంటున్నాయి. 76.8 శాతం మంది పిల్లలు స్కూల్సులో చేరితే-ఇందులో మానివేసినవారి శాతం 5వ తరగతికి వచ్చేప్పటికి 60.2 శాతం, 7వ తరగతికి 72.6 శాతం. హరిజన పిల్లల్లో బడి మానివేసినవారు 77.9 శాతం. దీనినిబట్టి చూస్తే మనం ముందుకు పోతున్నామా వెనక్కుపోవడానికి ప్రయత్నం చేస్తున్నామా ఆలోచించాలి. నిర్బంధ విద్య పెడుతున్నాం అంటే ఎలా ?

నిర్బంధ విద్య అమలుజరపడం కోసం మీరు తీసుకునే చర్యలు బిల్లులో లేవు. దీని గురించి ఆలోచించండి. ప్రత్యామ్నాయంగా మార్గాలు సూచించండి. ఆ విధంగా అమెండుమెంటు తీసుకురమ్మని మంత్రిగారిని కోరుతున్నాను. ఇవి డిపిఐ వారు ఇచ్చిన లెక్కలే నేను తీసుకువచ్చాను. మన లెక్కల ప్రకారంగా చూస్తే —25 ఏళ్ల ఆంధ్రప్రదేశ్ అని చెప్పి 153—155 పేజీలలో ఉంది. మంత్రి గార్లు దానిని తెప్పించుకొని చూడమని కోరుతున్నాను. కేవలం వారు పొర పాట్లు చేయడం అన్నది కాదు. పాఠ్యపుస్తకాలను మనము ఎప్పుడుఇస్తున్నాము సంవత్సరం ఆరంభములో వాటిని తయారు చేసి విద్యార్థులకు ఇవ్వవలసిన బాధ్యత మీమీద ఉన్నప్పుడు ఆ బాధ్యత నిర్వర్తించని అధికారుల పైన ఏ విధంగా చర్య తీసుకుంటాము? హామీలు ఇస్తునే ఉన్నాము. మనము సంవత్సరం మధ్యలో పుస్తకాలు ఇచ్చేది సిలబస్ రిజేటు ఇచ్చేది. మేము ఏమైనా అడిగితే మంత్రిగారు శాసనసభలో అబ్బబ్బ సిలబస్ తగ్గించకూడదని చాలా ఘనంగా ఉపన్యాసము చేస్తారు. పాఠ్యపుస్తకాలు సమయానికి సప్లయి చేయరు.

ఈ మైనారిటీ ఇనిస్టిట్యూషన్స్ గురించి చెప్పారు. మైనారిటి ఇనిస్టిట్యూ షన్స్ మేము పెడుతున్నాము అన్నారు. నా మైనారిటీ ఇనిస్టిట్యూషన్స్ మీదసుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. మైనారిటీ ఇనిస్టిట్యూషన్స్ అంటే ఏమిటి? మైనా రిటీస్ శ్రేయస్సు కోసం, ఈ దేశములో ఉన్న మైనారిటీ వర్గాల శ్రేయస్సు కొరకు మైనారిటీల చేత మైనారిటీల కొరకు నడుపబడే పాఠశాలలు ఏ వైతే ఉన్నాయో వాటిని మైనారిటీస్ ఇనిస్టిట్యూషన్స్ అనాలి. పెద్ద ఫేషన్ అయిపోయింది. ఈ మైనారిటీస్ ముసుగు అడ్డము పెట్టుకొని వారిష్టము వచ్చిన రీతిగాచేర్చుకోవడం ఈ పెర్సంటేజి నియమములు పాటించక పోవడం, మైనారిటీ కాని వ్యక్తులను చేర్చు కోవడం అంతా ఎక్స్‌ప్లోయిటేషన్ కన్సిడరేషన్. ఇది బిజినెస్ కోసం మైనారిటీస్ని ఉపయోగించు కోవడం అనే ప్రయత్నం జరుగుతోంది. దీనికి తప్పనిసరిగా ఎక్కడో అడ్డుకట్టకట్టాలి. మంత్రిగారు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అసక్తత వెలిబుచ్చుతున్నారు. అలా చెప్పలేదని అంటున్నారు. మనము బైట వింటున్న వాదన అది. అవసరం అయితే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి ఈ లాకూ బాను తొలగించ డానికి ప్రయత్నము చేయాలి. మైనారిటీలకు 80శాతం, 90 శాతం పెట్టుకోమనండి. మైనారిటీ మెరిట్ ప్రకారం వారిని సీట్లు ఇచ్చుకోమ నండి. అంతేకాని మిగతా వర్గాలకు సీట్లు అమ్ముకోవడం అనే పద్దతి మిస్‌మే నేజిమెంటు చేయడం కోసం ఒక లైసెన్సు కాకూడదు. మాఇష్టము వచ్చినట్లు పెడతాము, మాకు డైరక్టరు ఆఫ్ హయ్యరు ఎడ్యుకేషన్‌తో ఏమి సంబంధము ఉంది అంటున్నారు. హైదరాబాదులో ఈ మైనారిటీ ఇనిస్టిట్యూషన్స్‌కి మంత్రి అన్నా భయములేదు. ఈ ప్రభుత్వం అన్నా భయము లేదు. ఏమంటే వారితో మాకు ఏమి పని అంటారు. రికగ్నిషన్ మనము ఇస్తున్నాము. మనకు మాత్రం వాటి మీద కంట్రోలు లేదు. ఇది దురదృష్టకరమైన పరిస్థితి. దీనిని మార్చడం కోసం మనము ప్రయత్నము చేయాలి. ఈ విద్యారంగాన్ని గురించి సమగ్రంగా ప్రతి సంవత్సరం సమాచారం అందించేవిధంగా పెద్దఎత్తున చేసుకోవలసిఉంది. యస్.సి.ఇ,

ఆర్.టి. కి స్టేట్ లెవెల్లో ఈ బాధ్యతను స్టాట్యుటరీగా అప్పగించవలసిన అవసరం ఉంది. కనీసం ఇలాంటి దర్శిని ఏర్పాటు చేసుకోకుండా పోవడం ఏదైతే ఉందో ఇది మన విద్యా శాఖ భావ దారిద్ర్యం ఎంతైనా ఉందని స్పష్టంగా తెలుస్తూఉంది అన్నదానిలో మనకు ఏమాత్రమూ అనుమానం లేదు. హైదరాబాదులో ఉండి తల దాచుకొనే వారికి యస్. సి. ఇ. ఆర్. టి ఒక అనాథ శరణాలయములా తయారైంది. ఒక ప్రతిష్ఠాకరమైన కేంద్రములా రూపొందించవలసిన దానిని ఇక్కడ హైదరాబాదులో ఉండదలచుకొన్న వారికి ఇది లూప్ లైనులా తయారైంది. దీనిని గురించి విమర్శించినా లాభంలేదు.

ఎడల్టు ఎడ్యుకేషన్ కేంద్రాలు పెట్టారు. నా నియోజకవర్గములో కూడా పెట్టారు. కేంద్రములో జనతా ప్రభుత్వం ఉండగా ఇది మంచిపద్ధతిఅనే ఉద్దేశముతో అప్పుడు మొరార్జీదేశాయ్ గారు రు. 200 కోట్లతో పెద్ద ఎత్తున ప్రవేశపెట్టారు. కాని జరుగుతున్నది ఏమిటంటే ఈ గ్రామాలలో కమిషన్ ఏజంట్స్ బేస్ మీద ఎడల్టు ఎడ్యుకేషన్ టీచర్స్‌ని నియమిస్తున్నారు. వీటికి రూల్స్, రెగ్యులేషన్స్ ప్రొసీజరు ఏమీ లేదు. ఇదీ జరుగుతున్న విషయం. దీని పైన సూపర్‌విజన్ లేదు. దీనికి డైరక్టరేట్ ఎక్కడ పని చేస్తున్నదో నాకయితే ఎక్కడా కనపడలేదు. What are the results you have achieved? అయినా మేము వ్యతిరేకించడం లేదు. నా నియోజకవర్గములో 300 పాఠశాలలు పెట్టారు. నా నియోజకవర్గంలోని వారు అడిగితే ఈ 300 పాఠశాలల్లో కనీసం 100 మంది చదువుకొని ఉత్తీర్ణులైతే సంతోషిస్తానని చెప్పాను. దీని మీద పెట్టే డబ్బు అంతా స్థానికంగా ఉండే నాయకుల ముఖప్రీతి కోసం, వారు చెప్పిన వారిని వేసుకోవడం, అసలు చదువురాని వారిని టీచర్స్‌గా వేస్తున్నారు. ఏమైనా అంటే హరిజనుడు, గిరిజనుడు అంటారు. హరిజనులు, గిరిజనులలో చదువుకొన్నవారు లేరా? వీటికి స్పష్టమైన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ రూపొందించవలసిన అవసరం ఎంతయినా ఉంది.

నేను మొదటి నుంచి మంత్రిగారు ఈ బిల్లులో ఏదైనా తీసుకొస్తారని అనుకొన్నాను. అదేమిటంటే-ఈ విద్యా రంగములో క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ఉన్న విద్యా సంస్థలను అన్నిటిని ఒకే పరిధి క్రింద, ఒకే త్రాటి క్రిందకు తీసుకువచ్చే పరిస్థితి కనీసం ఈ బిల్లులో కల్పిస్తారని అనుకున్నాను. 1974లో అనుకుంటాను. నేను స్టూడెంటు లీడరుగా ఆంధ్ర యూనివర్శిటీలో యూనియన్ చైర్మనుగా ఉన్నప్పుడు ఈ కాంప్రహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు డ్రాఫ్టు కమిటీలో మెంబరుగా వేస్తే స్పష్టమైన రికమండేషను చేయడం జరిగింది. ఆ రోజు చేసిన రికమండేషను దీనిలో కనపడడం లేదు. మంత్రులు మారారు, ముఖ్యమంత్రులు మారారు. పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యాజమాన్యం క్రింద పని చేసే ఈ పాఠశాలల నన్నిటిని ఒక స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కార్పొరేషను లాగ అవసరమైతే అటానమస్ బాడీలాగ పెట్టండి. Everybody is saying that it should be above politics.

రాజకీయాలకు అతీతముగా ఎడ్యుకేషను ఉంచాలని అంటారు. ఈ చదువు స్త్రీకి అనేకమంది భర్తలు. మొదటి భర్త బి.డి.వో. ఆయన ఇష్టము వచ్చినప్పుడు ట్రాన్స్‌ఫర్స్ చేస్తూ ఉంటాడు. టీచర్స్‌ని ఒకోసారి సంవత్సరములో రెండు సార్లు మారుస్తూ ఉంటారు. దాని వల్ల పిల్ల కాయలకు చదువు సున్న. ఆ తరువాత భర్త జిల్లా పరిషత్ సెక్రటరీ గారో, ఆ చైర్మన్‌గారో తరువాత భర్త డైరక్టరు ఆఫ్ స్కూలు ఎడ్యుకేషను, తరువాత విద్యాశాఖ సెక్రటరీ, ఆ తరువాత విద్యాశాఖమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులు ముఖ్యమంత్రులు మారినప్పుడుడల్లా ఎడ్యుకేషను సిస్టం మారుతూ ఉంది. ఒకాయన వచ్చి అసలు పరీక్షలే లేవు పొమ్మన్నాడు. వారు విద్యాశాఖా మాత్యులు దగ్గర వారు. మాజీ ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారి హయాములో మీకు పరీక్షలే లేవు పొండిరా అన్నారు. అబ్బ సేహబాష్ అని చప్పట్లు కొట్టారు జనమంతా. ఇప్పుడు పరిస్థితి చూస్తూనే ఉన్నాము. మరల డిటెన్షన్ పద్ధతి తప్పనిసరిగా ప్రవేశపెట్టాలనే పరిస్థితికి అది తీసుకువచ్చింది. అందుకని మీరు మరల చర్చించి అయినా సరే ఈ పంచాయతీరాజ్ శాఖ క్రింద ఉన్న విద్యా సంస్థలను, మున్సిపాలిటీల క్రింద ఉన్న విద్యా సంస్థలను, ఎడ్యుకేషను డిపార్టుమెంటు క్రింద ఉన్న వాటి నన్నిటిని ఒకే పరిధి క్రిందకు తీసుకురావాలి, అవసరమైతే ఒక కార్పొరేషను పెట్టాలి. అందుకోసం ప్రయత్నంచేసి ఈ బిల్లును అమెండుమెంటు తీసుకురావాలి. అది చేయని నాడు ఇది అంతా వేస్టు. మనము చూస్తూనే ఉన్నాము, ఒకరి మీద ఒకరు నింద వేసుకోవడం ఇది పంచాయతీ సమితిదని, ఇది జిల్లా పరిషత్తుదని, ఇది మున్సిపాలిటీదని మేము ఏమీ చేయడానికి వీలులేదనే పరిస్థితి రాకూడదు. చదువు చెప్పే విధానములో రాజకీయ జోక్యం లేకుండా, దైనందిన జోక్యము లేకుండా ఉండాలి అంటే వీటి అన్నిటి కోసము స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. సర్వీసెస్, నియామకాలు, రూల్స్ అండ్ రెగ్యులేషన్సు రూపొందించుకో వచ్చు, తద్వారా ఎడ్యుకేషను సిస్టమును డెవలప్ చేసుకోవచ్చు, తప్పితే ఈ మూడు విభాగాల క్రింద ఉన్నంత కాలం విద్య ఈ మూడు విభాగాల క్రింద పడిపోయి నలిగిపోతూ ఉంటుంది.

డొనేషన్సు ఆపుతున్నామని మంత్రిగారు ఈ బిల్లులో చెప్పారు. ఏ విధంగా నిలుపుదల చేస్తున్నారో మంత్రిగారు చెపుతారా? కొద్దిగా ఆలస్యమైనా కూడా నేను చదివాను. దీనిలో డిపార్టుమెంటు డొనేషన్స్‌ను ఏ విధంగా బాన్ చేయబోతున్నది ఎక్కడా లేదు. What is the instrument?

మీరు ఈ డొనేషన్సు తీసుకునే వారిపైన తీసుకునే చర్య ఏమిటి? డొనేషన్సు తీసుకునే వారు చెప్పి తీసుకుంటారా? దానికి డొనేషను అని పేరు ఉండదు. దీనిని కూడా అరికట్టే మార్గం దీనిలో వస్తుందని ఆశించాము. ప్రైవేటు మేనేజిమెంటు వారు దీనిని వ్యతిరేకించడానికి ఇది ఒక కారణం. వారికి వచ్చే డబ్బు ఈ బిల్లు వల్ల రానివ్వకుండా చేస్తారేమోనని మీరు డబ్బు మాత్రం వసూలు చేసుకో వచ్చు అంటే వారు మాత్రం దీనికి ఎందుకు వ్యతిరేకిస్తారు? అందుకని సులభంగా వెంకట్రామరెడ్డిగారి కేబినెట్లో అనుమతి దొరికినట్లు ఉంది. ఇది ఏమీ పెద్ద హారమ్

ఫుల్ గా లేదు, బిల్లు పెట్టుకోనివ్వండి, అపోజిషను వారు కాంప్రెహెన్సివ్ బిల్లు, కాంప్రహెన్సివ్ బిల్లు అంటున్నారు. వారి కన్నీళ్లైనా తుడవవచ్చు అని పెట్టి ఉంటారు. డొనేషను పేరుతో డొనేషను తీసుకుంటేనే శిక్ష. దీనికి ప్రత్యామ్నాయంగా డొనేషన్సు అపాలి అంటే జిల్లా స్థాయిలో డి.ఇ.వో. ఇతర ఎడ్యుకేషను ఆఫీసర్సును సెంటర్ ఆఫ్ ఆక్టివిటీ క్రింద పెట్టి అప్లికేషన్సు ఆయనకు పోయేలా చూడండి. ఆయనను అన్ని విద్యా సంస్థలని స్క్రూటినైజు చేసి మెరిట్ లిస్టు ప్రకటించి ఏ స్కూలుని ఆ స్కూలుకి పంపించమనండి Then the entire problem can be solved easily.

మీరు ఈ విధంగా అఫీషియల్ అమెండుమెంటు తీసుకరండి. స్కూల్సుని ఇప్పుడు మాత్రము డొనేషన్సు తీసుకొని సీట్సు ఇమ్మని ఎక్కడయినా రూల్స్‌లో ఉందా, ఈ ఆక్టు పని లేదు. ఇప్పుడు ఉన్న ఆక్టులో డొనేషన్స్ తీసుకొని స్కూల్సు పెట్టవచ్చు, కళాశాలలు పెట్టవచ్చు. సీట్సు డొనేషను బేసిస్ మీద అనే విషయం ఎక్కడా చట్టములో లేదు. కాని అది జరుగుతూ ఉంది. దీనిని నివారించాలి అంటే ఉత్తమమైన మార్గం డి.ఇ.వో.స్.ను, గెజిటెడ్ ఇనస్పెక్టర్స్ అఫ్ స్కూల్స్‌ను అప్లికేషన్సు తీసుకొనేలా చేయాలి. వాటిని అన్నిటిని ఒక సెంటర్ ఆఫ్ పూల్ గా చేసి మెరిట్ లిస్టులు తయారు చేసి ఏ స్కూల్సుని ఆ స్కూల్సుకి పంపించాలి. ఇది మనము యూనివర్శిటీలలో చూస్తున్నాము. కాబట్టి అలా పెట్టండి. వీటికి సలహా సంఘాలు, పర్యవేక్షక సంఘాలు స్థానికంగా ఉన్న వారి తోటి, శాసన సభ్యులు, పిల్లలు, పిల్లల తల్లిదండ్రుల తోటి వేసి సూపర్ విజన్ చేస్తే కొంతవరకు ఈ డొనేషన్స్‌ను అరికట్టె మార్గం ఉంటుంది. తప్పితే మేము 87 వ సెక్షనులో పెట్టామంటే దాని వల్ల ఈ డొనేషన్సు ఆగిపోతాయని నేను అనుకోవడం లేదు. సంవత్సరం పొడవునా చదువు చెప్పడం సంవత్సరం ఆఖరున పరీక్షలు నిర్వహించే ఈ పద్ధతి మారాలని ఈ పరీక్షల సంస్కరణలను సూచించే వారు పైనుంచి క్రింది వరకూ చెపుతూనే ఉన్నారు. At every stage there must be some examination. అలా పెట్టి కంటిన్యూస్ గా విద్యార్థులు చదువుమీద దృష్టిని కేంద్రీకరించే విధంగా చేయాలి. కేవలం అన్యువల్ ఎగ్జామినేషన్స్ అవుతున్న సమయంలో అయన గుర్తుపెట్టుకొని, ఆయన ఇంపార్టెంటు అనుకున్న 10 క్వశ్చన్సులో కనీసం 5 క్వశ్చన్స్ చదువుకొనిపోయి వాటిలో 31/2 ప్రశ్నలకు సమాధానాలు వ్రాస్తే 30 మార్కులు వస్తే పాసు అవుతాననే పద్ధతి ఏదైతే ఉందో అది మారాలని మనం కోరుతున్నాం. అందులోమీరు ఏవిధమైన పరీక్షా సంస్కరణలు తీసుకు వచ్చారో నాకు అర్థం కావడంలేదు. దీనిమీద వైస్ ఛాన్సలర్స్ కాన్ఫరెన్సులు జరిగాయి, చాలా కమిషన్సు రిపోర్ట్సు ఇచ్చి ఉన్నాయి, కాని ఈనాటికి మనం పాత పద్ధతిలోనే పోతున్నాం. సెమిస్టర్ సిస్టం అనండి. ఏ సిస్టం అయినా అనండి కాని సంవత్సరం పొడవునా విద్యార్థులను ఎసెస్ చేసే పద్ధతిని క్రింది స్థాయినుంచి పై స్థాయివరకు కూడా తిరిగి ప్రవేశపెట్టవలసిన అవసరం ఎంతో ఉంది. ఈ బడులు ఏవైతే ఉన్నామో అవి కేవలం అక్షరాలు నేర్పించే కేంద్రాలుగా కాకుండా సమాజ వికాస కేంద్రాలుగా ఉండాలి. స్కూలునుంచి

బయటకు వచ్చిన తరువాత విద్యార్థులు మంచి పౌరులుగా బ్రతకడానికి వాళ్ళకు కావలసిన తెలివితేటలనూ, విజ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా ఈ స్కూల్సు తయారుకావలసిన అవసరం ఎంతో ఉంది. వాళ్లు సమాజంలోకి వెళ్ళి జరుగుతున్న కార్యక్రమాలను మానే పద్ధతిని, సోషల్ సర్వీస్ చేసే పద్ధతిని కూడా ప్రవేశపెట్టవలసిన అవసరం ఉంది. ఈవేళ్ళ ఎన్.ఎస్.ఎస్. అనేది వాళ్ళకు కంపల్సరీగా పెట్టలేదు, నేను సూచించేది ఏమిటంటే మీరు మార్పులు తీసుకువచ్చి ఎన్.ఎస్.ఎస్. ను కంపల్సరీ చేయండి ఎన్.సి.సి.ని కంపల్సరీ చేయండి. వీటికి కొన్ని మార్కులు పెట్టండి. ఈ మార్కులను కూడా పరిగణనలోకి తీసుకొనేట్లు చేస్తే అప్పుడు తప్పనిసరిగా వాళ్ళకు శ్రద్ధ పెరుగుతున్నది ఆ విధంగా సమాజం యొక్క పరిస్థితి ఏమిటో విద్యార్థులు కొంతవరకైనా తెలుసుకొనే అవకాశం ఉంటుంది. సమాజ పరిస్థితిని ప్రతిబింబించే భవిష్యత్ పౌరులుగా వాళ్లు తయారయ్యే పరిస్థితి ఉంటుంది. ఫ్రాన్స్‌లోనూ, మెక్సికోలోనూ విద్యార్థులు సమాజంలోకి వెళ్ళి సోషల్ సర్వీస్ చేసే పద్ధతి ఉంది. కాబట్టి మన ప్రణాళికలో కూడా ఆ విధమైన అంశాలను చేర్చవలసిన అవసరం ఎంతో వుంది. మన రాష్ట్రంలో 14 సంవత్సరాల లోపు వయసు గలిగిన పిల్లలు ఎంతమంది ఉన్నారు, వారిలో బడికి వెళ్ళేవారు ఎంతమంది, బడికి వెళ్ళని వాళ్లు ఎంతమంది అనే వివరాలను తెలుసుకోవడానికి సర్వే చేయవలసిన అవసరం కూడా ఎంతో ఉంది. ఆ విధంగా సర్వే చేసి బడికి వెళ్ళని వాళ్ళను బడికి వెళ్ళేటట్లుగా మనం అన్నివైపులనుంచి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇది ప్రభుత్వ బాధ్యత అనికూడా నేను అనుకోవడం లేదు ఇది మొత్తం సమాజం యొక్క బాధ్యత, తల్లిదండ్రులు, రాజకీయనాయకులు, శాసన సభలోని అన్ని పార్టీలవారు దీనిని గుర్తించవలసిన అవసరం ఎంతో ఉందనే విషయం కూడా మనందరికీ తెలుసు. అవసరమైతే ఉన్నత విద్యపై కొన్ని ఆంక్షలు విధించి అయినాసరే ఈ ప్రాథమికవిద్యను విస్తరింపజేయవలసిన అవసరం ఉందని మొట్టమొదటినుంచి కూడా చెబుతున్నాను. మనం ప్రాథమిక విద్యను పెంపొందించడంకోసం ప్రయత్నం చేయాలి. అయితే ఈ హాయ్యర్ ఎడ్యుకేషనులో ఉండే స్కాలర్ షిప్పును కేవలం ఆర్థిక ప్రాతిపదికపై, మెరిటు ప్రాతిపదికపై మాత్రం ఇవ్వాలని, అలాంటి ఎమెండ్‌మెంటును తీసుకవస్తే మంచిదని సూచిస్తున్నాను. ఎందుకంటే పై స్థాయికి వెళ్ళినతరువాత ఇంకా వారికి విజ్ఞానం లేదని, బ్లాక్‌వర్డు అనే ప్రశ్నే ఉత్పన్నం కాకూడదు.

(కోరంబెల్)

అధ్యక్షా, ఇక జూనియర్ కాలేజీ చదువు అంటే ఇంటర్మీడియటు లెవల్లో చదవు అయిన తరువాత ప్రతి స్టుడెంటు కూడా కంపల్సరీగా రెండు సంవత్సరాలు సోషల్ సర్వీసు చేయాలనే చట్టబద్ధమైన నిబంధన పెట్టవలసిన అవసరం ఎంతో ఉంది. మన జనాభా విపరీతంగా పెరిగిపోతోంది. అటువంటప్పుడు ఏ ప్రభుత్వం ఉన్నా, ఈ ప్రభుత్వమే కాదు మా ప్రభుత్వం వచ్చినా ఈ జనాభా పరిస్థితి ఈ విధంగా ఉన్నప్పుడు అందరికీ ఉద్యోగాలు దొరుకుతాయనే నమ్మకమైతే కనపడడంలేదు. దీనిని వివిధ స్థాయిలలో మీరి శక్తియుక్తులను ఉపయోగించుకొనడానికి మనం

ప్రయత్నాలు మొదలుపెట్టాలి. అందువల్ల విద్యార్థులు ఇంటర్మీడియటును పూర్తి చేయగానే 2 సంవత్సరాల పాటు వారు తప్పనిసరిగా సోషల్ సర్వీస్ చేసే విధంగా మనం వివిధ స్కీములను ఫార్ములేటు చేయవలసిన అవసరం ఎంతో వుంది. దానిని మనం స్టాట్యుటరీగా చేయాలి. అదేవిధంగా స్కూల్స్‌లో కూడా కంపల్సరీగా ప్రతిరోజూ ఒక గంటపాటు డ్రిల్ ప్రవేశపెట్టాలి. ఆ డ్రిల్లులో పాల్గొంటేనే విద్యార్థులకు అటెండెన్సు వేయాలి, లేకపోతే అటెండెన్స్ ఇవ్వకుండా వాళ్ళను పరీక్షలకు కూర్చోవడానికి అనర్హులను చేసే పద్ధతిని మనం ప్రవేశపెట్టకపోతే వారు ఆరోగ్యవంతులుగా తయారు కావడానికి, మనోవికాసం పొందడానికి అవకాశం వుండదు. అందువల్ల అది అవసరం. ఎందువల్లనంటే ఇప్పటి పిల్లకాయలు ఎట్లా తయారవుతున్నారో మనం చూస్తూనే ఉన్నాం. బెల్ బాటమ్స్ పాంట్సు తొడుక్కొని, లూజ్ చొక్కాలు వేసుకొని, జుట్లు పెంచుకొని హిప్పీల్లా రోడ్లమీద తిరుగుతున్నారు. ఆయన ఏదో చదువుతున్నాడు కదా అని పాపం వాళ్ళనాయన ఇంటినుంచి డబ్బు పంపిస్తాడు. ఈయనేమో 3 సంవత్సరాల కోర్సును 5 సంవత్సరాలు చదువుతాడు. అది పూర్తి అయిన తరువాత ఆయనకు ఉద్యోగం రాదు ఊరికి పోతే లుంగీ కట్టుకొని పొలంలోకి వెళ్ళి పని చేయలేడు. రచ్చబండకాడ గమ్మున కూర్చుంటే రకరకాల ఆలోచనలు వస్తాయి. షోకు పోవాలంటే పది రూపాయలు కావాలి, నాయన్ను అడిగితే ఇవ్వడు. ఇక గమ్మున ఉంటే బాగుండదని ఏమి చేస్తారో మనం చూస్తునే ఉన్నాం. కట్నమైనా వస్తుందని ఏదో పై కోర్సుకు పంపిస్తారు. పై కోర్సు చదివిన తరువాత వాడు ఇక పనిచేయడు కాబట్టి తక్షణం పెళ్ళి చేయాలని పెళ్ళి చేస్తారు. పెళ్ళి కాగానే పిల్లకాయలు పుడతారు, ఉన్న పరిస్థితి మనకు తెలిసిందే. ఇక పిల్లకాయలు పుట్టిన తరువాత ఈయన సినిమాచూడాలంటే డబ్బులు కావాలి, ఈయనభార్యకు స్నో కావాలంటె డబ్బులుకావాలి, పిల్లకాయలకు ఏమైనా కావాలంటె డబ్బులు కావాలి డబ్బులు నాయనను అడిగితే ఆయన పోయి అత్తగారిని అడగమంటాడు. అత్తగారి దగ్గరకు పోతే అమ్మగారిని అడగమంటారు. ఇక ఇంటిలో శాంతి కరువవుతుంది. ఇదొక విశేషన్ సర్కిల్‌లా తయారైంది. ఇది మనం చూస్తూనే ఉన్నాం. ప్రతి ఒక్కడూ హయ్యర్ ఎడ్యుకేషన్ చదువుకోవడం, నాకు ఉద్యోగం కావాలనడం

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—దీనికి వెంకట్రామరెడ్డిగారు ఏం చేస్తారు?

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—సిస్టంను మార్పు చేయాలంటున్నాను. వెంకట్రామరెడ్డిగారిని ఏమీ చేయమనడం లేదు. ఇకపోతే ట్యుటోరియల్ ఇనిస్టిట్యూషన్స్ ఈ విధంగా జరుగుతున్నాయంటే వాటిని ఏదో చట్టబద్ధం చేస్తామని అంటున్నారు. ఇది మన అసమర్థతకు చిహ్నం అని నేను అనుకొంటున్నాను. ఎందువల్లనంటే పాఠశాలలో చెప్పే చదువు సక్రమంగా లేకపోవడం వల్లనే వీరికి ఇచ్చే శిక్షణ సరిగా లేకపోవడం వల్లనే ఈ ట్యుటోరియల్స్. సెమినార్స్ సెమిస్టర్స్ లాంటి సిస్టమ్స్ అన్నీ కూడా కరిక్యులమ్‌లో లేకపోవడం వల్లనే విద్యార్థులంతా బయట ట్యుటోరియల్ ఇనిస్టిట్యూషన్స్‌లో చదువుకొంటున్నారు. అందువల్ల ప్రభుత్వపాఠశాలలో ట్యుటోరియల్ క్లాసెస్, సెమినార్స్, సెమిస్టర్స

ఇంటర్నల్ ఎసెస్‌మెంట్, రెగ్యులర్ ఇనిస్పెక్షన్ మొదలైన వాటిని ప్రవేశ పెట్టవలసిన అవసరం ఉంది. ఈ విద్యారంగంలో వున్న అన్ని స్థాయిలోనూ, చదువును, అంటే మునిసిపల్ స్కూల్స్‌లోనూ, సమితి స్కూల్సులోనూ, ప్రభుత్వం స్కూల్సులోనూ, ప్రైవేటు విద్యా సంస్థలోనూ ఒకే ప్లాటి మీదకు తీసుకురావడానికి మంత్రిగారు ఆలోచించాలి. ఆ విధమైన ఎమెండ్‌మెంటును మనం తీసుకురావాలని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. వెంకటరామరెడ్డి.—అధ్యక్షా, గత నాలుగు రోజులుగా దాదాపు 30 మంది గౌరవ సభ్యులు ఈ బిల్లుపైన వారికుండే శ్రద్ధతో బాగా ఆలోచించి మాట్లాడి అనేకరకాలైన సలహాలు ఇచ్చారు. తమరు వారందరికి కూడా తగినంత సమయం ఇచ్చినందుకూ, ఇంత విపులంగా చర్చ జరిగినందుకు కూడా నాకు సంతోషంగా ఉంది. అయితే గౌరవ సభ్యులు వారికి విద్యారంగం పైన, విద్యావ్యాప్తి పైన ఈనాడు ఉన్నటువంటి విద్యా విధానంపైన ఉండేటటువంటి ప్రత్యేకమైనటువంటి అభిమానం అనండి, శ్రద్ధ అనండి, అందుమూలంగా అయి ఉండవచ్చు బహుశా కొంత మంది లేక చాలా మంది కూడా ఈ బిల్లులో ఉండే టటువంటి అంశాల గురించే కాకుండా—వారు బిల్లుపై కాకుండా డిమాండుపై మాట్లాడుతున్నట్లు మాట్లాడుతున్నారని మీరు అప్పుడప్పుడు అంటున్నప్పటికీ—విద్యా విధానం బాగుపడాలని ఆకాంక్షను వ్యక్తపరచే విధంగా అవసరం కాకపోయినా, ప్రస్తుతం కాకపోయినా కొన్ని సూచనలు చేసారు. అందుకుకూడా ఇందులో పాల్గొన్న వారందరికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, గౌరవసభ్యులు అనేకమంది యిచ్చిన సూచనలలో నేటి విద్యా విధానంలో ఉండే పరిస్థితులను బాగుపరచే దానికి తగినంత సవరణలు, తగినన్ని పరిష్కార మార్గాలు బిల్లులో పొందుపరచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి నేను ఒక మనవి చేస్తున్నాను. న్యాయశాస్త్ర బద్ధంగా, న్యాయ చట్టాన్ని రూపొందించేటప్పుడు న్యాయ శాస్త్రంతో చట్టంలో యిమిడేటటువంటి చట్టాన్ని రూపొందించాలి కాబట్టి మన ధ్యేయం ఏదైతే వున్నదో, సమాజానికి ఏ ధ్యేయం అయితే వున్నదో, జాతి మనుగడ ఏదైతే వున్నదో దానిని ప్రియాంబుల్‌లో చెప్పుకొన్న తరువాత దానిని సాధించడం కోసం, ఆ లక్ష్యాన్ని చేరే దాని కోసం ఎలా ముందుకు సాగిపోవాలి అనే దానికి కొన్ని పద్ధతులు, కొన్ని ఆచరణీయమైన మార్గాలు, ఒక వేళ ఆచరణ చేయకపోయినా, అనుసరించకపోయినా యివ్వవలసినటువంటి అంశాలు, అవి సక్రమంగా ఒనగూడేదానికి మనం నిర్దేశించవలసిన మౌలిక సూత్రాలు చట్టంలో రూపొందించగలుగుతాము గాని వాటిని అమలు చేసేటటువంటి వివరణలతో గూడిన నిర్దేశనలు అన్ని చట్టంలో క్లాజువారీగా పొందుపరచడం అనేది భావ్యం కాదు, సుకరం కాదు, సబబుకాదు అనే విషయం తమరు గౌరవ సభ్యులు, అందరూ అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. చట్టం ఏ స్వరూపంలో ఉండాలో గతంలో అనేక మంది విజ్ఞులు, విద్యా విషయంలో

12-30p.m. (మిస్టర్ స్పీకర్ యిన్ ది చైర్)

నిష్ణాతులు, ఈ విషయంలో శ్రద్ధ ఉండే పెద్దలు, పిన్నలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు వారి ప్రతినిధులు, ఉపాధ్యాయుల ప్రతినిధులు, జాయింటు సెలక్టు కమిటీలో అనేక వారాలు ఈ విషయాలు చర్చ చేసి, అంతకు ముందు ఎం. వి. రాజగోపాల్ కమిటీ యిచ్చిన నివేదికను కూడ పర్యావలోకం చేసి ఈనాడు ఉండేటటు వంటి పరిస్థితులకు అనుకూలంగా ఉండే పద్ధతులలో సోషల్లి రిలవెంట్ గా ఉండే పద్ధతిన యిప్పుడు ఉండే పరిస్థితిని బాగుపరచడానికి ఏ చర్యలు తీసుకో వలసి ఉన్నదో దానికి అనుగుణంగా ఉండే పద్ధతిన ఈ బిల్లును రూపొందించడం జరిగిందనే మాట మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు అనేక మంది మన జాతి యొక్క లక్ష్యాన్ని మనస్సులో పెట్టుకొని, ఏ రకంగా సమసమాజ స్థాపన కోసం ముందుకు సాగిపోవాలి అనుకుంటోందో, లౌకిక ప్రజాస్వామిక రాజ్యాన్ని నెలకొ ల్పాలని, ఈ దేశంలో తరతమ భేదాలు లేకుండా ప్రజలు జీవించడం కోసం మనం ఎలాంటి సోషలిస్ట్ సొసైటీని ఎస్టాబ్లిష్ చేయాలని అనుకుంటున్నామో దానికి అనుగుణంగా ఈ బిల్లును ఆబ్జక్ట్సు సక్రమంగా పొందుపరచి రూపొందించ వలసి ఉన్నదనే మాట పెద్దలు కొంత మంది వెలిబుచ్చి ఉన్నారు. ఈ విషయాన్ని పూర్తిగా సాకర్యంగా విశదంగా ఈ బిల్లు యొక్క ధ్యేయంలో రూపొందించ బడిందనే మాట తమరికి మనవి చేస్తున్నాను. ఈ ప్రియాంబుల్ లో క్లియర్ గా వున్నది. "It shall be an instrument for establishing and strengthening, consistent with the National Policy, a Socialist, Secular and Democratic Society and also for promoting National integration and firmly link it at all levels with science and technology and inculcate moral, social and human values and promote respect for manual labour and a sense of patriotism and discipline in the children". అని చెప్పిన దానిలో స్థూలంగా, వివరంగా, సబబుగా కూడ మన దేశంలో మన జాతి యొక్క లక్ష్యాలు అన్నిటిని పొందుపరచి, అవి సాధించడం కోసం ఏమి చేయనున్నామో, ఏమి చేయాలో ఏ రకమైన దిశలో నడవాలి....

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—బిల్లులో మాత్రం లేవు. వారి ఉప న్యాసం మాత్రం స్వీట్ గా ఉన్నది.

శ్రీ బి. వెంకటరామ్ రెడ్డి :— ఉపన్యాసం స్వీట్ గా ఉంటే నేరం అయితే శిక్ష ఏమి యిస్తారో వారినే చెప్పమనండి. ఇంగ్లీషులో ఉన్నది చదివి వివిపించాను. తెలుగులో తర్జుమాలో పొరపాటు ఉంటే దిద్ది చెప్పాను. ఇప్పుడే అచ్చు చేయాలంటే నా చేత కాదు. అచ్చు వేసేటప్పుడు ఏదైనా పొరపాటు చెపితే దిద్ది వేస్తాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—వారి ఉపన్యాసం స్వీట్ గా వున్నది. బిల్లు ప్రొవిజన్స్ లో వాటికి స్థానం లేదు.

మిస్టర్ స్పీకర్:— ఒక విషయం వున్నది, ఎవరి మనస్సులో ఏది అను కుంటే అ విధంగా కనబడుతుంది.

Sri. B. Venkatarama Reddy:--Thank you very much for the generous view. నిజమే. కొంతమందికి దేవతగా కనబడేది కొంతమందికి దెయ్యంలాగా కనబడుతుంది. వారు మాట్లాడుతూ ఎన్ని విమర్శలు చేసినాను మధ్యలో లేచి మాట్లాడలేదు. బహుశః గౌరవసభ్యులు అదే పాటిస్తారు అనుకుంటాను. ప్రైమరి ఎడ్యుకేషన్ యొక్క లక్ష్యాలను వివరించేటప్పుడు గాని-లేదా సెకండరి ఎడ్యుకేషన్‌కు సంబంధించిన లక్ష్యాలు వివరించేటప్పుడుగాని యిందులో లేదని వారు అంటున్నారు. చాప్టర్ 3 లో "at the stage of primary education, the children completing the age of 6 years but not completing the age of 14 years shall be imparted education and the curriculum and instruction of education shall be such as may be specified by the competent authority so as to achieve among others the following specified objectives, viz.,- irrilapsabe literacy in the mother tongue including skills of articulation; basic numaracy skills and necessary knowledge of child's physical and social environment. The main objective of secondary education shall be impart such general education as may be prescribed to each pupil so as to make him fit either for higher academic studies or for job-oriented vocational courses by the time he completes his secoondary education. The general education so imparted shall among others include-the development of linguistic skills and literary appreciation in the mother tongue or regional language, as the case may be; the attainment of presicribed standards of proficiency, in Hindi and English and the acquisition of requisite knowledge in Mathematics--etc. నిన్న మాట్లాడుతూ శ్రీ భద్రేశ్వరరావుగారు అగ్రికల్చర్ పై కూడ ఒక సూచన చేశారు. అది నేను ఎమెండ్‌మెంట్ రూపంలో యింక్లూడ్ చేయాలి అనుకొన్నాను

The study of social science with special reference to history, geography and civics so as to achieve the minimum necessary knowledge by the pupil in regard to his State, country and the world ; the introduction of work-experience as an integral part of the curriculum : ఇక్కడ సోషల్లీ యూస్‌ఫుల్ ప్రొడక్టివ్ వర్క్ అనేది యాడ్ చేయాలని అనుకొన్నాము. Then, the training in sports, games and othoer physical exercise and other arts- వెంకయ్యనాయుడుగారు ఉపన్యసిస్తూ ఆ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. ఈవిధంగా అనేక రకాలుగా ఏ చేంజ్ కోసం అయితే ఈ లక్ష్యాన్ని పెట్టుకొని యాక్టు చేశామో దానికి తగిన పద్ధతిన ప్రైమరి ఎడ్యుకేషన్, సెకండరి ఎడ్యుకేషన్, జనరల్ ఎడ్యుకేషన్, అన్ని రంగాలలో కూడ ఆ రకమైన పద్ధతులలో నడిచేదానికి, వివరణాత్మకంగా ఒక పద్ధతిన నడిచే దానికి తగిన మౌలిక సూత్రాలను యిందులో పొందుపరచడం జరిగిందని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు చెప్పిన సూచనలను మనస్సులో పెట్టుకొని యిందులో యింకా ఏమైనా యిన్‌క్లూడ్ చేయవలసి ఉంటే కూడ మన లక్ష్యాన్ని చేరే దానికి సరైన పద్ధతిని రూపొందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. డొనేషన్స్

విషయం మాట్లాడుతూ కొంతమంది గౌరవసభ్యులు ప్రైవేట్ యిన్‌స్టిట్యూషన్స్ ఎట్లా వడితే అట్లా మష్రూమ్ గ్రోత్ ఏర్పడుతూ వున్నది. డొనేషన్స్ యివ్వడం అనేది ఎక్కువ అయింది, విద్య వ్యాపారంగా మారింది అనే మాట మనవి చేస్తున్నారు. ఈనాడు ఎవరైనా చదువుకొనే ఆకాంక్ష ఉండేటటువంటి విద్యార్థి, ఒక వేళ బీదవాడు అయితే అతనికి ప్రజ్ఞా ప్రాభవాలు ఉన్నప్పటికి కూడ అతను చదువుకోవాలనే ఆసక్తి ఉన్నా కూడ డొనేషన్ యివ్వలేని పరిస్థితులలో ఉండి గవర్నమెంట్ ఎడ్యుకేషన్ యిన్‌స్టిట్యూషన్‌లో ఎడ్మిషన్ రాక, ఏ కారణంగానైనా ప్రైవేటు యిన్‌స్టిట్యూషన్‌కు పోవలసి వస్తే కేవలం ఎడ్మిషన్‌కు డొనేషన్స్ తీసుకొనే దుర్భరమైన పరిస్థితి మంచిది కాదు అనే మాట అందరూ అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. ఒక వేళ ఎవరైన కలెక్ట్ చేస్తే దానిని మీరెట్లా కంట్రోల్ చేస్తారని వెంకయ్యనాయుడుగారు అడిగారు. దయచేసి ఒకసారి 45 (2) చూడవలసిందిగా కోరుతున్నాను. Clause 45 (2) says that no money shall be collected at the time of admission by any educational institutions a condition precdent to such admission by except towards the prescribed fees. Where any institution is found to be collecting such money, every person who at the time of such collciion was in charge of, and was responsible to the institution for the management of the institution shall, on conviction, be punished with imprisonment for a term which may extend to six months or with fine which may extent to one thousand rupees or both. On such conviction, the institution shall refund the money so collected to party from whom it was collected.

Sri P. Sundarayya:—But there is a provision to say that Government may exempt any educational institution from the operation of all or any of provisions of the Act.

Sri B. Venkataram Reddy :—That is a general exemption we give in any Act-which we shall not exercise unless it is so warranted డొనేషన్ కలెక్ట్ చెయ్యడం తప్పు అని మెయిన్ క్లాజులో చెప్పాము. అందువలన, దానిని దీనికి అమోదించకూడదు. సుందరయ్య గారు తమ ఉపన్యాసంలో చెప్పిన సూచనకు యిది అనువుగా ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—డొనేషన్ వసూలు చేస్తే పనిష్‌మెంటు ప్రిస్క్రైబ్ చేశారు. కాని, వారు డొనేషన్ పేర వసూలు చెయ్యరు. కంపల్సరిగా సీటు యివ్వాలన్నప్పుడు దానిని వారు ఫుల్‌ఫిల్ చేస్తే పనిష్‌మెంటు అంటే అర్థమేమిటి?

Sri B. Venkataram Reddy :— It will have an equally salutary effect. There it will be taken care of. గతంలో కూడ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. వెంకయ్యనాయుడుగారు, ఇతర సభ్యులు ఇచ్చిన సూచనలన్నీ

దృష్టిలో పెట్టుకొని ల్సు పటిష్టంగా చెయ్యడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఎడ్మిషన్సు టైములో మార్క్సు నోటిఫై చెయ్యాలని కూడ నిర్దేశించడం జరిగింది. 80 పర్సెంట్ కాలేజస్‌లో యిది అమలుజరిపిపారు కూడా. ఇవన్నీ డి. ఇ. ఒ. ద్వారా మానిటర్ చెయ్యాలా? అంటే, స్టూడెంట్స్ వెల్ ఫేర్, కన్‌సల్‌టేటివ్ కమిటీ, వెల్ ఫేర్ కౌన్సిల్, పేరెంట్సు కూడ అందులో వుండేట్లు, ఒక బాడి ఏర్పాటు చేశాము. దానిద్వారా జరుగుతుంది. దానికి సరియైన స్వరూపం యిచ్చి, వారుకూడ ఏమైనా పొరపాటు చేస్తే అది ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే దానిని సరిచెయ్యడానికి ప్రభుత్వానికి అభ్యంతరం వుండదు. యాక్టులోనే అన్నీ పొందుపరచాలంటే - we cannot by an Act restrict the question of admission of anybody. Other things being equal merit should be follow దీనిని రెగ్యులరైజ్ చేసేటప్పుడు గవర్నింగు రూలు పెట్టుకోవడంలో అభ్యంతరం ఏమీ లేదు. నెక్స్టు సెషన్‌లో అవి కూడా సభముందుకు వస్తాయి కాబట్టి వా సూచనలను దృష్టిలో పెట్టుకొని ఆ విధంగానే చెయ్యడానికి అభ్యంతరమేమీ లేదు. యాక్టులో పొందపరచనంతమాత్రాన రూల్సులో వుండవనిగాని, అమలుచేసేటప్పుడు మనం వుద్దేశించిన విధంగా జరగదని అనుకోవలసిన అవసరం లేదు. We will take care to see that the spirit of this section is protected. ఇంక, మైనారిటీస్ ఇన్‌స్టిట్యూషన్స్ గురించి చెప్పారు. కొందరు ఆర్టికల్ 301 ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా కోట్ చేశారు. కొందరు సరియైన ప్రొటెక్షన్ యివ్వడం న్యాయమన్నారు, కొందరు అవసరమన్నారు. అన్ని మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్సు తప్పు చేస్తున్నాయనలేము. రాజ్యాంగంలోని ప్రొవిజన్సు ప్రకారం వాటిని రక్షించడం న్యాయబద్ధమవుతుంది. అయితే, మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఏ రకమైన ఎడ్మినిస్ట్రేషన్ అయినా వుండవచ్చా? Does it mean licence to mal-administer the institution also. అది కాదు. ఎవరికీ ఇబ్బంది లేకుండా, వాటిని ఉద్దేశించిన ప్రకారం, సక్రమంగా నడుపుకోవడానికి అవకాశం వుంది. అంతేగాని, వారిష్టంవచ్చినట్లుగా నడుపుకోడానికి లేదు. ఉపాధ్యాయుల, విద్యార్థుల సంరక్షణ విషయంలో కోర్టుతీర్పులు కూడా ఉన్నాయి, మీకు తెలుసు. అవిధంగా రెగ్యులేట్ చెయ్యడానికి ఇందులో ప్రొవిజన్స్ పెట్టడంలో వెనక్కు పోలేదు. ఈ తీర్పులన్నీ పూర్తిగా గమనించడం జరిగిందని విన్నవిస్తున్నాను. ఇవన్నీ కోట్ చేస్తూ చంద్రచూడ్‌గారు ఇచ్చిన సుప్రీం కోర్టు జడ్జిమెంటును పూర్తిగా కూలంకషంగా పరిశీలన చేసి అందుకు భిన్నంగా కాకుండా ఉండేట్లు ఈ క్లాజులను రూపొందించామని మనవి చేస్తున్నాను ఆ జడ్జిమెంటులో ఉన్న పద్ధతి ప్రకారం సరైన గైడ్‌లైన్స్ ఇవ్వడం అనేది, రెగ్యులేట్ చేయడం అనేది, ఇన్‌స్టిట్యూషనను కంట్రోలు చేసే దానిలో ఎడ్మిషన్సు విషయంలో అపాయింట్‌మెంట్సు విషయంలో క్వాలిఫైడ్ పీపుల్‌నే వేయాలనే విషయంలో ఉపాధ్యాయుల సంక్షేమం విషయంలో ఏ రకమైన ఇబ్బంది రానక్కరలేదు. That will not be a licence for them to do whatever they like. ఆ జడ్జిమెంటులో నిర్దేశిక సూత్రాలేవైతే ఉన్నాయో వాటిని మనస్సులో పెట్టు

కుని ఇందులో రూపొందించడం జరిగిందని మనవి చేస్తున్నాను. యాక్ట్ 11 ఆఫ్ 1975 అనేది ఇంతకు ముందు ప్రవేటు ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజి చేసే విషయంలో నిర్దేశిక సూత్రాలు ఇచ్చే చట్టం అది. అందులోని సెక్షన్ 3 (1), 3 (2) లను ఇన్వాలిడేట్ చేయడం జరిగింది. సెక్షన్ 4 అనేది మైనారిటీ ఇన్‌స్టిట్యూట్ షన్స్‌కు వర్తించదని చెబుతూ ఆ జడ్జిమెంటులో ఒక మాట అన్నారు. సెక్షన్ 3 (1), 3 (2)ల క్రింద ఎవరినైనా రిమూవ్ చేయదలచుకున్నా డిస్మిస్ చేయదలచుకున్నా, గ్రాస్ మిస్ కాండక్ట్ ఉన్నచోట సర్వీసెస్ టెర్మినేట్ చేయదలచుకున్నా, అంతకు ముందు ఉన్న ప్రొవిజన్ ఏమని ఉందంటే Proir permission of the comptent authority must be taken by the private institution. అన్నారు. దీనికి సుప్రీం కోర్టు తీర్పులో ఏమన్నారంటే పనిష్ చేసే అధికారం మేనేజిమెంటుకు ఉందనే మాట ఒక వైపు చెబుతూ ఒక ఔట్ సైడ్ అథార్టీకి అన్‌ట్రామెల్డ్ పవర్ ఇచ్చినట్లయితే ముందే తన మైండ్‌ను ఎక్సర్‌సైజ్ చేసి పనిష్‌మెంట్ ఇవ్వవచ్చునా లేదా అనేది ఒక భావానికి వస్తే అతనికే అపిలేట్ అథార్టీ ఇస్తే మంచి పద్ధతి కాదని ఆ రకంగా ఔట్ సైడ్ అథార్టీకి పర్మిషన్ ఇచ్చి అతని నిర్దేశన ప్రకారం పనిష్ చేస్తే we will be restricting the compass of the control of the management over the teacher. అనేది చెప్పారు. అదే రేషనల్ ఉపయోగిస్తే ప్రవేటు ఇన్‌స్టిట్యూషన్స్‌కు మిగతా వాటికి వర్తించే అవకాశం ఉంది. దీనిని ఓవర్‌కం చేయడానికి తగిన పద్ధతిన చట్టంలో రూపొందించామని మనవి చేస్తున్నాను. సెక్షన్ 4 ఇన్వాలిడేట్ చేస్తూ ఏమన్నారంటే టీచరుకు అప్పీలు చేసుకునే అధికారం ఉంది కాని ఇన్‌స్టిట్యూషన్స్‌కు అప్పీలు చేసుకునే అధికారం లేదు కనుక అది కూడా ఇన్వాలిడేట్ చేస్తున్నాం అన్నారు. టీచరుకు మేనేజిమెంటుకు అప్పీలు చేసుకునే అధికారం పొందుపరుస్తూ సెక్షన్స్ 79, 80, 81 రూపొందించామని మనవి చేస్తున్నాను. మైనార్టీ ఇన్‌స్టిట్యూషన్స్‌కు రాజ్యాంగ బద్ధమైన హక్కులు ఏవైతే ఉన్నాయో వాటిని పరిరక్షిస్తూ వాటిని సక్రమంగా నిర్వహించడానికి వీలైన పద్ధతులలో ఇందులో ప్రొవిజన్స్ ఏర్పాటు చేసామని మనవి చేస్తున్నాను. కొంత మంది సభ్యులు ఇది కేవలం ఇండియన్ పీనల్ కోడ్‌గా మారిపోయిందనే మాట మనవిచేసారు. ఒక విషయం మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు ప్రవేటు ఇన్‌స్టిట్యూషన్స్‌లో కాని ఏ ఇన్‌స్టిట్యూషన్స్‌లోనైనా మేనేజిమెంటు విషయంలో కాని ఎడ్మినిస్ట్రేషన్ విషయంలో కాని ఏ యాస్పెక్టులోనైనా పొరపాటు జరిగితే దానిని సవరించడానికి తగిన పద్ధతిన సరైన అంశాలు శిక్షించే క్లాజులు లేకపోతే ఒక క్రమబద్ధమైన పద్ధతిలో ఎడ్యుకేషనల్ ఇంప్రూవ్‌మెంట్ జరుగదు కనుక అందుకు తగిన పద్ధతులు ఏర్పాటు చేయడం అనేది ఉందనే మాట మనవిచేస్తున్నాను. కొంతమంది గౌరవ సభ్యులు నిర్బంధ విద్యను ఏర్పాటు చేస్తే ఎవరినో పనిష్ చేస్తామనే మాట చెప్పారు. నిర్బంధ విద్య అనేది రాజ్యాంగ బద్ధంగా మనం తీసుకున్న నిర్ణయం. దీనిని అమలు చేయడం చాలా అవసరం. అయితే కఠినంగా అమలు చేసే విషయానికి వచ్చినప్పుడు, నిర్బంధ విద్యకు సంబంధించి ఎవరైనా ఎక్కడైనా సరైన కారణం చూపించి పంపకపోతే వారికి

శ్రీ బి. వెంకటరామరెడ్డి:— ఎవరైనా భార్య భర్తలిద్దరూ పాఠాలు చెప్పుకొని బ్రతుకుతుంటే వాళ్ళు ఇబ్బంది పడే పరిస్థితి వుండకూడదనే ఉద్దేశంతో ఇలా పెట్టడం జరిగింది. ట్యుటోరియల్ ఇనిస్టిట్యూషన్స్ అన్నవి కమర్షియల్ పర్పస్‌తో ఆర్గనైజ్ చేస్తున్నారనే ఉద్దేశంతో మనం రెగ్యులేట్ చేయాలనుకొన్న విషయం ఉదయం కూడా మనవి చేసాను, కాబట్టి 50 కంటే తక్కువ మంది విద్యార్థులు, 5 మంది కంటే తక్కువ ఉపాధ్యాయులు ఉన్నవాటిని దీని పరిధిలోకి తీసుకువస్తే ఇబ్బంది ఉంటుందనే ఉద్దేశంతో రెగ్యులేట్ చేసేటటువంటి చోట 50 మందికన్నా తక్కువ కాకుండా విద్యార్థులు, 5 కంటే తక్కువ కాకుండా ఉపాధ్యాయులు ఉన్న వాటనే కన్‌ఫం చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఈ క్లాజు పెట్టడం జరిగింది. దీనిని తగ్గించడం భావ్యం కాదని భావిస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య:— ముందు మేము చెప్పిఉంటే అప్పుడు ఏమి చేసేవారో అది వేరు అనుకోండి. కాని అసలు ఉద్దేశం ఏమిటి? ప్రైవేటు ఇనిస్టిట్యూషన్స్ రిజిస్ట్రేషన్ లేకుండా స్టాండర్డ్స్ లేకుండా నడిపిస్తున్నారు కాబట్టి వాటిని రిజిస్టర్ చేయాలనేది పెట్టారు. అంటే ఏ ఇనిస్టిట్యూషన్ అయినా పెట్టుకోవచ్చు కాని వాటి స్టాండర్డ్స్ సరిగా ఉన్నాయా లేదా అని చూసే బాధ్యత ప్రభుత్వానికి అప్పగించాలంటున్నారు. అక్కడ మోసం చేయకుండా చూసే బాధ్యతను మేము తీసుకొంటున్నామని అన్నారు. అందువల్ల 50 మందికి మించి విద్యార్థులు, 5 మందికి మించి ఉపాధ్యాయులు ఉన్నప్పుడు రిజిస్ట్రేషన్ చేయాలంటున్నారు. అంతకు తక్కువగా ఉన్నప్పుడు అవసరం లేదంటున్నారు

ఎందుకంటే మనం ఉద్యోగాలు కల్పించలేం కాబట్టి, వాళ్ళు అష్ట దరిద్రంతో బాధపడుతున్నారు కాబట్టి భార్యా భర్తలు పెట్టుకొంటే మనం ఎందుకని అభ్యంతరం పెట్టాలని అంటున్నారు. అందువల్ల 50 మంది విద్యార్థుల వరకు చెప్పుకోవచ్చు అంటున్నారు. కాని అదే పర్పస్ అయినట్లయితే అసలు భార్యా భర్తలూ ఇరువురూ కలిసి 20 మంది విద్యార్థులకంటే ఎక్కువ మందికి చెప్పలేరు. ఇద్దరూ భార్యాభర్తలూ వారికి చదువు చెప్పుకొంటారు కాబట్టి వారిని హరాస్ చేయవలసిన అవసరంలేదు. కాని ఇప్పుడు 50 మంది వరకు చెప్పుకోవచ్చు అంటున్నారు, అంతకు మించితే కమర్షియల్ ఇనిస్టిట్యూషన్ అవుతుంది కాబట్టి రెగ్యులేట్ చేయాలంటున్నారు. భార్యా భర్తలు మాత్రమే చదువు చెప్పుతున్నప్పుడు 20 మంది విద్యార్థులకంటే ఎక్కువ చెప్పలేరు కాబట్టి అంతకు మించితే రిజిస్ట్రేషన్ పెట్టాలి. ముందు 50 మందికి మించితే రిజిస్ట్రేషన్ అని పెట్టి ఆ తరువాత వాళ్ళు ఎట్లా చేస్తారో చూసుకోవచ్చు అన్నట్టు ఉంది. ఏదో చిన్నవాళ్లకు మినహాయింపు ఇచ్చి రిజిస్ట్రేషన్ లేకుండా చేస్తే ఈ మార్క్సిస్టు కమ్యూనిస్టులు మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని వారు ప్రచారం చేసుకోనడానికి వీలు లేకుండా మేము ఈ సవరణ పెట్టడం లేదు. కాని దీనివల్ల మీరు అనుకున్న ఉద్దేశాన్ని సాధించలేరు. కాని అదే టైప్ రైటింగ్ ఇనిస్టిట్యూట్స్ విషయం తీసుకొంటే ఒక టైప్ రైటర్ పెట్టినా, రెండు టైప్ రైటర్స్ పెట్టినా స్టాండర్డు కోసం వాటిని రిజిస్టర్ చేస్తున్నారు. ఒక ఏమైనాసరే అది అయిపోయింది కాబట్టి ఇప్పుడు దీనిని ప్రెస్ చేయడంలేదు.

Sri P. Sundarayya:— Sir, we are not pressing amendment No: 10 and 11.

Mr. Speaker:— The question is:

Leave be granted to withdraw the following amendments No: 10

For sub-clause (37) of clause 2substitute the follwing:— (37) Secondary Eduction Means eduction in and up to VIII-X class or standard." No: 11

"In sub-clase 47 of clause 2 for 'fifty or more candidates or employing five or more teachers, substitute twenty or more candidates or employing two or more teachers,"

(Pause)

The motion was adopted and the amendments were withdrawn.

Mr. Speaker:—Now the question is:

Clause 2 as amended do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause 2 as amended was added to the Bill.

Mr. Speaker:—There are no amendments to Clause 3 and 4.

The question is:

That clause 3 and 4 do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clauses 3 and 4 were added the Bill.

Clause 5

Mr. Speaker:—Now clause 5 and there are four amendments.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, మేము యిచ్చిన 12 వ ఎమెండ్ మెంట్ కు, సుందరయ్య గారు యిచ్చిన 13 వ ఎమెండ్ మెంట్ కు చిన్న తేడా వున్నది. ప్రత్యేకంగా అపోజిషన్ పార్టీస్ నుంచి ఈ బాడీస్ లో రిప్రజంటేషన్ ఉండాలి. రెండు పాయింట్స్ వున్నాయి. ఆ కానిస్టిట్యూషన్ ఎట్లా వుండాలనేది విస్తారంగా యిచ్చాము. బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ అనేది డెమొక్రటైజ్ చేసి దీనిలో ఎలాగా రిప్రజెంటేషన్ ఉండాలి అని చెప్పాము. టీచర్స్, ఎడ్యుకేషనిస్ట్స్, లెజిస్లేటివ్ మెంబర్స్, కౌన్సిల్ మెంబర్స్ లోకల్ అథారిటీస్, ప్రైవేట్ మేనేజమెంట్, డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అందరూ ఉండాలి అని, వీరి ఫంక్షన్స్ చెప్పాము. టీచర్ ఎడ్యుకేషన్ గురించి స్టేట్ బోర్డు ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్ ఉండాలని అందులో డైరక్టర్ ఆఫ్ ఎస్.సి.ఇ.ఆర్.టి, 3 రిప్రజంటేటివ్స్ ఫ్రం ది బోర్డు ఆఫ్ సెకండరి ఎడ్యుకేషన్, 3 క్లాస్ రూమ్ టీచర్స్, 3 టీచర్ ఎడ్యుకేటర్స్, లెజిస్లేచర్ మెంబర్స్, యివన్నీ ఎడ్వైజ్ చేయడానికి పెట్టాము. ఇవి చాల యింపార్టెంట్. చాల కాలం నుంచి టీచర్స్ ఆర్గనైజేషన్స్ గాని, యితర ఎడ్యుకేషనిస్టు గాని వీరందరు చెపుతున్నటువంటిది. చాల అవసరమైనది ఇంతకుముందు డిబేట్ పైన మాట్లాడేటప్పుడు ఈ విషయం చెప్పాము. ఈ రెండింటిని కూడ ప్రభుత్వమును అంగీకరించమని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, ముఖ్యమైన సవరణ అనుకుంటాను. గోవిందరావు గారు యిచ్చిన సవరణకు మా సవరణకు భేదం వున్నది. డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ను మేము గవర్నమెంట్ నామినేటర్ గా రమ్మంటున్నాము. 6 క్లాస్ రూమ్ టీచర్స్. టీచర్స్ను గవర్నమెంట్ నామినేట్ చేసే పద్ధతికి మేము వ్యతిరేకం. దేశంలో సెకండరి, ప్రైమరి ఎడ్యుకేషన్ కు సంబంధించి రెండు లక్షలపైన క్లాస్ రూమ్ టీచర్స్ ఉన్నారు. దానినుంచి ఐదుగురిని గవర్నమెంట్ నామినేట్ చేసే పద్ధతి..........
They will not be the representatives of Teachers. They will be the representatives of the Government.

గవర్నమెంట్ చే నామినేట్ చేయబడేవారు గవర్నమెంట్ రిప్రజంటేటివ్ తప్ప టీచర్స్ రిప్రజంటేటివ్ కాదు. ఎలక్షన్ ప్రిన్సిపుల్ మీ ఎమెండ్ మెంట్ ఎప్పుడైతే పెట్టారో అప్పుడు గవర్నమెంట్ కు

(మిస్టర్ డిప్యూటి స్పీకర్ యిన్ ది చైర్)

అధికారం యిచ్చినట్లు అవుతుందని చెపితే ఎమినెంట్ ఎడ్యుకేషనిస్ట్ను మేము ప్రొవైడ్ చేశాను అంటే ఎమినెంట్ ఎడ్యుకేషనిస్ట్స్ అనే దానిని గురించి గవర్నమెంట్ కు ఆప్షన్ యిస్తున్నాము. లెజిస్లేటివ్ అసెంబ్లి, లెజిస్లేటివ్ కౌన్సిల్ కు జాయింట్ ఎలక్టోరల్ కాలేజ్ చేయాలి అన్నాను. నాలుగు మూడు అనేది సరైనది కాదు. రెండు హౌస్ లు వేరే వేరే ఉన్నట్లయితే ప్రొపోర్షనేట్ నంబర్ యిక్కడ అరు, అక్కడ రెండు ఉండాలి. లేదా ఇక్కడ

నాలుగు ఉంటె అక్కడ ఒకటే వస్తుంది. అట్లా వేరు వేరు చేయడం సమైనది కాదు అపోజిషన్‌కు స్థానం లేకుండా పోతుంది. సభుత్వం దయా దాక్షిణ్యం మీద ఆధారపడవలసి వస్తుంది. 3 రిప్రజంటేషన్స్ ఆఫ్ లోకల్ అథారిటీస్, సెకండరి బోర్డు ఎడ్యుకేషన్ స్టేట్ లెవల్ అన్నప్పుడు ఒక్కడ లోకల్ అథారిటీస్ గవర్నమెంట్‌కు సంబంధించిన సంస్థలు కాబట్టి వారిగురించి వేరే ప్రత్యేకంగా యివ్వవలసిన అవసరం లేదు. పెట్టుకొంటే అభ్యంతరం లేదు గాని అది అవసరం లేదు. రిప్రజంటేషన్స్ ఆఫ్ ప్రైవేట్ మేనేజిమెంట్. శాశ్వతంగా ప్రైవేట్ మేనేజిమెంట్స్ ఉండేటట్లు చేసుకుంటే వారికి రిప్రజంటేషన్ యివ్వాలి. సెకండరి బోర్డు ఎడ్యుకేషన్‌కు ఏమేమి పవర్స్ యివ్వాలనేది వేరే క్లాజెస్‌లో ఉన్నాయి. గోవిందరావుగారు యిచ్చిన సవరణలో ఉన్న అన్ని కాటగరిస్ పెట్టి ప్రిన్సిపుల్ ఆఫ్ ఎలక్షన్, టీచర్స్ రిప్రజంటేటివ్స్ ముగ్గురు అనుకొన్నప్పుడు రిజిష్టర్డ్ అసోసియేషన్స్‌లో సభ్యత్వాన్ని పెట్టి, ట్రేడ్ యూనియన్స్‌లో మాదిరిగా ఎన్నుకొనే హక్కు యివ్వాలి. ఆ యూనియన్స్‌కు ప్రపోర్షనేట్ ప్రకారం ఎన్నుకొనే హక్కు యివ్వాలి. వారందరు కలిసి ఏకగ్రీవంగా ముగ్గురిని ఎన్నుకుంటే సమస్య లేదు, ఎమినెంట్ ఎడ్యుకేషనిస్ట్సను, వారి ఆఫీసర్స్‌లో కూడ ఎమినెంట్ ఎడ్యుకేషనిస్ట్ ఉంటారు. లేరని అనను. వారు కాకుండా యింకా ఎమినెంట్ ఎడ్యుకేషనిస్ట్‌ను పెట్టాలి అంటే అభ్యంతరం లేదు. లెజిస్లేచర్ తరఫున, లోకల్ అథారిటీస్, వీటన్నిటి తరఫున పొలిటికల్ పార్టీస్ గాని ఉండి లెజిస్లేచర్‌లో ఉన్నటువంటి వారు. లేక యిండిపెండెంట్స్‌గా ఉన్న వారిని ఎన్నుకోవాలి. ఏడుగురా, ఎనిమిది మందా అన్నప్పుడు ఆ దానిని మారిస్తే మార్చవచ్చు. లెజిస్లేచర్‌కు సంబంధించి కౌన్సిల్‌కు, అసెంబ్లీకి ఒకటే ఎలక్టోరల్ కాలేజి అయితే అపోజిషన్ పార్టీకి రిప్రజంటేషన్ యిచ్చేదానికి సాధ్యం అవుతుంది. అట్లా కాకుండా యిక్కడ ఒకరు, అక్కడ ఒక్కరు అనేటట్లయితే ఆటోమాటిక్‌గా మెజారిటీ పార్టీని ఎన్నుకోవడం అవుతుంది తప్ప యింకొకటేమి కాదు. అందుచేత ప్రపోర్షనల్ రిప్రజంటేషన్ బై సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోట్ అని ప్రిన్సిపుల్ పెట్టి ఎలక్టోరల్ కాలేజి అక్కడున్న మెంబర్స్‌కు యిక్కడున్న మెంబర్స్‌కు కలిపి తీసుకోవాలి. ఎడిషనల్ ప్రికాషన్ క్రింద ఏడుగురిలో ఒకరు అయినా అపోజిషన్ పార్టీకి చెందిన వారు ఉండాలి. ఇంకొకటి కూడ జాగ్రత్తగా పెడుతున్నాము. ఇక్కడున్న ఎమ్.ఎల్.ఏస్ ఉండాలని కాదు. వారి తరఫున బైట వారిని కూడ ఎడ్యుకేషనిస్ట్సను ఎన్నుకోవచ్చు. గవర్నమెంట్ ప్రతినిధులతో పాటు, అపోజిషన్ వ్యూ పాయింట్ కూడ ఎడ్యుకేషనల్ యాంగిల్ నుంచి ఎమినెంట్‌గా శక్తి ఉన్నటువంటి వారిని ఎన్నుకొనేదానికి శాసనసభకు హక్కు ఉండాలి. అందుచేత ఎలక్టోరల్ కాలేజి వచ్చినది. ప్రధానంగా వారికి మాకు ఉన్న తేడా సజెస్ట్ చేస్తున్నాను. ఎలక్షన్ ప్రిన్సిపుల్ అన్నిటిలో ఉండాలి. ఒక్క గవర్నమెంట్ నామినేషన్స్ తప్ప. దానిలో అపోజిషన్‌కు స్థానం ఉండాలి. అపోజిషన్‌కు వచ్చే స్థానం ఎలక్టోరల్ కాలేజ్ నుంచి రావాల్సి ఉంటుంది. అందుచేత ఏడు అని పెట్టాను. 7 పెడితే ఒకటి

అపోజిషన్‌కు వస్తుంది. ఎన్నికల సిస్టమ్‌లో మార్పు వచ్చి ఏ పార్టీకి ఎన్ని వోట్లు వచ్చినది అంటే ఈ సమస్య రాదు. అప్పుడు మా అపోజిషన్‌కు 40 పర్సెంట్ వచ్చి ఉండేవారు. ఇప్పటిలాగా నాలుగు పర్సెంట్ కాకుండా 40 పర్సెంట్ ఉండే వారు. ఆ సిస్టమ్ రానంతకాలం అపోజిషన్‌కు కూడ ఉండాలని చట్టం చేస్తే తప్ప అపోజిషన్ దానిలో ఉండే దానికి లేదు. అయితే మేము నామినేట్ చేస్తాము గదా. ఎగ్రిమెంట్ చేసుకుంటాము గదా అంటే వెంకట్రామ్ రెడ్డిగారు ఎడ్యుకేషన్ మంత్రిగారు ఉన్నంతకాలం కాంగ్రెస్ మంత్రివర్గం అంగీకరించినంతవరకు ఉండింది. అంగీకరించకపోతే మాకు ఏమి గతి? ఉన్న దానిని లీగల్‌గా చేసుకోవాలి అనుకుంటున్నాము. ఒకటి కాదు, నాలుగు యిస్తే సంతోషమే. అందుచేత ఔదార్యం అనే సమస్య కాదు. చట్టం చేసినప్పుడు వాక్యగా ఉండాలి. కాబట్టి ఈ ప్రిన్సిపుల్స్ పెట్టి ఎన్నుకోవాలి అని చెప్పాము. ఈ కాంపోజిషన్ గురించి చట్టంలో ఉంటే మంచిది. యూనివర్శిటి బిల్లులో ఉన్నాయి ఫలానా వారు అపోజిషన్ వారు సిండికేట్‌లో, సెనేట్‌లో ఉండాలని ఉన్నది. అట్లాగే సెకండరి బోర్డులో చెప్పవచ్చు. అది కూడ చేస్తే మంచిది. చట్టంగా ఉంటుంది. రూల్స్‌లో ప్రొవైడ్ చేస్తామని మంత్రిగారు అంటున్నారు. ఇందులోనే పెట్టడం వలన ప్రమాదమేమీలేదు. దీనిని అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

Sri P. Janardan Reddy:—Primary education is the concern of Gram panchayat.

Sri B. Venkataram Reddy:—That is already over; I don't think that particular amendment is relevant now.

Sri P. Janardan Reddy:—Why? Primary education is the concern of the Gram panchayat.

Sri B. Venkataram Reddy:—A known thing to everybody need not be made know making it redundant in an Act. We are incorporating it in the Act. Kindly understand the position.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:—రిప్రెజెంటేటివ్స్ ఆఫ్ ది లోకల్ అథారిటీ అనేది స్పెసిఫై చెయ్యాలి. టీచర్సు ఆర్గనైజేషన్‌లో లేడీ టీచర్సు యిద్దరు తప్పకుండా వుండాలి లేకపోతే అన్యాయం జరుగుతుంది. ప్రైమరీ ఎడ్యుకేషన్ గ్రామ పంచాయత్స్ కన్సర్న్. వారిని మరిచిపోయి యిక్కడ మనం చర్చించడం భావ్యం కాదు ఈ రెండూ ఇన్‌క్లూడ్ చెయ్యాలని నేను మంత్రిగారిని వినయ పూర్వకంగా కోరుతున్నాను.

శ్రీ బి వెంకట్రామరెడ్డి:—తెలిసిన విషయాన్ని తిరిగి స్పెసిఫై చెయ్యమనడంవలన వుపయోగమేమిటి, దీనిని అర్థంచేసుకోవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

ఇంక, బోర్డు ఆఫ్ సెకెండరీ ఎడ్యుకేషన్ కాంపోజిషన్ రూల్సులో తీసుకు రావడానికి వీలు వుంటుంది. గౌరవ సభ్యులు చేసిన సూచనలను తప్పకుండా

దృష్టిలో పెట్టుకుని చెయ్యడం జరుగుతుంది. తరువాత, క్లాజు-3లో టీచర్ ఎడ్యుకేషన్ బోర్డు ఒకటి ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. ఆ సూచన సబబైనది, 3, 4 కలిపి నేను అంగీకరించడానికి నాకు అభ్యంతరంలేదు. ఆ పాటి కూడా, వారు చెప్పిన సలహాను దృష్టిలో పెట్టుకుని, రూల్సు చేసేటప్పుడు-డైరెక్టర్ ఆఫ్ యస్.సి.ఇ.ఆర్.టి. వుండాలా, లేక డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వుండాలా? అనేది ఎట్లా వీలైతే అట్లా-ట్రూలీ రిప్రజెంటేటివ్ బాడీగా-వుండేటట్లు చెయ్యడానికి ప్రయత్నిస్తాము. వారిచ్చిన. 3, 4 అను క్రోడీకరించి ఈ విధంగా వుండాలని సూచిస్తున్నాను. మిగతా భాగాలను వారు విత్‌డ్రా చేసుకుంటారని ఆశిస్తున్నాను, దీనిని అఫిషియల్ అమెండమెంటుగా ట్రీట్ చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

I request that the amendment proposed by us and formed out of amendments Nos. 12 and 13 may be accepted and so far as the other aspect is concerned, I already submitted it will be taken note of It can be a matter of convention, It cannot be incorporated in the Act. now I move the Government amendment. I move:

'The Government may by notification establish a Board of Teachers' Education to be called the Board of Teachers, Eduaction, Andhra pradesh. The composition and members of the Board shall be such as may be prescribed. The functions of the Board shall be to advise the Government on courses of study, pre-service and in-service training to teachers and other matters relating to tehchers' education. For the marginal notes substitute "Constitution of the Boards'.

Mr. Deputy Speaker:—Amendment moved.

Mr. Deputy Speaker:—The question is:

"For clause 5 substitute the following:—

'(1) The Government may by notification establish a board of secondary education to be called 'The Board of Secondary Education, Andhra Pradesh' which shall consist of:—

a. Director of School Education.
b. Five class room teachers.
c. Five eminent educationists.
d. Four members of the Legislative Assembly.
e. Three members of the Legislative Council.
f. Three representatives of the local authorities.
g. Two representatives of private managements.

(2) The functions of the Board of Secondary Education shall be to advise the Government on coordinated development of education in the State, including the conduct of examination and award of certificates.

(3) The Government may be notification establish a board of teacher education to be called 'the State Board of Teachers' Education Andhra Pradesh' which shall consist of:

a. Director of SCERT

b. Three representatives from the Board of Secondary Education

c. Three class room teachers

d. Three teacher-educators

e. Two members of the Legislative Assembly

f. One member of the Legislative Council

g. Two representatives of educational research organisations.

(4) The functions of the Board of Teacher-education shall be to advise the State, Government on courses of study, of pre-service and in-serviee training of teachers."

(Pause)

The amendment was negatived.

Mr. Deputy Speaker:-The question is:

"In clause 5 for 'which shall be such as may be prescribad', substitute 'which shall be composed of 3 representatives chosen by the teachers organisations in the state proportionate to the membership of their respective organisations, five eminent educationists and officers to be nominated by the Government as its representatives and seven representatives to be elected by all the members of Andhra Pradesh State Legislature (Assembly and Council) constituting an electoral college and by single transferable vote, at least one of whom shall be the representative of the opposition parties in the Legislature. The powers of the Seconoary Board shall be such as may be prescribed' and after the word 'including' insert the words 'approving changes to be made in the syllabus for Secondary Education."

(A division was pressed for)

Ayes.. 10; Noes.. 33; Neutrals.. Nil.

The amendment was negatived.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి:—ఈ సవరణ ఇంటర్మీడియటుకు సంబంధించినది. ఇంటర్మీడియటుకు సంబంధించి వేరే చట్టం ఉంది కనుక ఈ సవరణ ఇక్కడ కవర్ కాదని దీనిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య:—విత్‌డ్రా చేసుకోడం అనేది మాకు సంబంధించిన విషయం. ఇంటర్మీడియటు బోర్డుకు సంబంధించిన వివరాలు ఆఖరు క్షణంలో ఇచ్చారు కనుక నేను చదువ లేదు అనుకోండి. ఇంటర్మీడియటు బోర్డు కంపోజిషనులో ఎలక్టీవ్ ఎలిమెంటు ఉండాలనేది నా సవరణలో ఉన్న ప్రిన్సిపల్. ఈ బిల్లు మొత్తం ఎడ్యుకేషనుకు సంబంధించిన ఇంటిగ్రేటెడ్ బిల్లు కనుక వేరే

చట్టం ఉన్నప్పటికి ఇంటర్మీడియటు గురించి ఇందులో ఉండకూడదనడానికి లేదు. మీరు ఒప్పుకోకపోతే అది వేరే మాట. టెక్నికల్ ఎగ్జామినేషన్ బోర్డు ప్రత్యేకమైన విలు కాదు. రెండింటికీ ఫంక్షన్స్ తేడా వుంది. ఇంటర్మీడియట్ నేడి బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌కు యూనివర్శిటీకి టెక్నికల్ ఎగ్జామినేషన్ బోర్డుకు మధ్య కోఆర్డినేటింగ్ కోసం కనుక వారందరితో సంబంధం పెట్టుకోవాలి.

మిగిలిన హక్కులు టెక్నికల్ బోర్డుకు. సెకండరీ బోర్డుకు ఎట్లా ఇస్తున్నారో ఇట్లాగే అడిషనల్ ఫంక్షన్స్ దీనికి కూడ వుండాలని చెబుతున్నాము. ఇంటర్మీడియట్ రూల్సులో వుంచేటే చెప్పండి. మరల అనవసరం అవుతుంది. అయితే ఆమోదించండి.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:- ఈ అమెండ్‌మెంటు ఈ చట్టమునకు ఫిట్ ఇన్ కాదు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎక్ట్సు వేరే వుంది. దానిలో దీనికి సంబంధించిన వివరాలు పొందుపరచబడివున్నాయి, వొకేషనల్ కోర్సులు ఏర్పాటుచేయబడి వుంది. ఈ బిల్లులో ఇమడ్చకంగా ఈ అమెండ్‌మెంటును పెట్టడం సబబు కాదు. The purview of this particular amendment does not relate to this Act. So, I may be permitted to request the Hon. Member to withdraw this.

శ్రీ పి సుందరయ్య :--ఇది కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు అన్నారు కదా. It applies to all educational institutions except so far which was already provided in other things. అన్నారు. అందుచేత బోర్డ్ ఆఫ్ ఆర్డరు కాదు ఇదివరకే ఇంటర్మీడియట్ బోర్డురూల్సులో వుంటే వుంది, అవసరం లేదని చెప్పండి ఇదివరకు ప్రొవైడ్ చేసినదానికన్న అదనంగా వుంటే ఈ సవరణను ఒప్పుకోవాలి.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—అవసరం లేదని మనవిచేస్తున్నాను.

Mr, Deputy Speaker:—Now the question is:

"Add the following as sub-clause (2) of clause 5 (5) (2) There shall be be a board for Intermediate Education, which shall be composed of 3 representatives chosen by the teachers organisation in the State proportionate to the membership of their respective organisations, five eminent educationists and officers to be nominated by the Government as its representatives and seven representatives to be elected by all the members of both houses of Andhra Pradesh Legislature constituting as electoral college by single transferable vote, at least one of whom shall be the representative of the opposition parties in the legislature.

The functions of the board shall be:

(a) to advice the Government on the coordinated development of Intermediate education in the State.

(b) to recognise institutions conducting courses between Secondary Education and undergraduate level, and prescribe courses of study for them;

(c) to inspect institutions periodically and ensure that the standards of the course and instructional facilities are satisfactory,

(d) to conduct examinations and award certificates confirming to the minimum standards prescribed.

(e) to work in close coordination with Board of Secondary Education and the Board of Technical Education and Universities in the state so that the Intermediate course are well coordinated with those institutions, to bring out continuous improvement in standards of the Intermediate courses and for smooth functioning".

(Pause)

The amendment was nagatived.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ప్రొఫెసనల్ డెవలప్‌మెంటుకు టీచరుకు అవకాశం యివ్వకపోతే ఎట్లా? మంత్రిగారు దీనికి ఒప్పుకొంటారని కోరుతున్నాను. The king-pin of this whole Bill is teacher.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:—టీచర్స్ ఎడ్యుకేషన్ బోర్డుకు ఇందాక ఏర్పాటు చేసివున్నాం కాబట్టి దాని దృష్ట్యా ఈ సవరణ అనవసరం. ఇంతకుముందే ప్రొవైడ్ చేసి వున్నాము కాబట్టి ఈ సవరణ అవసరం.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—నేను నా అమెండ్‌మెంటును ప్రెస్ చేయడంలేదు.

Mr. Deputy Speaker :—The question is leave be granted to withdraw the following amendment :

" Add the following at the end of clause 5 'To suggest ways and means and undertake teacher training and proffessional development."

The motion was adopted and the amendment was withdrawn.

Mr. Deputy Speaker:—Now the question is that :

" Clause 5, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 5, as amended, was added to the Bill.

Clause–6

శ్రీ కె. గోవిందరావు :—బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌కి, బోర్డు ఆఫ్ టీచర్స్ ట్రెయినింగ్‌కు ట్లా అయితే కొంత డెమక్రటైజ్ చేసి సభ్యులను కలపాలని అన్నామో అట్లాగే యిక్కడ కూడా కలపాలని అంటున్నాము. దానికి అంగీకరించినట్లు దీనిని కూడ అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—వారు చెప్పినట్లు రిప్రెజెంటేషన్ సూత్రప్రాయంగా బాగానే వుంది. రిప్రెజెంటేషన్ తగినట్లుగా రూల్స్‌లో చేస్తాము. కాబట్టి దీనిని ప్రెస్ చేయనక్కరలేదు. సి. డి. ఎందుకు డిలీట్ చేశారన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్‌లో టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన అంతా యూనివర్శిటీ పర్‌వ్యూలో వుంది. అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్‌లో రిస్ట్రిక్టరింగ్ ఆఫ్ కోర్సులు గాని, మిగతా విషయాలు గాని యూనివర్శిటీ చూస్తున్నది కాబట్టి టెక్నికల్ బోర్డు క్రింద రావలనే ఉద్దేశ్యముతో సి. సి. ఒమిట్ చేయడం జరిగింది. డి. సి. ఒమిట్ చేయవలసిన అవసరం లేదనుకొంటాను. డైరెక్టరు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చూస్తారు కాబట్టి ఒమిట్ చేయాలనుకొన్నాము. అందువల్ల సి సి ఒమిట్ చేసి, డి సి యాడ్ చేస్తే సరిపోతుంది.

శ్రీ పి. సుందరయ్య :—అది కూడ సరికాదు. అన్ని బాడీస్‌కి గవర్నమెంటు నామినేట్ చేసే పద్ధతిలో వుంది. ఎలక్టోరల్ ప్రిన్సిపుల్ ముఖ్యము. ఎలక్టోరల్ ప్రిన్సిపుల్ కోసము దెబ్బలాడాము. ఫంక్షన్స్‌కి సంబంధించి సెకండరీ బోర్డుకు రూల్స్‌లో చేస్తామన్నారు. అక్కడ బిల్లులోనే పెట్టారు. సంతోషము. టెక్నికల్ ట్రెయినింగ్‌కి వచ్చేటప్పటికి ఫంక్షన్స్ దీనిలో పెట్టినపుడు సెకండరీ ఎడ్యుకేషన్, ఇంటర్ మీడియట్ బోర్డు విషయంలో కూడ బిల్లులోనే పెడితే బాగుంటుందంటే నిరాకరించారు. వారి వాదన ఐన్‌కన్‌సిస్టెన్సీ అని చెబుతున్నాను. కాలేజి సిలబస్ యూనివర్శిటీ పరధిలోకి వస్తుంది. ఇంటర్మీడియట్ కోర్సు యూనివర్శిటీస్‌కు ఎఫిలియేట్ చేయలేదు. ఇంటర్మీడియట్ కోర్సులో ఎక్కువ భాగం వొకేషనలైజేషన్ చేస్తామని అంటున్నారు, పాలిటెక్నిక్స్ ఎక్కువ చేస్తామంటున్నారు గాని పాలిటెక్నిక్‌కు వేరే బోర్డు పెట్టటం లేదు. దానిని టెక్నికల్ బోర్డు క్రిందనే పెట్టారు, ఐ. టి. ఐ. కూడా దాని క్రిందకే వస్తుంది. పాలిటెక్నిక్‌ను ఇంటర్ మీడియట్ బోర్డుకు యిచ్చి, ఐ. టి. ఐ. ను సెకండరీబోర్డుకు ఇస్తారా? కనుక ఈ క్లాజులో కొన్ని సబ్ క్లాజులను ఒమిట్ చేయడంలో అర్థం లేదు. ఎఫిలియేట్ ఆర్, రికగ్నైజ్ ఇన్‌స్టిట్యూషన్స్ అన్నప్పుడు దానికి అథారిటీ వుండాలి. సెకండరీ బోర్డుకు ఐ. టి. ఐ. ఇస్తాము, పాలిటెక్నిక్ ఇంటర్ మీడియట్ బోర్డుకు ఇస్తాము. కాలేజస్ అన్ని యూనీవర్శిటీకి ఇస్తామంటే ఇక ఈ క్లాజు అనవసరం. అలా లేనప్పుడు వీటిని వదిలేస్తే రికగ్నిషన్ చేసేది ఎవరు, ఎఫిలియేట్ చేసేది ఎవరు అనే సమస్య వస్తుంది. దీనిని ఎందుకు ఒమిట్ చేయవలసి వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. 7-30 p. m.

Sri B. Venkatram Reddy:— So far as Mr. Sundaraiah's argument is concerned, I agree with him and the clause may go as it is. I am withdrawing my amendment.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— ఎగ్రికల్చర్ సబ్జెక్టును కూడా ఉదయం అంగీకరించారు కనుక యాగ్రో ఇండస్ట్రీస్ రిప్రజంటేటివు కూడా వుంటే బాగుంటుంది.

శ్రీ బి. వెంకట్రామారెడ్డి:— అవన్నీ తరువాత వస్తాయి. నేను నా ఎమెండ్ మెంట్ విత్ డ్రా చేసుకుంటున్నాను వున్న క్లాజు 6 యథాతథంగా వుంటుంది.

Mr Deputy Speaker:—Now the question is that leave be granted to withdraw the following amendment:

For clause 6, substitute the following:

"State Board of Technical Education and Training.

6.(1) The Government may by notification, establish a Board of Technical Education to be called "The State Board of Technical Education and Training, Andhra Pradesh, the composition and powers of which shall be such as may be prescribed.

(2) The functions of the Board shall be,..

(a) to advice the Government on the coordinated development of technical education in the state at all levels below undergraduate level.

b) to work in liaison with the Southern Regional Committee of the All India Council for Technical Education in the formulation of schemes in the State;

c) to conduct examinations and award diplomas and certificates conforming to the minimum standards prescribed by the All India Concil for Technical Education;

d) to establish and develop co-operative relationship with industry and commerce."

"For clause 6 substitute the following:

,The Government may, by notification, establish a Bord of Technical Education to be called 'The State Board of Technical Education and Traning, Andhra Pradesh, which shall consist of. . .

(a) Director, Technical Education

(b) Five teachers working in Polytechnics and Technical Schools,

(c) Three representatives of Industrial Establishemnts;

(d) Three members of Legislative Assembly;

(e) Two members of the Legislative Council.

"In sub-clause (6) for the words' the composition and powers of which shall be such as may be prescribed' substitute' which shall be

composed of 3 representatives chosen by the Teachers Organisations in the State proportionate to the memberships of their respective organisation, five eminent educationists and officers nominated by the Government as its representatives and seven representatives to be elected by all the members of both houses of Andhra Pradesh Legislature consoituting an electoral college, and by single transferable vote, at least one of whom shall be the representative of the Opposition parties in the Legislature.

The powers of the Board of Technicial Education and Training shall be such as may pe prescribed."

(Pause)

The leave was granted and the amendmnts were withdrawn.

Mr. Deputy speaker:—Now the question is that:

The Clause 6 do stand Part of the Bill.

(Pause)

The motion was adopted and clause 6 was added to the Bill

Clause–7

శ్రీ కె గోవిందరావు :— ఇంతకుముందు రాజగోపాల్ కమిటి చేసిన సిఫార్సులలో కానివ్వండి, ఇతరత్రా కానివ్వండి ఈ ఐడియా వచ్చింది. ప్లానింగ్ బోర్డు స్టేటుబోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అనేది వుండాలని దానికి సి. ఎమ్. చైర్మన్‌గా వుండాలని ఇంకా Education Minister as Vice-Chairman; Secratary Education; Ex-officio Secretary; Directors of various branches of Education. Five eminent educationists; Five representatives of teachers' organisations; Five representatives of students' organisations; Three members of the Legislative Assembly; Two members of the Legislative Council. Secretary to Government, Finance & Planning and Vice-Chancellors of all Universities in the State. అని వుంది. ఇది ఎక్స్‌ప్లెయిన్ చేయవలసిన అవసరం లేదు. It is a very reasonable amendment. I hope the Government will accept.

Sri B. Venkatram Reddy :— Already there is a State Planning Board in which Education as a subject is considered in totality of the circumstances of the State and if we form a State Planning Board for Education separately as suggested by the Hon'ble Member, it will be a difficult situation. As such, it may not be necessary to have a State Planning Board as suggested by the Member because the State Planning Board, by itself, will take of all this. As such, I request the Hon. Member to withdraw it.

శ్రీ కె. గోవిందరావు:— స్టేటు ప్లానింగ్ బోర్డు వున్న దాని స్కోప్ పెంచి ఇతర ఎడ్యుకేషనలిస్ట్సును అందరినీ పిలవాలనీ చెప్పాను. వన్న స్టేటు ప్లానింగ్ బోర్డు స్థానే ఇది ఉంటుంది. It will be more comprehensive to deal with the entire educational development. ఈ రకంగా దీనిని అంగీకరించండి. వున్న దానిబదులు దాని స్థానంలో ఇది పెట్టాలనిమేము కోరుతున్నాము కానీ రెండూ వుండాలని కాదు.

శ్రీ బి. వెంకటరామారెడ్డి :— ఉద్దేశం అది కాకపోయినా ఆచరణలో అదే అవుతుంది.

శ్రీ పి. సుబ్బయ్య :—స్టేటు ప్లానింగ్ బోర్డు వుంది కదా అంటున్నారు. పదిలో పదకొండవది అవుతుంది. మొత్తం ప్లానింగులో తీసుకున్నప్పుడు డబ్బు లేక పోవచ్చు. వాయిదా వేయవచ్చు దీనిని ప్రత్యేకంగా తీసుకున్నప్పుడు గుర్తింపు వుంటుంది. స్కీమ్స్ అమలు జరపటానికి బాధ్యత వుంటుంది. దీనిలో చీఫ్ మినిష్టర్ యాజ్ ఛైర్మన్, ఎడ్యుకేషన్ మినిష్టర్ యాజ్ వైస్ ఛైర్మన్ అనేవి ఒప్పుకోవడం ద్వారా న్యాయం జరుగుతుంది. స్టేటు ప్లానింగులో దీనిని భాగంగా చేస్తే న్యాయం జరగదు. మేము ఇచ్చిన సలహా అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

(Mr. Speaker in the Chair)

Mr. Speaker :—The question is :

"Add the following as new clause 7 after clause 6

"(7) The Government may, by notification, constiute an advisory council to be called "The State Board of Educational Planning' the Composition of which shall be as follow:

Chief Minister as Chairman
Education Minister as Vice Chairman
Secretary Education: Ex-Officio Secretary

Directors of various brances of education
Five eminent educationists

Five representatives of teacher's organisations
Five representatives of students organisations

Three members of the Legislative Assembly.

Two members of the Legislative Assembly
Two members of the Legislative Council

Secretary to Government, Finance and Planning

Vice Chancellors of all Universities in the State.

The Board shall advise the Government on the development of education in the State."

(Pause)

The amendment was negatived.

శ్రీ పి.సుందరయ్య :(1) మరియు 7(2) అని వున్నవి. మొత్తంఎడ్యుకేషనల్ బోర్డు ఎట్లా అమలు జరుపుతున్నవి ఏమిటి అనేది చూడడానికి స్టేటు లెవలులో ఎడ్యుకేషనల్ కౌన్సిల్ లోకల్ అథారిటీస్ లెవలులో ఎడ్యుకేషనల్ కౌన్సిల్స్ వుండాలి. క్లాజు 7 చూడండి.ఎడ్యుకేషనల్ కౌన్సిల్స్ "There shall be educational councils at Panchayat Samihti, Municipality, Corporation and Zilla Parishad level, consisting of the Education Standing Committee

of the respective local authorities, and the representatives elected by teachers organisations, proportionate to their strength the number of such representatives being 2/5 of the Educational Standing Committee, and representatives of recognised political parties, who are in opposition, whose total number shall not be less than 2/5 of the standing Ed... on Committees.

The function of these educational councils, shall be to inspect the educational institutes under th jurisdiction of the said local authorities periodically and ensure that the standards of the cour es, and institutional facilities provided are satisfactory.

–to supervise and ensure that the teachers, as well as the educational staff and officers are carriying out their duties as laid down by the resolution of the local authorities or from the higher bodies and the Government.

–to get the parents, students, teachers and staff to function in coordination and improve the education standards, and achieve maximum results." మిగతా ఎన్ని బోర్డ్సు ఎన్ని కమిటీస్ పెట్టినా జరుగుతున్నటువంటి విషయాలన్నింటిని సూపర్వయిజ్ చేయడానికి ప్రజల తరపున యివి వుండాలి. అక్కడ ఆ లెవలులో వుంటే బాగుంటుంది. రెండవది చూడండి. "There shall be an educational council at the State level composed of 5 representatives elected by Teachers Organisations in the State proportionate for these membership of their respective organisations. 5 persons eminent educationists and 5 officers to be nominated by the Government, 5 persons representing the universities in the State' elected by the Senates constituting as an electrol college and 10 persons to be elected by all members of both houses of legislature constituting electoral college and by single transferable vote. 3 persons to represent student organisations in the colleges and universities and 2 persons representing the non-teaching staff in the collegers and universities. 80 మందితో వుంటుంది. రిప్రజెంటేటివ్స్‌లో అటూ యిటూ తేడాలు వుండవచ్చు.
"The functions of this educational council is to advice the Covernment and its educational departments on all matters..."
of educational service and the implementation of the decisions taken by the Government and various educationl committees at the state level downwords."

అది పర్పస్, మా పాయింటు ఎడ్యుకేషను గురించి ఎంత మంచి చేస్తున్నా కొన్ని లోపాలు వున్నవి. వాటిని సక్రమంగా చేయడానికి లోపాలను సవరించడానికి అడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంట్స్ మీద ఆధారపడకుండా డిఫరెన్సు లెవల్సులో డెమొక్రటిక్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్స్‌ను పెట్టి సూపర్వయిజ్ చేయడానికి, చెకప్ చేయడానికి బాధ్యత యివ్వాలి. వారు యిచ్చిన రిపోర్టును బట్టి అధికారులు పని చేయవలసి వుంటుంది Government has got always that Power. చేసిన పనిని సూపర్వయిజ్ చేయడానికి యివి వుండాలని మా సూచన.

శ్రీ బి. వెంకట్రామా రెడ్డి:— ఎడ్యుకేషనల్ కౌన్సిల్స్ అన్ని స్థాయిలో వుండడం ఇందులో పొందుపరచి పద్ధతిలో కాక పోయినా స్థూలంగా మంచిదని అంగీకరిస్తున్నాను. అది అక్టులో వారు చెప్పినటువంటి స్వరూపములో ప్రవేశ పెట్టవలసిన అవసరం లేదు. రూల్సులో పెట్టుకోవచ్చు అన్ని స్థాయిల్లో అడ్వయిజరీ బాడీస్ వుండేట్లు అక్కడ ఏర్పడే పరిస్థితులకు తగిన సలహాలు యివ్వడానికి సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రభుత్వానికి సలహాలు యివ్వడానికి స్థూలంగా అంగీకరిస్తాను. అయితే యీ స్వరూపములో ప్రవేశపెట్టడం మంచిది కాదని గౌరవ సభ్యులు దీనిని వుపసంహరించుకోవాలని కోరుతున్నాను.

The suggestion will be taken into note .

శ్రీ పి. సుందరయ్య:— అమెండుమెంటు 12 చూపినపుడు మూడు నాలుగు కలిపితే "The Governmant may" కాని యాక్టులో మే అనేది గాకుండా షల్

"The Government may or shall constitute educational council at verious levels."

ఆరకంగా ప్రిన్సిపుల్స్ పెట్టండి. యాక్టులో లేకుండా రూల్సులో పెడతామంటే పర్పస్ పోతుంది.

శ్రీ పి. సుబ్బయ్య:— సబ్‌స్టాన్షియల్ లా లో లేకుండా ఎల్లా పెడతారు?

శ్రీ బి. వెంకట్రాం రెడ్డి:— ఇప్పటికీ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషను, బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషను యివి అన్ని ఏర్పాటు చేసుకొని వున్నాము, కాబట్టి వాళ్లకు సంబంధించిన అన్ని విషయాలమీద తగిన సలహాలు యివ్వడానికి రూపకల్పన చేయడానికి కావలసిన చట్టబద్ధమైన బోర్డ్సును ఏర్పాటు చేశాము. నా వుద్దేశములో ఎడ్యుకేషనల్ కౌన్సిల్స్, టీచర్సు కౌన్సిల్స్ వివిధ స్థాయిలో ఏర్పాటు చేయడానికి రూల్సులో ప్రొవైడ్ చేయవచ్చు హోదాకారిగా వుండడానికి. యాక్టులో ప్రొవైడ్ చేయవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను, కాబట్టియీ అమెండుమెంటును అంగీకరించుట లేదు.

శ్రీ కె. గోవింద రావు :—యాక్టులో పెట్టడానికి అభ్యంతరం ఏమిటి? The new clause can be provided, that 'Educational Councils will be constituted as prescribed." పెట్టవచ్చు. What is the difficulty?

Sri B. Venkatarama Reddy:— It is not necessary to have that at this stage.

Mr. Speaker:—The question is:—

" After clause 6 add the following as new clauses 7(1) and 7 (2)

"7 Educational Councils: (1) There shall be educational councils at Panchayat Samithi, Municipality, Corporations and Zilla Parishad Level consisting of the Education Standing Committee, of the respective local authorities, and the representatives elected by teachers organisations.

proporationate to their strength the number of such representatives being 2/5 of the Educational Standing Committee, and representatives of recognised political parties, who are in opposition, whose total number shall not be less than 2/5 of the Standing Education Committee.

The function of these educational councils, shall be to inspect the educational institutes under the jurisdiction of the said local authorities periodically and ensure that the standards of the courses, and institutional facilities provided are satisfactory.

—to supervise and ensure that the teachers, as well as the educational staff and officers are carrying out their duties' as laid down by the resolution of the local authorities or from the higher bodies' and the Government.

To get the parents, students, teachers and staff to function in coordination and improve the education standard, and achieve maximum results.

(2) There shall be an educational council at the State level, composed of 5 representatives elected by Teachers organisations in the State proportionate for these membership of their representive organisations, 5 persons eminent educationists and 5 officers to be nominated by the Government, 5 persons representing the universies in the state, eletted by the Senates constituting as an electoral college and 10 persons to be elected by all memlers of both houses of legislature constituting electoral college and by single transferable vote. 3 persons to represent student organisations in the colleges and universities and 2 persons representing the non-teaching staff in the colleges and universities.

The functions of this educational council is to advice the Government and its educational departments on all matters of Education and supervise the implementation of the decisions taken by the Government and various educational committees at the State level downwards."

(Sri P. Sundarayya pressed for division)

Ayes: 9 Noes: 32 Neutrals: Nil

The Amendment was negatiued.

Sri E. Ayyapu Reddy: We will accept amendment to 99.

Sri P. Sundarayya: Rule making power is delegated to the Government on such and such a Clause. In Clause 99 this will be provided that at various levels Educational Councils shall be constitued. If the Legal department agrees I have no objection. Put it somewhere.

Sri E. Ayyapu Reddy: Yes.

శ్రీ పి. సుందరయ్య:—నా మొదటి అమెండుమెంటు ఏమిటంటే "The Government shall endeavour to provide free and compulsory

education......" ఎంత పెద్ద బాధ్యత తీసుకున్నారో చూడండి. అయితే దానికి నీళ్లు కార్చివేశారనుకోండి. "The Government may also progressively provide for the medical inspection and care of children in the pre-primary and primary schools." ఇది లాడిబుల్ ఆబ్జక్ట్ అనుకోండి ఎప్పుడో చేస్తాము, మేము దానికోసం కృషి చేస్తాము అని చెప్పడానికి ఈ బిల్లు అవసరం లేదు దానికి ఈ క్లాజు అవసరం. ఇది కాన్‌స్టిట్యూషనులోనే ఉంది. 1960, జనవరి 26వ తేదీలోపల 14 సంవత్సరాల లోపల ఉన్నవారికి కంపల్సరీ ఎడ్యుకేషను చెబుతామని అన్నారు. అది అమలు జరుగలేదు ఎప్పుడు అమలు జరుగుతుందో దేవుడికి, మంత్రిగారికి తెలియాలి. మా అమెండుమెంటు ఏమిటంటే ది గవర్నమెంటు షల్ ప్రొవైడ్ ఫ్రీ అండ్ కంపల్సరీ ఎడ్యుకేషను. అది ఏ సంవత్సరానికి. అది ఈ సంవత్సరానికే ప్రొవైడ్ చేయాలని అడగడంలో అర్థం లేదు. వారు చేయనూ చేయరు. ఇప్పుడు 1981 ఆరంభంలో ఉన్నామనుకోండి. ఇంకొక 20 సంవత్సరాలకు అయినా ఈ 14 సంవత్సరాల వయసు వచ్చిన వారందరికీ మేము ప్రొవైడ్ చేస్తామని మంత్రిగారు అనవచ్చు. అది నీటిమూట అవుతుంది కాని అంతకన్నా ఏమీ కాదు. చెబితే ఉపయోగం ఏమిటి? ఈ క్లాజు ఎందుకు? ఇదివరకే కృషి చేస్తామని అన్నారు. ఇప్పుడు ఇది పెట్టడం అనవసరం. మన రిసోర్సెస్‌నుబట్టి 14 సంవత్సరాల వయసు వచ్చినవారికి చదువు కంపల్సరి చేయాలని మన కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషను ఉంది. ఇంకొక 20 సంవత్సరాలలో అయినా చేస్తామని చెప్పుకోవడానికి అయినా "ఎండేవర్ టు" అనేది తీసివేయాలని చెబుతున్నాను. "And to promote school education in the State by securing and maintaining the universal enrolment therefor of such children." Why should the Government may also progressively provide for medical inspection and care of children in the pre-primary schools? 14 సంవత్సరాల వయసు వచ్చి వారందరిని స్కూల్సులో పెట్టి చదువు చెబుతామని చెబుతున్నారు. అది చెప్పి దానికోసం ప్రయత్నం చేస్తామని అంటున్నారు. ఇది అశ్వత్థామ హతోకుంజరాని కన్నా అన్యాయంగా ఉంది. అందుచేత మీరు చేయదలచుకుంటే చెప్పండి. 1990 లేకపోతే 2000 సంవత్సరానికల్లా చేస్తామని చెప్పండి. అది కాకుండా "ఎండేవర్" అని చెప్పి మేము ఏదో చేస్తామని చెబితే అర్థం లేదు. రెండవ క్లాజు ఉంది. అక్కడ ఒక విషయం చెప్పారు. కంపల్సరీ ఎడ్యుకేషను ఎక్కడ పెడతారో చెప్పారు. చాప్టర్ 4 లో క్లాజు 9లో "Any local authority, if called upon by the Government so to do, shall within such time as may be specified by the Government submit to them a scheme for compulsory primary education in such area within its jurisdiction for children ordinarily resident therein, of such ages and upto such standard as the Government may specify." లోకల్ అథారిటీయొక్క జూరిస్‌డిక్షన్ ఉన్న ఏరియాలో గవర్నమెంటు ఫలానా ఏరియాలో కంపల్సరీ ఎడ్యుకేషనుకు రిపోర్టు పంపించమని అంటే వారు పంపాలి. "in such areas and upto such standard as the Government may specify." ఈ బిల్లులో చేయగలిగిందేమిటి? 1981 నుంచి కాని 1985 నుంచి కాని కంపల్సరీ

కాదు, లోకల్ బాడీస్‌తో కంపల్సరీ ఎడ్యుకేషను పెట్టడానికి ముందు గవర్నమెంటు చెప్పాలి తరువాత వారు రిపోర్టు పంపించాలి. పంపించిన తరువాత ఎన్ని తరగతులకు చదువు చెబుతామనేది గవర్నమెంటు నిర్ణయిస్తుంది. అక్కడ కంపల్సరీ ఎడ్యుకేషను అని పెట్టి దానికి విరుద్ధంగా ఇక్కడ వ్రాస్తే ఉపయోగం లేదు. అందుచేత కన్‌సిస్టెన్సీ ఉండాలి. మీరు ఏమి చేసేది చెప్పండి. కాన్‌స్టిట్యూషనులో చెప్పిన ప్రకారం 10 సంవత్సరాలలో కాకపోయినా 50 సంవత్సరాలకు అయినా 14 సంవత్సరాల వయసు వచ్చిన వారందరికీ ప్రొవైడ్ చేస్తామని పెడితే కొంతవరకు న్యాయంగా ఉంటుంది. ఈ క్లాజు పెట్టి చేయడం సరైనది కాదు. ఇదివరకు ఒకటి అంగీకరించారనుకోండి. దానిని ఇక్కడ కూడా తీసుకొని రావాలి. ఎప్పుడైతే మీరు 5 సంవత్సరాలు దాటినవారు స్కూల్సుకు వచ్చేదానికి అభ్యంతరం లేదు, చేర్చుకుంటామని అన్నప్పుడు మీరు కంపెల్ చేసినా ఎవరూ రారనుకోండి స్వయంగా వచ్చినవారికి ఇస్తామని అన్నంతకాలం వారిని ఈ ఏజ్ గ్రూప్ నుంచి తీసివేయవలసిన అవసరం లేదు. ఇంకొక క్లాజులో చెప్పారు. ప్రయిమరీ ఎడ్యుకేషను — 1 టు 7 అని ఒప్పుకున్నారు. ప్రయిమరీ ఎడ్యుకేషనే కంపెల్ చేస్తున్నామని అన్నారు. నిర్బంధంగా 7 వ తరగతి వరకే చెబుతామని అన్నారు. 14 సంవత్సరాలు అని ఎక్కడా చెప్పలేదు. మిగిలినది అంతా ఎండేవర్. ఎక్కువ డబ్బు అవుతుంది, ఈ బాధ్యత అంతా ఎక్కడ తీసుకుంటామని అన్నారు. కాబట్టి ఇక్కడ కూడా పెట్టండి. "Provided in this area also any child who completes 5 years shall not be denied admission." అది కంపల్సరీ చేయలేకపోయినా వచ్చినవారికి ఉచితంగా చెబితే సంతోషం. కాబట్టి ఈ క్లాజులో కూడా పెడితే కన్‌సిస్టెన్సీ ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడు ఒకటే సమస్య, సుందరయ్యగారూ, మీరు కన్‌సిస్టెంటుగా ఉన్నారు. వారు కన్‌సిస్టెంటుగా ఉన్నారు. రైలు పట్టాలు వెళ్లి పోతూ ఉన్నట్లు వెళ్లి పోతూ ఉన్నాయి. ఎక్కడైనా ఒక పాయింటు వచ్చినప్పుడు కలుస్తున్నారు గాని మళ్లీ ప్రక్కకు వెళ్ళి పోతున్నారు. 8-00 p.m.

శ్రీ పి. సుందరయ్య:—అదే వచ్చిన సమస్య, అపోజిషనుకి గవర్నమెంటుకి ఉన్న రిలేషన్స్ ఇట్లా ఉన్నాయి. వారు అయిడియాస్ చాలా మంచి అయిడియాసు అంటారు కాని రూల్సులో చేస్తాము గాని ఇక్కడ పెట్టము అంటారు. మేము దాని కోసం చేస్తాముగాని దీంట్లో వద్దు అంటారు.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:—అధ్యక్షా, దీనికి సంబంధించినంతవరకు కాన్‌స్టిట్యూషన్‌కి భిన్నంగా ఉంటుంది. కాన్‌స్టిట్యూషన్‌లో పది సంవత్సరాలు అని చెప్పిన మాట అని గౌరవ సభ్యులు చెప్పిన మాట కరెక్టే. ఈ 2000 ఎ.డి. అనే టటువంటిది రి ఎమెండు మెంటు పెట్టడం మంచిది కాదు. ఒకవేళ అంతకు ముందే అవుతుందేమో కూడా. అది కాకుండా మనం ఎందుకు ఆపాలి? కాబట్టి ఈ ఎమెండుమెంటు అనవసరం అనిచెప్పి వారు విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుందని ఆశిస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య:—ఇంకో సవరణ నేను చెబుతున్నారు. కాన్‌స్టిట్యూషన్ 60 కి చెప్పి అని కాదు నేను రెండు వేలు సంవత్సరం అని చెబితే

నా ముక్కు పట్టుకుంటారు 1991 లో కూడా అనుకుంటే ఎండీవర్ టు అనేది తీసివేయండి. 2000 సంవత్సరంలో చేయండి లేకపోతే 3000 సంవత్సరంలో చేయండి. అందుచేత 'The Goverment shall provide free and compulsory education' అని కాన్‌స్టిట్యూషన్‌లో ఉన్నదే ఇక్కడ పెట్టండి.

Sri B. Venkatrama Reddy :—'shall endeavour' is the most proper word.

Sri P. Sundarayya:—There is no question of endeavour.

శ్రీ బి. వెంకట్రామారెడ్డి:—దీంట్లో ఒక గైడ్ డైరెక్టివ్ ప్రిన్సిపల్‌లో 45 లో ప్రొవిజన్ ఫర్ ఫ్రీ అండ్ కంపల్సరి ఎడ్యుకేషన్ ఫర్ చిల్డ్రన్ దగ్గర షల్ ఎండవర్ అంటే ప్రొవైడు అన్నారు ; కాన్‌స్టిట్యూషన్‌లో ఆ రకంగానే we shall endeavour.

Mr. Speaker :—We shall endeavour to provide.

శ్రీ పి. సుందరయ్య:—ఒకటి అంగీకరించారు. రెండైనా ఒప్పుకుంటారా లేదా?

Mr. Speaker :—The question is :

" In sub-clause (1) (a) of clause 7 for the words "endeavour to" substitute "by 2000 A. D." and for "the age of 14 years" substitute "the age of 15 years."

(Pause)

The amendment was negatived.

Mr. Speaker :—The House now stands adjourned to meet at 8-30 A. M. on the 4th May, 1981.

( The House then adjourned till half past eight O' Clock on Monday, the 4th day of May 1981.)